ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, మార్చి 6, 2007

12 వ శా. స._ IX స. వాల్యూం -- III నంబరు --2

శక సంవత్సరము - 1928, ఫాల్గుణం - 15

## TUESDAY, THE 6th MARCH, 2007

**12 L.A. IX S. VOL-- III No. - 2**

**15 - Phalgun, 1928 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( తొమ్మిదవ సమావేశము : పద్నాల్గవ రోజు )
మంగళవారము, మార్చి **6, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధము-1)
3. సభాసమక్షంలో ఉంచిన పత్రములు
4. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
5. జీరో అవర్
6. 74వ నియమము క్రింద ప్రభుత్వం దృష్టికి తేబడిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల అంశము

    ''ప్రకాశం జిల్లా, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని చిన్నపవాని విత్తన అభివృద్ధి క్షేత్ర (సీడ్ మల్టిప్లికేషన్) భూములను పంపిణీ చేయుట'' గురించి

7. 2007-2008 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన పై చర్చ (కొనసాగింపు)


--------

# సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : Good morning and also everybody hopes it will be a fruitful morning.

Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Sri E. Dayakar Rao and others regarding the service conditions of Panchayat Secretaries , Kamdars and village servants is disallowed

2. Adjournment Motion given notice of by Dr. G.Vijaya Rama Rao garu and others regarding the loss to be sustained by the students due to fixation of age limit for EAMCET and minimum attendance for Intermediate examinations, is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah garu and others regarding the need to designate village servants as Class IV employees and to solve their problems, is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding the need to designate village servants as class IV employees and to provide them basic minimum facilities, is disallowed.

5. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy garu regarding the need to solve the problems of village servants, is disallowed.

6. Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding the need to adopt Metpalli Constituency by the Chief Minister, is disallowed and

7. Adjournment Motion given notice of by Sri L.Raja Rao garu regarding non-payment of amount for the houses constructed under Indiramma scheme, is disallowed.

శ్రీ నోముల నర్సింహయ్య(నకిరేకల్) ః స్పీకర్ సర్, ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టామని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు .

శ్రీ ఇ . దయాకర రావు (వర్ధన్నపేట) ః సార్, ఒక్కటయినా చేశారా ? ఎన్నికల ముందు సిఎం గారు హామీ ఇచ్చారు . ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారు .

శ్రీ నోముల నర్సింహయ్య ః సార్, ప్రభుత్వం చేసిన వాగ్దానాలు అమలుచేయాలని అంటున్నాము .

శ్రీ చాడ వెంకట రెడ్డి (ఇందుర్తి) ః స్పీకర్ సర్, గ్రామసేవకుల సమస్యలు చాలా ఇంపార్టెంట్ .

డా . జి . విజయ రామారావు (స్టేషన్ ఘనపూర్) ః సార్, ఎంసెట్‌కు వయో పరిమితి పెట్టారు . దీనిని అని హెల్త్ యూనివర్సిటీలు వ్యతిరేకించాయి . విద్యార్థులకు ఇది గొడ్డలిపెట్టు .

మిస్టర్ స్పీకర్ ః మినిస్టరుగారు విలేజ్ సర్వెంట్స్ ఆర్గనైజేషన్‌తో త్వరలో మీటింగ్ ఏర్పాటుచేస్తారు .

శ్రీ నోముల నర్సింహయ్య ః సార్, అవి కాని పనులు . తమరిద్వారా పదిసార్లు చెప్పాము . మాటలకు చేతలకు పొంతన లేదు . వందల సమావేశాలు జరిగాయి . డిఎ పెంచుతామని పెంచలేదు .

మిస్టర్ స్పీకర్ ః ఆ అసోసియేషన్ వారితో సమావేశం ఏరాటుచేస్తాము . గ్రామ సేవకుల ఆర్గనైజేషన్ వారితో మినిస్టరుగారు సమావేశం ఏర్పాటుచేస్తారు . After the meeting, if need we will look into it as to in what form the matter has to be discussed in the House.

శ్రీ నోముల నర్సింహయ్య ః సార్ ఇప్పటికి 10 సార్లు మీటింగ్ జరిగింది .

మిస్టర్ స్పీకర్ ః పది సార్లు జరిగింది . 11th time lucky. Let us be hopeful.

శ్రీ ఎం . నర్సింహ (ఇబ్రహీంపట్నం) ః సార్, గ్రామసేవకులు తెలంగాణా జిల్లాల్లో వెట్టిచాకిరి చేస్తున్నారు .

మిస్టర్ స్పీకర్ ః మినిస్టరుగారు మీటింగ్ ఏర్పాటుచేస్తామని అన్నారు .

డా . జి . విజయ రామారావు ః స్పీకర్ సర్, ఎంసెట్‌కు అప్పియర్ అయే విద్యార్థులకు వయో పరిమితి విధించడం వలన వేలాదిమంది విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది .

మిస్టర్ స్పీకర్ ః నా సూచన ఏమిటంటే సమయం కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నాను . మనం డిమాండ్స్‌పైన చర్చల మధ్యలో ఉన్నాము . వెంటనే ఎడ్యుకేషన్‌ను ప్రయారిటీలో పెట్టుకుందాము . When it comes up, you make your suggestion. It can be handled.

శ్రీ నోముల నర్సింహయ్య ః చేస్తున్నామని చెప్పాము . హామీలు పక్కకు పెట్టాము . మాటలు నీటి మూటలు అవుతున్నాయి . ప్రభుత్వం వాగ్దానాలు ఇచ్చి మూడు సంవత్సరాలు అయింది . ఎప్పుడు చేస్తారు ?

డా . జి . విజయ రామారావు ః డిమాండ్స్ లో వస్తాయా ? రావు .

మిస్టర్ స్పీకర్ ః డిమాండ్స్ రావడానికి మీరు ప్రయత్నం చేయాలి . పట్టు పట్టాలి . 'Demands' is a good opportunity. Various policies and allocations of the Government will be discussed. Now enough for today.

డా . జి . విజయ రామారావు ః వాయిదా తీర్మానం మీద .........

మిస్టర్ స్పీకర్ ః మినిస్టరుగారు గ్రామసేవకుల ఆర్గనైజేషన్‌తో త్వరలో మీటింగ్ ఏర్పాటుచేస్తారు . He will have meeting. Now we will leave it here. That's enough.

డా . జి . విజయ రామారావు ః సార్, ఇంటర్‌మీడియట్ విద్యార్థులు ..............

మిస్టర్ స్పీకర్ ః దయాకర రావుగారూ, నర్సింహయ్య గారూ, వెంకట రెడ్డిగారూ, I am appealing to you once again. సభా సమయం ఎక్కువ నష్టపోకుండా గ్రామసేవకుల విషయంలో మినిస్టరుగారు త్వరలో మీటింగ్ ఏర్పాటుచేస్తారు . Be hopeful that the meeting will be fruitful. Please get back to your seats. Now Question Hour.

( సర్వశ్రీ పి . రామయ్య, ఎం . నర్సింహ తదితరులు పోడియం దగ్గరకు, ' గ్రామసేవకుల పోస్టులు భర్తీ చేయాలి, గ్రామసేవకుల వేతనాలు పెంచాలి . గ్రామసేవకులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించేవరకు కనీస వేతనం రు . 3 వేలు ఇవ్వాలి ' అనే ప్లకార్డ్స్‌తో వచ్చారు )

మిస్టర్ స్పీకర్ ః ఈ సమస్య పరిష్కారానికి మినిస్టరుగారు ఆ సంస్థలతో చర్చిస్తారు . సమస్యకు పరిష్కారం వస్తుంది . ఈ విధంగా కాదు .

శ్రీ పి . రామయ్య (నిడుమోలు) ః మినిస్టరుగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి .

మిస్టర్ స్పీకర్ ః స్టేట్‌మెంట్ కాకుండా ముందు ఆ సంస్థతో సమావేశం ఏర్పాటుచేస్తారు . After that, we will see what further has to be done. That's enough.

శ్రీ చాడ వెంకట రెడ్డి ః గవర్నమెంట్ స్పందన చెప్పమనండి .

మిస్టర్ స్పీకర్ ః నేను చెప్పాను . మీటింగ్ ఏర్పాటుచేస్తారని చెప్పాను . తరువాత ఏదన్నా డిమాండ్స్ ఉంటే మీ దగ్గరకే వస్తారు కదా . ఎవరి సేవ ఏమిటి అనేది నేను చర్చించను.. సమస్య పరిష్కారానికి మార్గం చూపించాను . I request the Members to kindly go back to their seats. Every day we are loosing the Question Hour.

శ్రీ నోముల నర్సింహయ్య ః సార్, చెప్పి చెప్పి ఆయన ముసలాయన ఐపోయారు మన ధర్మాన ప్రసాద రావుగారు .

మిస్టర్ స్పీకర్ ః వయా మీడియాగా సొల్యూషన్ చూపించిన తరువాత ఇంత పట్టు పట్టడం బాగుండదు .

శ్రీ నోముల నర్సింహయ్య ః గవర్నమెంట్ చెపాలి సార్ . తమరు చెబుతున్నారు .

MR. SPEAKER : The Minister will have a meeting. We have already lost 10 minutes. వారికి మినిస్టరుగారికి మధ్య మీటింగ్ ఏర్పాటు చేయిస్తాము . ఇది మంచి ఎఛీవ్‌మెంట్ . Now you please go back to your seats.

శ్రీ నోముల నర్సింహయ్య ః మినిస్టరుగారిని చెప్పమనండి .

మిస్టర్ స్పీకర్ ః మీటింగ్ కానివ్వండి . తరువాత మాట్లాడితే అర్థం ఉంటుంది . This is not proper. ఆ సంస్థకు గవర్నమెంట్‌కు మధ్య సమావేశం ఏర్పాటుచేయడానికి ఇబ్బంది ఏమిటి ? If they are not satisfied there are ways and means. Now you please go back. Not any more.
ఉ.8.40

## ( వెల్‌లో వున్న సి.పి.ఎం., టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER : This is not proper. If there is any further problem, the House is there for you. You can always come back. Nomula Narsimhaiah garu, you have to be sensitive to what I am saying. సమావేశం ఏర్పాటు చేస్తున్నారని చెప్పాను కదా. మీటింగ్ జరిగిన తరువాత మీకు సంతృప్తి కలగకపోతే అప్పుడు చూద్దాము but not right now. We have found ways and means of addressing that issue.

## ( తిరిగి అంతరాయం )

నరసింహయ్య గారూ, మీరు సీనియర్ సభ్యులు. ప్రతిసారీ చెయిర్ నుంచి ఇదే మాట చెప్పించడం బాగుండదు. ఒకసారి చెప్పినపుడు అర్థం చేసుకోవాలి. ఈ సమస్య మీద మంత్రి గారు సమావేశాన్ని నిర్వహిస్తారు. ఆ సమావేశం తరువాత then we will see what has to be done. Please go back to your seats.

## ( తిరిగి అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య ః సర్, వారు ఒక మాట చెప్పి తప్పుకుంటే ఏమి చేయాలి సర్ ?

మిస్టర్ స్పీకర్ ః మీరిచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్స్‌ను డిజ్ అలౌ చేస్తూ నేను కొన్ని పరిష్కారాలను చెప్పాను. ఎట్టి పరిస్థితులలోనూ మీకు అల్లరే కావాలంటే నేను ఇంకేమీ చెప్పలేను. I will leave it to you. There is nothing more we can do on this. If this is the attitude then nobody can help you. ఒక స్పీకర్‌గా నేను చెప్పాను. మంత్రి గారు మీటింగ్ కండక్ట్ చేస్తారు, ఆ సమావేశంలో ఏమి నిర్ణయాలు తీసుకుంటారో నేనెట్లా చెబుతాను ? If you are serious about continuing the business then I can go ahead. If this is what you want then there is nothing I can do.

## ( వెల్‌లో వున్న సి.పి.ఎం., టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ ధర్మానప్రసాదరావు ః స్పీకర్ సర్, వారు వెనుకకు వెళితే నేను చెబుతాను. ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్స్‌ను మీరు తిరస్కరించారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి రెస్పాన్స్ కావాలని వారు అడుగుతున్నారు. తమరు ప్రభుత్వం వైపు నుంచి ఒక మీటింగ్ కాల్‌ఫర్ చేయిస్తామని ఒక మాట చెప్పారు. నేను చెప్పదలచుకున్నది, అనేక సమస్యల మీద రెవిన్యూ అడ్మినిస్ట్రేషన్‌ను స్ట్రెంగ్తెన్ చేయడానికి క్యాబినెట్ సబ్ కమిటీని ముఖ్యమంత్రి గారు వేసారు. ఆ సబ్ కమిటీ కొన్ని రికమండేషన్స్‌ను ఇవ్వడం జరిగింది. గతంలో

మేము ఇచ్చిన హామీ మేరకు వేతనాలను పెంచడం జరిగింది. ఇంకా ఇతర డిమాండ్స్ వున్నాయి. వాటి పరిష్కారానికై ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసే లోపల ఒక మీటింగ్ పెట్టి ఆ సమస్యల సత్వర పరిష్కారానికై ప్రభుత్వం కృషి చేస్తుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : గతంలో టి.ఎ., డి.ఎ., పెంచుతామని చెప్పారు కాని పెంచలేదు.

మిస్టర్ స్పీకర్ : ఇక్కడ చర్చ జరగడం లేదు. మీరు ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్స్ మీద నేను చెప్పాను, గవర్నమెంట్ కూడా చెప్పింది, మీరు దయచేసి మీ సీట్లలో కూర్చోండి.

**( తిరిగి అంతరాయం )**

ఎడ్జర్నమెంట్ మోషన్స్‌ను డిజ్ అలౌ చేసిన తరువాత హౌజ్ ఆర్డర్‌లోకి రావడానికి చేసిన ప్రయత్నం ఇది.

**( తిరిగి అంతరాయం )**

శ్రీ నాయని నర్సింహారెడ్డి(ముషీరాబాద్) : నిన్న జరిగిన చర్చకు సరియైన సమాధానం చెప్పకుండా చర్చను అర్థాంతరంగా వాయిదా వేసి వెళ్లిపోయారు.

MR. SPEAKER : What is this? You give me a notice. ఇప్పటికే 15 నిమిషాలైంది. ఒక్కొక్కరికి 10 నిమిషాల చొప్పున సమయం ఇస్తే, ఈ హౌజ్‌ను ఆర్డర్‌లోకి తీసుకొచ్చేందుకే మన సమయమంతా అయిపోతుంది. హౌజ్‌ను ఆర్డర్‌లో వుంచే బాధ్యత మీ పైనా వుంది. This is not proper. Do I need to sit and address each and every Adjournment Motion when it is disallowed. మీరంతా సీనియర్ మెంబర్స్, దయచేసి అర్థం చేసుకోవాలి. Is it the way the Adjournment Motions are dealt? This is not good for the House.

**( టి.ఆర్.ఎస్. సభ్యులు వెల్‌లోకి వచ్చారు. సభ్యులు శ్రీ ముస్కు నరసింహ, శ్రీ పి.రాములయ్య, శ్రీ కె.లక్ష్మణ మూర్తి వెల్‌లో కూర్చున్నారు )**

**( వెల్‌లో వున్న సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )**

అసలు ఈ హౌజ్‌లో ఏమి జరుగుతోంది ? దయచేసి అర్థం చేసుకోండి. ఒక రూల్ క్రింద ఇక్కడ చర్చ జరగాలి కాని, ప్రతిసారి ఇక్కడకు వచ్చి కూర్చుంటాను, నిలబడతాను అంటే ఎట్లా ?

**( తిరిగి అంతరాయం )**

మీరేమన్నారు ? స్టేట్‌మెంట్ కావాలన్నారు. మంత్రి గారు ఓరల్‌గా స్టేట్‌మెంట్ ఇస్తానని, వారి దగ్గర వున్న సమాచారాన్ని ఈ సభకు, సభ్యులకు చదివి వినిపించారు. ఆ సమాచారంలో మార్పు వుంది, 8000 మంది స్టూడెంట్స్ కాదు, 15000 మంది స్టూడెంట్స్ అని మంత్రి గారు నాకు తరువాత చెప్పారు.

**( తిరిగి అంతరాయం )**

Now the matter is over. If you want to discuss it further you let me know. What the Government had to spell out, they spelt out. స్టేట్‌మెంట్ పైన చర్చ వుండదు. అయినప్పటికీ వారు ఇమ్మీడియట్‌గా వున్న సమాచారాన్ని సభ ముందుకు తీసుకొచ్చారు.

**( వెల్‌లో వున్న టి.ఆర్.ఎస్. సభ్యులచే అంతరాయం )**

విజయరామారాంవు గారూ, ఈ హౌజ్‌ను కొన్ని నిబంధనల ప్రకారం నడుపుకుంటున్నాము. ఈ విధంగా ప్రతి అంశాన్ని గురించి మాట్లాడుతూ పోతే హౌజ్‌ను రన్ చేయడం చాలా కష్టం. మీరు ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్స్ డిజ్ అలౌ చేయడం జరిగింది. మీరు అదే విషయం మీద చర్చించాలంటే, మీరు ఇంకొక ఫార్మ్‌లో రావలసి వుంటుందని చెప్పాను. You come back to me I will examine and allow the discussion. నేను ఇంత స్పష్టంగా చెప్పాను, ఇంత కంటే ఏమి చెయ్యగలను. This is not good. You cannot be so direction- less. The Question Hour is put to risk. I am not accepting any more postponement of questions now. I am telling you straight away. Hon'ble Members kindly keep this in mind

**( తిరిగి అంతరాయం )**

The best efforts are made to ensure that Question Hour is taken up. But, if you are insistent and consistent with the same demand, then I am sorry I cannot, especially when the matter has been settled. . మీకు చర్చ కావాలంటే వేరే ఫార్మ్‌లో రండి, నేను అలౌ చేస్తానని చెప్పాను. అప్పుడు మీరు ప్రభుత్వ విధానాలు ఏమున్నాయో, మీకు ఏమి కావాలో, దాని మీద మాట్లాడండి. ఆల్‌రెడీ గవర్నమెంట్ స్టాండ్ వారు చెప్పారు. నిన్న కూడా మీకు ఒక మీటింగ్ ఏర్పాటు చేయిస్తానని చెప్పాను. If you want……..

**( వెల్‌లో వున్న సి.పి.ఎం., టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి తిరిగి అంతరాయం )**

ఈ హౌజ్ నడవకూడదు అనే ఉద్దేశ్యంలో మీరుంటే ఇక మీ ఇష్టం. నేను చెప్పవలసిన పరిష్కారాలు చెప్పాను. I can ask the Minister to have a meeting with. You can have meeting and sort it out. మీరు చెప్పిన అంశాల గురించి చర్చించే అవకాశాలు వున్నాయని చెప్పాను. ఇంకా ఏమి చెయ్యాలో చెప్పండి. Let us be serious with the business. It is already 20 minutes. It is a non issue now.

The House is adjourned for 15 minutes

(Then the House adjourned at 8.49 am)

(The House re-assembled at 9.24 A.M of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

( స్పీకరుగారు, వెంటనే సమావేశం ప్రారంభించాలి .
క్వశ్చనవర్, వెంటనే చేపట్టాలి అని తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు నినాదాలు చేయసాగారు )

(At this juncture some Hon'ble Members belonging to CPI (M) were sitting in the Well of the House.)

MR. SPEAKER: Yes. Ramaiah garu, please go back to your seat now. నేను ఆల్‌రడీ మీటింగ్ ఇస్యూపైన చెప్పాను . దాని తరువాత మీటింగ్‌లోనే పరిష్కారం అవుతుంది . ఇప్పుడే వారు చెప్పారు కదా . Please go back to your seats. ఆ సంస్థ వారితో మీటింగ్ ఏర్పాటుచేస్తారు . Already, the Minister has assured you that he will have a meeting with the authorities. దానితో అనేక ఇస్యూలు సాల్వ్ అవుతాయి .

(Interruptions)

ఆ మీటింగ్‌లోనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి . If anything further need be మీటింగ్ తరువాత చర్చించవచ్చు . The House will, always, be there for you and you can raise. Please go back to your seats. ఎడ్జర్నమెంట్ మోషన్స్‌తో టైం లూజ్ అవుతున్నది . The House has to function. అందుకే క్వశ్చనవర్ తరువాత ఎడ్జర్నమెంట్ మోషన్ పెట్టండి అని చెబుతున్నాను . Somehow, there is no clarity from your side.

శ్రీ నోముల నర్సింహయ్య ః సార్, ఎన్నికల మానిఫెస్టోలో కూడా చెప్పారు .

(Interruptions)

మిస్టర్ స్పీకర్ ః మీరు క్రింద కూర్చుంటే బాగుండదు . క్వశ్చనవర్ తరువాత మాట్లాడుదాము . Please go back to your seats. I request the Members to go back to their seats. Yes. Please go back to your seats. The House has to function in an orderly manner. మినిస్టరుగారు సభలో హామీ ఇవ్వడం జరిగింది . ఆ సంస్థ వారితో మంత్రిగారు మీటింగ్ పెడతామని చెపారు .

(Interruptions)

If you want to raise the issue again you have Zero-Hour and you can raise it. (Telugu) You have to kindly understand. If each political party holds the House every day then, what is that I can do? Kindly understand. Please go back to your seats. Now, we have to continue. దయచేసి మీ మీ స్థానాలలోకి వెళ్లి కూర్చోండి . ఈ విధంగా హౌస్‌ను స్టాల్ చేయవద్దు .

శ్రీ నోముల నర్సిహయ్య ః సార్, నేను ఎప్పుడూ స్టాల్ చేయలేదు . గ్రామసేవకులు చాలా పేదలు సార్

(Interruptions)

Meeting will be arranged with them. There are a lot of demands. వారితో మీటింగ్ పెట్టిస్తామని మంత్రిగారు ముందే చెప్పారు . They will come to an understanding. నాలుగయిదు డిమాండ్స్ ఉన్నాయని చెప్పారు . దానిపైన గవర్నమెంట్ మాట్లాడిన తరువాత, If there is anything

further you can always ask. Please go back. This is not proper. Kindly go back to your seats.

(Interruptions)

శ్రీ నోముల నర్సింహయ్య : ఎప్పటివరకు అమలుచేస్తారో చెప్పండి . చేస్తాము అని చెప్పమనండి, లేకపోతే చేయము అని చెప్పమనండి .

మిస్టర్ స్పీకర్ : వారితో మీటింగ్ పెడతామని మంత్రిగారు చెబుతున్నారు . మీటింగ్ పెట్టిన తరువాత అందులో జరిగిన నిర్ణయాలపై మీరు తరువాత ఆలోచించండి . I have to go back to the Question-Hour now because it has to be closed at 10.00 A.M. Please go back to your seats. Kindly understand.

శ్రీ నోముల నర్సింహయ్య : పదిసార్లు చేశారు . అమలుచేయలేదు .

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారూ, మీరు చెప్పదలచుకుంది చెప్పారు . వారితో సమావేశం ఏర్పాటుచేయడానికి నిర్ణయం తీసుకున్నారు . Please go back to your seats. Please go back to your seats. I request the Members to back to their seats. దయచేసి మీ స్థానాలకు వెళ్లండి Go back to your seats. దయచేసి అర్థం చేసుకోండి . I request the Members to kindly go back to your seats.

శ్రీ నోముల నర్సింహయ్య : మమ్ములను అర్థం చేసుకోకపోతే మేము ఏమిచేయము ?

మిస్టర్ స్పీకర్ : హౌస్ ద్వారా చేయాల్సిన సహకారం అందించాము . మీరు కూడా సహకరించితే .....

శ్రీ నోముల నర్సిహయ్య : సార్, గ్రామసేవకుల హామీలు అమలుచేయమనండి . మేము కూడా సహకరిస్తాము . చేస్తారా చేయరా ? చేయము అనండి, మా సీట్లలోకి వెళ్లి కూర్చోకపోతే అడగండి .

మిస్టర్ స్పీకర్ : మీటింగ్ పెడతామని అన్నారు . పాజిటివ్‌గా ఆలోచించండి . దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి .

శ్రీ కె . రోశయ్య : నర్సింహయ్యగారూ, ఇప్పుడు వెంటనే ఈ శాసనసభ సమావేశం అయిన దగ్గరనుండి ఏ ఏ అంశాలు చర్చించాలని అనుకుంటున్నామో, గ్రామసేవకులకు ఇప్పటికిప్పుడు వచ్చిన సమస్య కాదు . చాలా సార్లు మీటింగ్స్ జరిగాయని మీరే చెబుతున్నారు . ఆ నిర్ణయాలు అమలు జరగడంలేదనేది మీ ఆరోపణ . నా రిక్వెస్ట్ ఏమిటంటే, బిఏసిలోగానీ, ఇన్‌ఫార్మల్‌గా మీరు స్పీకరుగారితో మాట్లాడిన సందర్భంలో ఏ ఐటంకు ఎంత సమయం పెట్టాలనేది నిర్ణయించిన తరువాత దాని గురించి చర్చించితే ప్రభుత్వం దగ్గర నుండి కూడా సమాధానం రావడానికి వీలుంటుంది . ఇది అందరూ ఆలోచించాలని కోరుతున్నాను . ప్రతిదినం కూడా సమయం వృధా చేసుకుని, సమయం వృధాగా పోతున్నది, ప్రశ్నలు రాకుండా పోతున్నాయి,

( తెలుగుదేశం పార్టీ నుండి మీవల్లే సార్ అని ఒక గౌరవ శాసనసభ్యుడు అన్నారు )

సార్, మిత్రుడు బలరాం గారు అలా కూర్చుని మీవల్లే, మీవల్లే అంటే, లోకం అంతా చూస్తూ వుంది, ప్రతిరోజూ సభ సమావేశం కాకుండా భగ్నం చేసి , మా వైపు నుండి ఎవరన్నా కదులుతున్నామా ? మేము మాట్లాడుతున్నామా ? మేము ఇంతవరకు నోరు తెరిచామా ? మీ అరుపులు, మీ కేకలు, మీ హెచ్చరికలు సహనంతో భరిస్తున్నాము .

శ్రీ కె . బలరామ కృష్ణ మూర్తి (అడ్డంక్తి) : మీకు కండ్లు పనిచేయడంలేదా ? చెవులు పని చేయడంలేదా ? వినకుండా చెబుతారేమిటండీ ? మైక్ ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడున్నారేమిటండీ ? నేను గమ్ము కూర్చుంటే, మీరు అనవసరంగా మాట్లాడుతున్నారు .

శ్రీ కె . రోశయ్య : బలరాం గారూ, మీరు మాట్లాడకపోతే సారీ, మీరు మాట్లాడకపోతే మీ స్నేహితుడు అచ్చన్నాయుడుగారు మాట్లాడారట . అచ్చన్నాయుడుగారినే అడుగుతున్నాను . మీరు నేర్చుకున్నది ఇదేనా ? అయామ్ సారీ అని చెబుతున్నాను . మీరు అనుకుని బలరాం గారు అని చెప్పాను, కాదు మీరు కాదు అన్నందుకు సంతోషం . మీరు కాకుండానే ఉండాలి . నేను కోరేది ఒక్కటే . మీ వలనే సమయం పోతుంది అని తెలుగుదేశం నుండి కామెంట్ చేశారా లేదా ?
ఉ.9.30

ఈ నాలుగు రోజుల్లో మీరు చేస్తున్న ఆరోపణలు కానీ, సభా కార్యక్రమాలకు అంతరాయం కల్గిస్తుంటే ఒక్క కాంగ్రేస్ సభ్యుడైనా, మంత్రైనా అడ్డగించారా. సమయాన్ని వృధా చేసేది వారు. మళ్ళీ సమయాన్ని మేము వృధా చేస్తున్నామని అంటే ఎట్లా.

మిస్టర్ స్పీకర్ :- బలరామ్ గారు మిమ్మల్ని కాదని అన్నారు. He has also said 'sorry'. అచ్చనాయుడని అన్నారు కదా. గ్రామ సేవకుల అంశంపై అడ్జర్‌మెంట్ పై ఈ ప్రస్తావన వచ్చింది. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి గారు చెప్పింది ఏమంటే, 'We will have to take a decision. Immediate గా చేయాల్సింది ఏమి లేదు. We will have a meeting with the concerned authorities. After that we can take a decision.' వెంటనే చేయాల్సింది ఏమీ లేదు. Legislative Affairs Minister గారు బాధపడుతు, రోజు ఈ విధంగా సభా సమయాన్ని కోల్పోతున్నామనే మాట వచ్చింది. అది మీ వల్లా, వారి వల్ల అనే సమస్య కాదు. For some reason we are losing valuable time. So, to ensure that we do not lose House time- దానికి సంబంధించిన సజషన్స్ ఇవ్వండి. First hour is always Question Hour. I have already written for suggestions also. I am still open for suggestions. Adjournment motions దీనిపై మీ మీ అభిప్రాయాలు చెప్పండి. You can always come back to me. As far as this is concerned-- నర్సింహయ్య గారు దయచేసి అర్థం చేసుకోవాలి. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన తరువాత, వెంటనే ఈ విధంగా సొల్యూషన్ అనౌన్స్ చేయాలంటే if the Government is ready with the answer, they will respond. Otherwise, the option left to them is-- అగ్రైవుడ్ పార్టీ ఉంటే వారితో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. మీటింగ్ అయిన తరువాత If there is anything, you can always come back to the House. లేదా చర్చించాల్సిందే అని పట్టు పడితే నోటీసు ఇవ్వండి. Under a different rule I will allow discussion. The House cannot go beyond that. You give me a notice. I will admit it. Please cooperate with me.

శ్రీ నోముల నర్సింహయ్య :- మేము నోటీస్ ఇచ్చాము. చర్చకు రావడం జరిగింది. వారు హామీ ఇచ్చారు. అమలు చేస్తారా చేయరా?

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్) :- అధ్యక్షా, గత మూడు రోజులుగా సభ జరుగుతున్న విధానంపై మా పార్టీ కూడా కొంత విచారం వ్యక్తం చేస్తోంది. ప్రజా సమస్యలను ప్రతిపక్షాలు లేవనెత్తుతాయి. ప్రభుత్వ పక్షం దానికి సమాధానం చెపుతుంది. అది సంతృప్తికరంగా ఉండవచ్చు, ఉండకపోవచ్చు. హౌజ్‌లో సమాధానం చెప్పే ప్రయత్నం చేస్తే సమస్యలు ఇంత జఠిలం కావని తెలియజేస్తున్నాను. మొన్న శుక్రవారం రోజున టి.ఆర్.ఎస్. శాసనసభ్యులు అడీషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌కి సంబంధించిన అంశాన్ని అడ్జర్న్‌మెంట్ మోషన్ రూపంలో ఇచ్చారు. సభని 10.30 ని. లకు మీరు మరుసటి రోజుకి వాయిదా వేశారు. బయటకు వెళ్లిన తరువాత, ముఖ్యమంత్రి గారు నిలుపుదల చేస్తామని చెప్పారు. అదే ప్రకటనను సభలో చేసి ఉంటే, సభ ఉదయం 10.00 గంటలకు వాయదా పడేది కాదు కదా. ఈ హౌజ్ నడవకుండా చేయడానికి అధికార పక్షం ప్రవర్తిస్తుంటే, మేము ఏమీ చేయలేక మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాము. ప్రతిపక్షంగా మేము ఏమి చేయాలో మీరే ఆలోచించాలని కోరుతున్నాను. హౌజ్ ఈ రోజు ఏర్పడింది కాదు. గతంలో అనేకసార్లు ఇటువంటి అంశాలను చూశాము. నేను కూడా సభలో సభ్యుడిగా దశాబ్దకాలం పైనుండే ఉన్నాను. గతంలో కుడా ఇటువంటి సమస్యలు వచ్చాయి. ప్రతిపక్షం కొత్తగా సమస్యలను లేవనెత్తడం లేదు. ప్రతిసారి పది నిమిషాలకు హౌజ్ అడ్జర్న్ చేయడం, గంటకు పైగా ఛేంబర్‌లో కూర్చోవడం జరుగుతొంది. దీనివల్ల ప్రశ్నోత్తరాల సమయం పోతొంది. మీరు క్వశ్చన్ అవర్ అయిపోందని అనౌన్స్ చేయడం జరుగుతోంది. ఈ విధంగా చేస్తే సభ ఎట్లా జరుపుకోవాలో మీరే చెప్పాలి.

MR.SPEAKER: I am appealing to you once again. I made the issue very clear to you. What I am trying to tell you is-- పది, పదిహేను నిమిషాల కంటే the House cannot be in a state of pandemonium. ఈ విధంగా అల్లరి చేయడం నేను ఇక్కడ కూర్చోవడం అంటే it is not possible. The idea is to call all the Floor Leaders. మీతో కూర్చొని సమస్యను పరిష్కరించి మళ్లీ I will come back to the House. There are ways and means of running the House. మనకు మార్గాలు ఉన్నాయి. నేను మొదటి రోజు నుండి చెపుతున్నాను. As far as the adjournment motion is concerned, it is after Question Hour. మీరు ఆలోచించండి. రూల్స్‌లో అలాగే ఉంది Already in the BAC meeting I made a suggestion. I already wrote to you also. All of you, please look into the matter and then come back to me. First hour is always Question Hour.

శ్రీ నోముల నర్సింహయ్య :- రాజకీయ పార్టీలకు వారి వారి ప్రాధాన్యతలు ఉంటాయి.

(అంతరాయం)

MR.SPEAKER: Now on this matter I will have a meeting once again with all the Floor Leaders and decide. Please go back to your seats.

(అంతరాయం)

నోముల నర్సింహయ్య :- ముఖ్యమంత్రి గారు మాట్లాడతామంటే మా పార్టీ సభ్యులు తమ తమ స్థానాల్లో వచ్చి కూర్చొంటారు.

(సి.పి.ఐ.ఎమ్. సభ్యులు శ్రీ పి. రామయ్య, కె. లక్ష్మణరావు మరియు ఎమ్. నర్సింహ లు తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చొన్నారు.)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, Every one who is watching the proceedings of the House including us is concerned about the way the House is functioning. ప్రతి రోజూ ఏదో ఒక సమస్యను అడ్జర్న్‌మెంట్ మోషన్ ద్వారా తీసుకురావడం జరుగుతోంది. ఏదైనా ఒక ముఖ్య సమస్య ఉంటే, ఆ రోజుకి ఆరోజే పరిష్కారం రావాల్సి ఉంటే, ప్రభుత్వాన్ని రెస్పాన్డ్ చేయాల్సిన అవసరం ఉంటే Something of immediate recent occurrence ఉంటే దానిపై అడ్జర్న్‌మెంట్ ఇచ్చినా అర్థం ఉంది. అడ్జర్న్‌మెంట్ మోషన్ నిబంధన ప్రకారం లేవనెత్తాల్సిన అంశం, ప్రొసీజర్‌ప్రకారం చూసినా క్వశ్చన్ అవర్ తరువాత ఉంటుంది. దాని ప్రకారంగానే వెళదామని తమరు చాలా సార్లు చెప్పారు. దానికి ప్రతిపక్షాలు ఒప్పుకోలేదు. We are following whatever is the practice. ఈ సభ ప్యాండమోనియంలో ఉంటే, రెండు, మూడు నిమిషాల కంటే ఇలాగే ప్యాండమోనియం కొనసాగితే, మీరు సభను వాయిదా వేసి మీ ఛేంబర్‌కి ఫ్లోర్ లీడర్స్‌ని పిలిచి, సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేయడం సరైన పద్ధతి. డెమాక్రెటిక్ ప్రాక్టీస్ కూడా. ఆ విధంగా మీరు చేస్తున్నప్పుడు, దేవేందర్‌గౌడ్ గారు మాట్లాడుతూ, ' మీరు హౌజ్‌ని పది నిమిషాలు వాయిదా వేసి చేసే పద్ధతులు చాలా తప్పు అని తప్పుపట్టడం నా ఉద్ధేశ్యంలో చాలా తప్పు. మీరు (స్పీకర్ ) చేస్తున్నది నూటికి నూరుపాళ్లు కరెక్టు. హౌజ్ ప్యాండమోనియంలో ఉన్నప్పుడు....

(అంతరాయం)

ఈ సభలో ఒక సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు, రన్నింగ్ కామెంటరీ చేయడం ..... వెనుక అతను మాట్లాడితే ఇందాకన మా రోశయ్య గారు బలరాం గారు అనుకొని అన్నారు. ఆయన ప్రక్కన ఉన్న ఆయన మాట్లాడి ఉంటారు.

ఉ.9.40

మీ పక్క నించి కామెంటరీ వచ్చింది. అది కూడా అచ్చన్నాయుడు అన్నారా? ఎవరన్నారు? నరేంద్ర అన్నారా? లేకపోతే మామూలుగా కామెంటరీ చేశారా? జనార్ధనరెడ్డి గారు అన్నారా?

డా. ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్ కర్నూలు) : మీరు సస్పెండ్ చేసినప్పటి నుంచి నేను మాట్లాడటం లేదు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : ప్రజలందరూ చూస్తున్నారు. Assembly proceedings are being telecast live. లైవ్ ట్రాన్స్‌మిషన్ వస్తున్నది. ఏ ఒక్కరూ పెండమోనియంలో హౌస్ ఆర్డరులో లేకపోయినా, either members coming to the podium or sitting in the well or హౌసు ఆర్డరులో లేకుండా చేసినపుడు there is absolutely no other go except to adjourn the House. లోపలికి పిలిచి మాట్లాడటం, లేకపోతే నేమ్ చేయడం, అంతేకదా మనకున్న మార్గాలు. ఆ మార్గం ఎంత త్వరగా చేస్తే అంత మంచిది. రెండు మూడు నిమిషాల కంటే ఎక్కువగా పెండమోనియంలో హౌసును నడప వద్దు. రెండు మూడు నిమిషాలు ప్రయత్నం చేయండి. నిన్న, ఈవేళ కూడా ఇందులో సమస్య వచ్చింది. ఇంటర్మీడియెట్

ఎగ్జామినేషన్‌కు సంబంధించిన సమస్య వచ్చింది. అంతకంటే ముందు దేవేందర్ గౌడ్ గారు శుక్రవారం నాటికి సంబంధించిన సమస్య గురించి మెన్షన్ చేశారు. శుక్రవారం నాడు వచ్చిన సమస్య లీగల్ ఆఫీసర్స్‌కు సంబంధించినది. 610 జీవో ప్రకారం రిక్రూట్‌మెంటు జరగలేదని, దానికి సంబంధించిన సమస్య ఏ రోజుకా రోజు ఏ సమస్య వచ్చినా హౌసులో ఎడ్జర్నుమెంటు మోషన్సు తీసుకువచ్చి, ఎప్పుడంటే అప్పుడు దానిని హౌసులో డిస్కస్ చేయాలంటే, Government will not be in a position to agree, because adjournment motion itself indicates some sort of censure to Government అనో లేకపోతే, అటువంటి ఫీలింగు ఉంటుంది. కాబట్టి ఎడ్జర్నుమెంటు మోషన్సు అప్పుడు ఒకసారి తెలుగుదేశం పార్టీ ఇక్కడ ఉన్నపుడు వాళ్లకు వాళ్లుగా గవర్నమెంటు మీద హౌసులో అడ్జర్నుమెంటు మోషను ఇచ్చుకుని డిస్కషన్ చేసిన పరిస్థితి ఉంది. అడ్జర్నుమెంటు మోషన్సు వీలైనంత వరకూ మరీ ఇంపార్టెంటు అయితే తప్ప, ఎప్పటికప్పుడు ఒప్పుకోరు. ఆ విషయం అందరికీ తెలుసు. అయినా అప్పటికప్పుడు జవాబు కావాలని, టిఆర్ఎస్‌కు సంబంధించిన, శుక్రవారం సమస్యకు సంబంధించిన సమస్య గురించి సభ్యులు అడిగితే, న్యాచురల్‌గా మరీ ఇంపార్టెంట్ అయితే తప్ప, డిస్కషన్‌కు ఒప్పుకోరు. మీరేదైనా అనండి. You will ask the Government to make a statement. హౌస్ పెండమోనియంలో కంటిన్యూ అవుతున్నపుడు the only alternative for you is to adjourn the House, call the Floor Leaders, talk to them, and sort out the issue. వీలు లేకపోతే, వెంటనే రెండవ సారి ఇక్కడకు వస్తారు. రెండవసారి కూడా సార్టవుట్ కాకపోతే, the only step available is either to name the members or to adjourn the House. మీకు ఇవి తప్ప ఏవైనా మార్గాలున్నాయా? ఇటువంటి పరిస్థితులలో instead of entire State watching how irresponsibly we are all behaving-- ఇర్రెస్పాన్సిబుల్ అని రాష్ట్రం అంతా అనుకునే దాని కన్నా, నా ఉద్దేశ్యంలో మీరు చేస్తున్న పని, నూటికి నూరుపాళ్లూ కరక్టే. ఆ విధంగా కానపుడు సభను సక్రమంగా నడపాలంటే, ఏ సమస్య వచ్చినా కూడా any member or any party ఒకసారి, రెండు సార్లు మెన్షన్ చేయవచ్చు. Ultimately Speaker's word is final. స్పీకరు చెప్పిన మాట ప్రకారం మెంబర్సు వింటే మంచిది. వినకపోతే, చేయగలిగింది ఏమీ లేదు. కాబట్టి, ఇటువంటి పరిస్థితులలో I request all the Hon'ble Members in the opposition-- అల్టిమేట్‌గా ఒకటి రెండు మూడు ఇష్యూలు వచ్చినపుడు స్పీకరు గారి దృష్టికి తీసుకురావడంలో తప్పు లేదు. కాని, స్పీకరు గారు ఒక మాట చెప్పిన తర్వాత వారి మాటకు కట్టుబడి ఉండకపోతే, పెండమోనియంలో హౌసును నడుపుతూ, ఈ హౌసులో కొంత చర్చ లేకపోతే స్పీకరు వద్దకు వచ్చి, పోడియం లోకి రావడం ఇవన్నీ ప్రజలందరూ చూస్తున్నారు. అలాంటపుడు హౌసును అడ్జర్న్ చేయడమే కరెక్టు. మీరు చేస్తున్నది నూటికి నూరు పాళ్లూ కరక్టే. ఉదయం 8.30 గంటలకు హౌసు మొదలైతే, 32 నిముషాలు, 34 నిముషాలు, 35 నిముషాల వరకూ చూడండి. ఆ తర్వాత దయచేసి, ఐదు నిమషాల కన్నా ఎక్కువ అయితే, ఈ హౌసును పెండమోనియంలో నడపడం పద్ధతి కాదు. మీరు చేస్తున్నది నూటికి నూరుపాళ్లూ కరెక్టు. ఇంకా కొంచెం తొందరగా ఈ కార్యక్రమం చేయమని, నేను కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : గ్రామ సేవకుల గురించి ముఖ్యమంత్రి గారు చెప్పలేదు. ఆ సమస్య ప్రక్కకు పోయింది.

మిస్టర్‌స్పీకర్ : నర్సింహయ్య గారూ, ఇది జనరల్ ఫీలింగ్ అని, దీనిలో అటువైపు గాని, ఇటువైపు గానీ Speaker's decision is final. That cannot be questioned. కాని, వివరంగా మాట్లాడటానికి మీ ఫ్లోరు లీడర్సును మీటింగుకు పిలుస్తాను. We can discuss the issue.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం) : అధ్యక్షా, ఇటీవల మన హౌసులో జరిగే పరిణామాలు చూసినపుడు చాలా బాధ వస్తున్నది. ఎందుకంటే, ఒకసారి హౌసు అడ్జర్న్ అయినపుడు రెండు మూడు గంటలు అడ్జర్న్ చేయడం జరుగుతోంది. ఆ విధంగా చేసినపుడు చాలా వరకు సమస్యలు చర్చకు రాకుండా పోతున్నాయి. మూడు నాలుగు రోజుల నుంచి, ఇక్కడ చూసినట్లయితే, క్వశ్చనవరులో 'questions are deemed to have been answered' అని వస్తున్నాయి. ముఖ్యమంత్రి గారు ఇప్పుడు చాలా విషయాలు చెప్పారు గానీ, ఆయన ఒక్క విషయం ఆలోచించాలి. ఆయన హౌసులో చెప్పవలసిన సమాధానాలు బయట చెబుతున్నారు. ఉదాహరణకు Asst. P.Ps.' issue. ఆ రోజు ముఖ్యమంత్రి ఇదే హౌసులో చెప్పి వుంటే, టిఆర్ఎస్ సభ్యులు 5 నిముషాలలో కూర్చునే వారు. అది ఇష్యూ అయ్యేది కాదు. పసుపు పైన కనీసం నాలుగైదు గంటలు క్వశ్చనవరు లేకుండా అది జరిగింది. ఐదు గంటల పైన చర్చిస్తే సమాధానం చెప్పకుండా నిన్న మళ్లీ మినిస్టరు గారి దగ్గరకు టిఆర్ఎస్ వాళ్లు పోయి ధర్నా చేస్తే, అప్పుడు ఆ విషయం గురించి కన్సిడర్ చేసిన పరిస్థితి ఉంది. ఇవన్నీ చూస్తే, ఏ విధంగా ఈ హౌస్‌లో ప్రజా సమస్యలపై చర్చిస్తున్నారో తెలుస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారానికి ఇది వేదిక కావాలి. ప్రభుత్వానికి ఫీడ్ బ్యాక్ ఇవ్వడానికి మేము ఉన్నాము. ప్రభుత్వ పరిస్థితి చూస్తూ వుంటే ఏ విధంగా అయినా సరే, ఈ హౌసును తప్పించుకుని పారిపోవాలన్నదే తప్ప ఇంకోటి కనపడటం లేదు. ఈ విషయం మీరు కూడా ఆలోచించండి. ఇలాంటి ఇష్యూలు ఏవైనా వస్తే, మీరు మా అందరి అభిప్రాయాలను తీసుకుని, నిర్ణయం తీసుకుంటున్నారు. దాని ప్రకారం మీరు యాక్టు చేయాలి.

శ్రీ నోముల నర్సింహయ్య : గ్రామ సేవకుల సమస్య గురించి మమ్మల్ని మాట్లాడనీయడం లేదు.

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్య గారూ, లోపలికి పిలిచి మాట్లాడే ప్రయత్నం చేస్తున్నాము. జనరల్ ప్రాక్టీస్, ఈ రోజు let us not convert it into a debate. I have been telling from the day one- రూల్సు, ప్రొసీజర్సు, ప్రాక్టీసెస్ మనకు ఉన్నాయి. దీనిని గురించి ఇది వరకే మీకు చెప్పాను. Already three years back ఒక లెటర్ కూడా రాశాను. In the B.A.C. meeting also I reiterated it. Once again I will call a meeting and then we will sort it out. We have to discuss the issue. హౌసు సాఫీగా నడవటానికి దయచేసి, సూచనలు ఇవ్వండి. I will have a meeting with the Floor Leaders and then sort it out. We will have a Floor Leaders' meeting on this issue.

శ్రీ నోముల నర్సింహయ్య : గ్రామ సేవకులకు సంబంధించి చెప్పండి. హామీలు ఇచ్చారు. అవి అమలు చేస్తారా లేదా?

ఉ.9.50

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మనమందరం ఈ విషయాలను లోపలికంటే ఇక్కడే మాట్లాడుకోవటం బెటర్. ఎవరెవరి స్టాండ్ ఏమిటో బయటకు తెలుస్తుంది. దానిపై ప్రజలు కూడా అర్థంచేసుకుంటారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: డబుల్ స్టాండ్

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఎవరు డబుల్ స్టాండ్, ఎవరు మంచి స్టాండ్ అనేది ప్రజలకు తెలుసు. మంత్రులై కూడా బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్: ఇది చర్చ కాదండీ! It is not a debate. You can give one or two suggestions on the issue. Later, I will convene a meeting on the issue.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: నాలుగైదు రోజులనుండి క్వశ్చన్ అవర్ అంతా deemed to have been answered అవుతుంది. 304గాని, కాలింగ్ ఎటెన్షన్ మోషన్‌గాని ఈనాటివరకు ఒక్కటి కూడా చర్చకు తీసుకోలేదు. ఈరోజుకు సభ ప్రారంభమై 14 రోజులు అవుతుంది. ఈరోజు 15వ రోజు. అసెంబ్లీ చరిత్రలో ఎప్పుడైనా ఈవిధంగా జరిగిందా? ఇదంతా చూస్తుంటే చాలా బాధ వేస్తుంది. ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. ప్రతిపక్షం వైపునుండి ఒకటి అడిగారు. వాస్తవానికి దానిని అమలుచేయటంలో జాప్యం జరిగి ఉంటే ముఖ్యమంత్రి లేచి చెప్పవచ్చు కదా? చెప్పరు, అసెంబ్లీలో చెప్పరు. ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తోంది కాబట్టే ఈ సమస్యలు వస్తున్నాయి. ఇక్కడ సమాధానం చెప్పటం వారికి ఇష్టం లేదు. బయటకు వెళ్లి చెబుతున్నారు. సమస్యలు వచ్చినప్పుడు హౌస్‌లోనే దానికి పరిష్కారం చూపినట్లయితే ప్రజలకు కూడా అర్థమౌతుంది. ఇక్కడే మీరు పరిష్కారం చూపించాలి తప్ప హౌస్‌ను రెండు, మూడు గంటలు ఎడ్జర్న్ చేసుకుని వెళ్లిపోవటం కరెక్ట్ కాదు. ఈరోజు కూడా గురుకుల ట్రస్ట్ ఇష్యూ ఉంది. ఇంపార్టెంట్ క్వశ్చన్. మేమందరం వెయిట్ చేస్తున్నాము. ఇప్పుడు ఏమౌతోంది? ఆటోమేటిక్‌గా మీరు deemed to have been answered అని ఎనౌన్స్ చేయబోతున్నారు.

మిస్టర్ స్పీకర్: చంద్రబాబునాయుడుగారూ, ఎవరి కన్వీనియెన్స్ ప్రకారం వారు మాట్లాడితే బాగుండదు. మీ అందరితో మీటింగ్ ఏర్పాటుచేసి నేను చెబుతాను. ఎవరి కన్వీనియెన్స్ ప్రకారం వారు మాట్లాడతామంటే it is not good. అందుకనే మీకు నేను స్పెసిఫిక్‌గా చెప్పాను. ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ క్వశ్చన్ అవర్ తరువాత టేకప్ చేస్తే బాగుంటుందని నేను మూడు సంవత్సరాల క్రితం మీకు లేఖ వ్రాశాను. ఈ హౌస్ స్టార్ట్ అయిన రోజున జరిగిన బి.ఎ.సి. మీటింగ్‌లో కూడా ఇదే సూచనలు ఇచ్చాను. ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ క్వశ్చన్ అవర్ తరువాత టేకప్ చేద్దామని చెప్పాను. అప్పుడు మీరు అంగీకరించలేదు. కాబట్టి Adjournment Motions are being continued. So, let us not go into all those minute details. We will take it up later. I will call for a meeting with all the Floor Leaders. మీ అభిప్రాయం అప్పుడు చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మా ఉద్దేశ్యం ఒక్కటే అధ్యక్షా. ఈ హౌస్‌లో చర్చలు జరగాలి. మీరు కూడా ఏదైనా మేజర్ ఇష్యూ వచ్చినప్పుడు హౌస్‌లో డిస్కషన్‌కు ఎలా చేస్తే ప్రజలు అర్థంచేసుకుంటారు. హౌస్‌లో డిస్కస్ చేయండి. హౌస్‌లో డిస్కస్ చేసినప్పుడు మేము తప్పుచేస్తే మేము, ప్రభుత్వం తప్పుచేస్తే ప్రభుత్వం ఎక్స్‌పోజ్ అవుతుంది. అట్లాకాకుండా హౌస్‌ను ఎడ్జర్న్ చేసి లోపలకు వెళ్లి కూర్చోవటంవలన ప్రజల్లో అపోహలు వస్తున్నాయి.

మిస్టర్ స్పీకర్: చంద్రబాబునాయుడుగారూ, దయచేసి వినండి. హౌస్ ఎప్పుడు ఎడ్జర్న్ అవుతుంది? సభలో చర్చ జరగాలనే మేమె చెబుతుంటాము. చర్చలు జరగని పరిస్థితిలోనే హౌస్ ఎడ్జర్న్ అవుతుంది. చర్చలు జరిగే సమయంలో హౌస్ ఎప్పుడూ ఎడ్జర్న్ కాదు. చర్చలు జరగాలనే మేము

చెబుతున్నాము. నేను అందుకనే మొదటనే చెప్పాను. క్వశ్చన్ అవర్ గంటసేపు ఉంటుంది. ఒక్కొక్క క్వశ్చన్‌కు 10 నిమిషాలకంటే ఎక్కువ సమయం ఉండదు. ఫర్దర్‌గా ఇంకా ఎక్కువ మాట్లాడాలని అనుకుంటే half-an-hour డిస్కషన్ ఎలా చేస్తానని చెబుతున్నాను. 304, 74లు ఉన్నాయి. ఈవిధంగా ప్రతి ఒక్కదానికి మనం సమయం కొంత కేటాయించుకోవాలి. ఆ సమయం ప్రకారం టేకప్ చేస్తేనే బాగుంటుంది. That is my opinion. క్వశ్చన్ అవర్ ఎంత టైమ్, కాలింగ్ ఎటెన్షన్ మోషన్ ఎంత టైమ్, 304కు ఎంత టైమ్, వాటిల్లో మీరు ఏ అంశం ప్రాధాన్యత కలిగిన అని అనుకుంటే దానిని చర్చించటానికి ఏవిధంగా టేకప్ చేయవచ్చనేది ఆల్‌రెడీ మీకు ఒకసారి నేను పంపాను. మరొక్కసారి పంపిస్తాను. Let us not get too much into the technicalities. క్వశ్చన్‌లోకి వెళదాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, సమస్య అంతా ఎక్కడ వస్తుందంటే ఈరోజు రికార్డ్స్ ఒక్కసారి మీరు చూడండి. రోశయ్యగారు మాట్లాడితే మీరేమి మాట్లాడలేదు. ముఖ్యమంత్రిగారు మమ్మల్ని బ్లేమ్ చేసినా మీరేమి మాట్లాడలేదు. నేను లేచి మాట్లాడుతుంటే రెండు నిమిషాల్లో మీరు అయిదుసార్లు ఇంటర్‌ఫియర్ అయ్యారు. ఎందుకు మీరు రన్నింగ్ కామెంట్రీ ఇస్తారు? ఒక ప్రతిపక్ష నాయకునిగా నేను గమ్మున కూర్చోమంటే చెప్పండి, మీకు మైక్ ఇవ్వనని చెప్పండి, కూర్చుంటాను. లేకపోతే నేనేదైనా అబ్జక్షనబుల్‌గా మాట్లాడి ఉంటే చెప్పండి, ప్రజలకు కూడా తెలియనీయండి. ముఖ్యమంత్రిగారు బాగా మాట్లాడారు, నేను మీకు అబ్జక్షనబుల్‌గా మాట్లాడాను. ఇది కరెక్ట్ కాదు. నేను ఎప్పుడైతే మాట్లాడతానో అప్పుడే మీరు మైక్‌లో మాట్లాడుతుంటే మీ ఉద్దేశ్యం ఏమిటి అధ్యక్షా? నన్ను కూర్చోమనే కదా! మీకు ఇష్టం లేదనే కదా! ఆ మాటంటే నేను కూర్చుంటాను, మైక్ ఇవ్వవద్దు. ఏదైనా సరే నేను మాట్లాడిన తరువాత మీరు సమాధానం చెబితే బాగుంటుంది. గవర్నమెంట్ ఏమి చెప్పినా మీరు ఓపికగా వింటారు. ఇప్పటిదాకా రోశయ్యగారు ఏమి మాట్లాడినా మీరు విన్నారు. నేను మాట్లాడితే, ఈ ప్రక్కనున్న అపోజిషన్ మాట్లాడితే మీకు చాలా బాధాకరంగా ఉంటుంది. మీరు ఆల్ ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పిలవండి, మేము కూడా వస్తాము. రాబోయే రోజుల్లో ప్రజలకు కూడా తెలియాలి. వారు చెప్పినట్లు, ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఈ హౌస్‌ను 5 నిమిషాల్లో ఎడ్జర్న్ చేయండి, మీరు చేసింది కరెక్ట్ అని చెప్పటానికి ఆయనెవరు? ఈ హౌస్ అందరికి సంబంధించినది తప్ప ఒక్క ముఖ్యమంత్రిగారి హౌస్ కాదు. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోండి అధ్యక్షా. మేము పూర్తిగా సహకరిస్తాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ................(అంతరాయం)

MR. SPEAKER: నరసింహయ్యగారు ఈ హౌస్ ఎటువైపు పోతోందో have you realised? ఈ హౌస్ ఎటువైపు పోతుందో అందరూ ఆలోచించాలని అందరు ఫ్లోర్ లీడర్స్‌కు నేను విజ్ఞప్తిచేస్తున్నాను.

డా. జి. విజయరామారావు: అందరు ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయాలు తీసుకుని కన్‌క్లూడ్ చేయండి.

మిస్టర్ స్పీకర్: మీ అందరికీ సహకరించటానికి నేను ఒక్క మాట చెబుతాను. మనం ఇప్పుడు చర్చించే అంశం ఏమిటి? ఈ హౌస్ బాగా నడవాలి, ఆవిధంగా నడవటానికి ఏమేమి చర్యలు తీసుకోవాలనే విషయంపైనే మనం మాట్లాడుతున్నాము. హౌస్ బాగా నడవటానికి ఏమేమి చేయాలో మూడు సంవత్సరాల క్రితం నేనొక లేఖ వ్రాశాను, ఇప్పుడు వ్రాశాను, మరొక్కసారి నేను reiterate చేస్తున్నాను. హౌస్‌ను ఎంత బాగా

నడపాలో ఈ హౌస్‌లోనే చర్చించాలని లీడర్ ఆఫ్ ది అపోజిషన్ చెప్పారు. రెండు, రెండు నిమిషాలు మీరు మీ అభిప్రాయాలు చెప్పిన తరువాత I will call for a meeting, అప్పుడు ఫర్‌దర్‌గా మీ సజెషన్స్ ఇవ్వాలని చెబుతున్నాను. మనకు రూల్స్, ప్రొసీజర్స్ చాలా స్పష్టంగా ఉన్నాయి. క్వశ్చన్ అవర్, 304, 74 క్రింద మీరు లేవనెత్తదలచిన అంశాలు చర్చించటానికి చాలా అవకాశాలు ఉన్నాయి. ఎవరి కన్వీనియెన్స్‌ను బట్టి వారు మాట్లాడి మిగతాది నా బాధ్యత కాదంటే అప్పుడు నాకు ఇబ్బంది వస్తుంది. Unless I receive cooperation from the entire House, మీ సహకారం ఉంటేనే నేను హౌస్ నడపగలను కదా! ఈ ప్రశ్న నాకు ఇంపార్టెంట్ కాబట్టి నేను రెండు గంటలు మాట్లాడతాను, గతంలో నాలుగు గంటలు మాట్లాడారు, ఈరోజు నేను రెండు గంటలు మాట్లాడతానంటే House cannot run smoothly. That is the only suggestion. దీంట్లో మీ డిస్క్రిషన్, నా డిస్క్రిషన్ కాకుండా ప్రతిదానికి సమయం నిర్ధారించుకుంటే హౌస్ పద్ధతి ప్రకారం నడవటానికి అవకాశం ఉంటుంది.

డా. జి. విజయరామారావు: అధ్యక్షా, సభ సక్రమంగా నడపటానికి సభ్యులందరూ సహకరించాలని మీర అనేక సందర్భాలలో అడుగుతున్నారు. ఈ సభలో రూల్స్ ప్రకారం వ్యవహరించని స్థితిలో ఉన్నారనేది మా అందరికంటే మీకే బాగా తెలుసు. ఏ పార్టీవారు నిబంధనలకు విరుద్ధంగా, నిబంధనలు పట్టకుండా చేస్తున్నారు, వారు ఈ పక్షమా, ఆ పక్షమా అనేది అందరికంటే మీకే బాగా తెలుసు. ఈరోజు ఈ సమస్యను లేవనెత్తిన దేవేందర్‌గౌడ్‌గారు ఒక అంశాన్ని చెప్పారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్-2 ఎంపిక జరిగితే అందులో రాష్ట్రపతి ఉత్తర్వుల ఉల్లంఘన జరిగింది. 6 సూత్రాల పథకానికి అనుగుణంగా ఎంపిక జరగలేదు. తెలంగాణా ప్రాంత ఉద్యోగులకు రావలసిన ఉద్యోగ అవకాశాలు రాలేదనే అంశం లేవనెత్తిన సందర్భంగా రెండుసార్లు సభ వాయిదాపడింది. అప్పుడు మేము ముఖ్యమంత్రిగారి ఛాంబర్‌ముందు ధర్నా చేశాము. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని చెబుతూ దానిని పోస్ట్‌పోన్ చేశారు. బయట దాని సమాధానం మాకు దొరికింది. ఇక్కడ దేవేందర్‌గౌడ్‌గారు లేవనెత్తిన అంశం ఏమంటే సభలో చెప్పాల్సిన జవాబు, సమస్య పరిష్కారం ఇక్కడ చూపెట్టాల్సిందిపోయి బయట చూపెట్టాల్సిన అవసరం ఏముందని వారు అడిగారు. ముఖ్యమంత్రిగారు లేవనెత్తింది స్పీకర్‌గారు రోజు వాయిదా తీర్మానం సందర్భంగా, ఇతర సందర్భాలలోనూ సభను వాయిదా వేస్తున్నారు, pandemonium అయినప్పుడు, సభ సక్రమంగా నడవనప్పుడు వేరే గత్యంతరం లేక సభను వాయిదావేస్తున్నారని చెబుతున్నారు. ఇక్కడ జరుగుతున్నదంతా ఏమిటి సర్? ఒక పక్షం కాదు, రెండు పక్షాలవారు సమస్యను తీవ్రతరం చేస్తూ, సమస్యలను జటిలం చేస్తూ, సమస్యలద్వారా సభను నడవనీయకుండాచేస్తూ, సమస్యలను జటిలం చేయటంద్వారా రాజకీయలబ్ధి కొరకు ఈ పక్షంవారు, ఆ పక్షంవారు ప్రయత్నిస్తున్నారు. సభ నడవకపోవటానికి మూలకారకులు రెండు పక్షాలవారు. సభా సమయాన్ని వృధా చేయని పార్టీ మా పార్టీ. టి.ఆర్.ఎస్. పార్టీ సభా సమయాన్ని వృధా చేయటంలేదు.

మిస్టర్ స్పీకర్: మీటింగ్ ఏర్పాటుచేసినప్పుడు ఆ వివరాలన్నీ మీ ముందు పెడతాను.

డా. జి. విజయరామారావు: అధ్యక్షా, సభపట్ల అంకితభావం ఉంటే ఇరుపక్షలవారు నిబంధనలకు కట్టుబడి ఉండవలసిన అవసరం ఉంది.

ఉ.10.00

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఇప్పుడు మన ఒక్క అసెంబ్లీనే ప్రజలు చూడడం లేదు. దేశంలోనే అత్యుత్తమైన ప్రజాస్వామ్య వేదిక అయినటువంటి పార్లమెంటును కూడా దేశంలో అందరూ చూస్తున్నారు. ఇక్కడి మన సభ్యులు పార్లమెంటుకు వెళ్లినవారున్నారు. అక్కడి నుండి ఇక్కడికి వచ్చిన వారున్నారు. We are part of the Parliament. ఈ రోజున పార్లమెంటులో జరుగుతున్న ఆందోళనలు కాని, వారికున్న ప్రజాసమస్యలను లేవనెత్తుతుంటే వాయిదాపడుతున్న తీరు కాని అందరూ గమనిస్తున్నారు. గతంలో ఎట్లా ఉందో ఇప్పుడు ఎట్లా ఉందో అందరూ గమనిస్తున్నారు. మీరు, మేం అందరం అటువైపున్నాం. అప్పుడు అసెంబ్లీ జరగలేదా సార్? వాయిదా తీర్మానాలు ఇవ్వలేదా సార్? చర్చలు జరగలేదా సార్? ఇప్పుడు జరగకపోతే కారణాలేమిటనేది శోధించండి. ప్రజా సమస్యలను ఎందుకు పరిష్కారం చేయలేకపోతున్నామో, పాలకులను కాని, పాలక పక్షాలను కాని ఎందుకు ఎండగట్టలేకపోతున్నామో మీరు చెప్పండి. మీరు వాయిదా తీర్మానాలను క్వశ్చన్ అవర్ తరువాత పెట్టాలని అంటే నేను ఒక్కటే చెప్పదలచుకున్నాను. ఆరోజు కాంగ్రెస్ ప్రతిపక్షంలో వున్నప్పుడు ఒప్పుకోలేదు. తెలుగుదేశం ప్రతిపక్షంలోకి వచ్చిన తరువాత వారూ ఒప్పుకోలేదు. ఇప్పుడు వారూ, వీరూ ఇద్దరూ కలిసి ఒప్పుకుంటారా? మొత్తం పది క్వశ్చన్స్ వుంటే సిపిఎం, సిపిఐ, టిఆర్ఎస్ లాంటి మా అందరి పార్టీలకు కలిసి ఒకటో అరో వస్తుంది. వారూ వీరూ కలిసి తానా అంటే తందానా అంటుంటే మేం తాళాలు కొట్టుకుంటూ కూర్చోవాలా? సాంప్రదాయమేనా సార్ అది? మేం ప్రజా సమస్యలు చెబుతాం. మేం వ్యక్తిగత సమస్యలు చెప్పం. వ్యక్తిగత నిందారోపణలు చెయ్యం. సమయాన్ని వృథా చేయం. క్వశ్చన్ అవర్‌కు సంబంధించి ఒక్కొక్క ప్రశ్నకు ఏడు నిమిషాలో లేక పది నిమిషాలో అంటే ఎవరైనా పాటిస్తున్నారా సార్? పాటించకపోతే మీరేమైనా చేయగలుగుతున్నారా? వాయిదా తీర్మానాలను క్వశ్చన్అవర్ తరువాత పెడితే ఎవరెవరికి ఎంత టైం వస్తుంది? వారూ, వీరూ గంతులు వేస్తుంటే మేం చూడాలా సార్? అందుకనే అది కాదు సార్.... వాయిదా తీర్మానాలు ఖచ్చితంగా క్వశ్చన్ అవర్‌కు ముందు ఉండాల్సిందే. తమర్ని కోరేది ఒకటే. మీరు ఏమైనా చేయండి. గ్రామసేవకులకు సంబంధించిన సమస్యల విషయంలో పది సార్లు సమావేశాలు జరిపి, పదిసార్లూ హామీలిచ్చారు. ఆ హామీలు ఇంతవరకు నిలబెట్టుకోలేదు. ఇంతకుముందు ముఖ్యమంత్రి గారు లేవగానే మా వాళ్లు పెద్దాయన, సభానాయకుడు లేచి వారి సమస్యల గురించి ఏమైనా చెబుతారేమోనని ఆశించాము. కాని దానికి సంబంధించి ఎటువంటి హామీరాలేదు. పదిసార్లు హామీ ఇచ్చినా నిలబెట్టుకోకపోతే మేం ఇక్కడ ఊరికే కూర్చోవాలా? వాళ్లు ఆందోళన చేస్తున్నారు. సెక్రటేరియట్, కమీషనరేట్‌ను ముట్టడించారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాలకపక్షంపై దుమ్మెత్తిపోసింది. వాళ్లు ఈ రోజు అదేఅడుగుతున్నారు. వేతనాలు పెంచినందుకు ప్రభుత్వాన్ని అభినందించాము. టిఎ., డిఎ గురించి, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్‌ను ఇవ్వడం గురించి, ఎంప్లాయ్‌మెంట్‌లో అవకాశం ఇవ్వడం గురించి రెండు, మూడు అంశాలు మాత్రం ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ః మనం హౌస్ ఫంక్షనింగ్‌పైన మాట్లాడుతున్నాం. కాని మీరేమో సబ్జెక్ట్‌లోకి వెళ్లిపోయారు. హౌ డు ఐ? నేను సభ నిర్వహణ గురించి సజెషన్స్ అడుగుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః సార్, హాఫ్ మినిట్‌లో నేను క్లోజ్ చేస్తాను. సబ్జెక్ట్ కూడా హౌస్ ఫంక్షనింగ్‌లో భాగమే సార్.... తమరికి తెలియనిది ఏముంది?.....

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు సభలో ఎట్లా చర్చించాలనే దానిపైన మాట్లాడుతున్నాము. మీరు ఇంకొక సబ్జెక్ట్‌లోకి వెళ్లిపోయారు.....

శ్రీ నోముల నర్సింహయ్య: సార్, ప్రజాస్వామ్యానికి ఇది ఇంధనం లాంటిది..... వాహనానికి పెట్రోల్, డీజిల్ ఎట్లా ఇంధనమో ప్రజాస్వామ్యానికి, మన అసెంబ్లీకి ప్రజా సమస్యలు కూడా ఇంధనం లాంటివే కద సార్? ఆ సమస్యల గురించి చెప్పాను. నేననేది ఏమంటే గ్రామసేవకుల ఆవేదనకు సంబంధించి ఆక్రందనలకు సంబంధించి ప్రభుత్వం హామీలివ్వాలి. ఎందుకంటే మన అసెంబ్లీకి సంబంధించి స్వర్ణోత్సవాలు కూడా జరుపుకున్నాము. మద్రాస్ నుంచి ఆంధ్రదేశం ఏర్పడగానే సభ మొదలు కాగానే ఇచ్చినటువంటిదే వాయిదా తీర్మానం. దానిపై రియాక్ట్ అయింది ప్రభుత్వం. ఆ సాంప్రదాయాలను మరిచిపోతే ఎట్లా సార్? ప్రజా సమస్యలే మనకు ఊపిరి. ప్రజాసమస్యలే ముఖ్యం. జైళ్లు కేసులు అనేవి బయట ఉంటాయి. రాజ్యాంగం అనేది ఇక్కడా అక్కడా అంతటా ఒక్కటే.. అందుకోసమే రాజ్యాంగానికి కట్టుబడి ఉన్నాం. రాజ్యాంగాన్ని అతిక్రమిస్తుంటే మేం గోళ్లు గిల్లుకుంటూ కూర్చోగలమా? మేం రాజ్యాంగానికి వ్యతిరేకమని మీకు అనిపిస్తే మమ్మల్ని సస్పెండ్ చేయండి. బయట ఏమైనా చేస్తే కేసులు పెట్టండి. నెలల తరబడి జైళ్లలో పెట్టండి. అంతే తప్ప మరొకటి కాదు.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, సభ నిర్వహణకు సంబంధించి అనేక పర్యాయాలు మనం చర్చించుకున్నాము. బి.ఎ.సిలో చర్చించుకున్నాము, సభలో కూడా మాట్లాడుకున్నాము. అయితే, మూడేళ్లు గడుస్తున్నప్పటికీ సభ నిర్వహణ పట్ల మనకు ఇంకా అవగాహన రా లేదనేది స్పష్టం అవుతుంది. వాస్తవికంగా సభ ఎందుకు సరిగా నడవడం లేదు? ఈ రకంగా ప్రజాసమస్యలు చర్చించనటువంటి సభ సభేనా అనేది బయట ప్రజలు చర్చించుకుంటున్నారు. ఫిబ్రవరి, 12 నుండి సభ ప్రారంభమైనా ఒక్కరోజు కూడా ప్రశ్నావళిని పూర్తి చేసుకున్నామా? అసలు ప్రశ్నావళినే పూర్తి చేసుకోనటువంటి పరిస్థితి ఈ సభలో ఉంది. మన ప్రజా సమస్యలు ఇక్కడ చర్చించనందుకు మీ ద్వారా నేను ఆవేదన పడుతున్నాను. అంతకంటే నేను చెయ్యగలిగింది ఏమి లేదు. అయితే ఒక రకంగా గతంలో అధికారంలో ఉన్నవారు లేక ఇప్పుడు అధికారంలో ఉన్న వారు మేము సభను నడపగలిగిన వారమని మాకు అంతటి శక్తియుక్తులున్నాయని అనుకుంటే అది చాలా పొరపాటు. ఈరోజు మీరు కూడా చూస్తున్నారు. మీరు కూడా అప్పుడప్పుడూ సంఖ్యా బలం ఉందని అంటున్నారు. సంఖ్యా బలం గురించి నేను కాదనడం లేదు. సంఖ్యాబలం కాదు అసలు వాస్తవ బలం ఏమిటి? ప్రజాసమస్యలు ఏమిటి అనేవి ఈ సభలో చర్చించుకోవలసిన అవసరం ఉంది. అయితే సంఖ్యాబలం ప్రధానం అనుకుంటే ఇక పేద వారు, మూగజీవులు ఇతరులు, ఆకలితో అలమటించే వారి సమస్యలు ఎక్కడ చర్చించాలి అందువల్ల మన సభకు గతంలో ఏదైతే ఔన్నత్యం ఉందో ఆ ఔన్నత్యాన్ని, ఆ హుందాతనాన్ని ఆ గౌరవాన్ని నిలబెట్టుకోడానికి మనందరం బాధ్యత వహించవలసిన అవసరం ఉంది. అడ్జర్న్‌మెంట్ మోషన్‌కి సంబంధించి సహజంగానే మనం గతంలోనే చర్చించుకున్నాము. వాయిదా తీర్మానాల వల్ల నిజంగా ప్రశ్నావళి పోతుందని నేను ఆవేదన పడుతున్నాను. అందువల్ల ప్రశ్నావళి తరువాతనే అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇస్తే బాగుంటుందని సి.పి.ఐ పార్టీ తరపున మొదటే నేను మా అభిప్రాయాన్ని చెప్పాము. ఇప్పుడు కూడా అదే అభిప్రాయాన్ని తెలియపరుస్తున్నాను. ఏదైనా ప్రజాసమస్యలకు సంబంధించి ప్రశ్నల రూపంలో ఇక్కడ చర్చించడం జరుగుతుంది. ఆ పది ప్రశ్నలు కూడా ఈ వాయిదా తీర్మానాల వల్ల సక్రమంగా చర్చించలేని పరిస్థితి ఉంటుంది అని అందరు సభ్యులూ చెబుతున్నారు. అందువల్ల అటువంటి దశలో ప్రజాసమస్యలకు సంబంధించిన ప్రశ్నావళి జరగకుండా వాయిదా తీర్మానాలు తీసుకుంటే సభ ఔన్నత్యాన్ని నిలబెట్టలేము కనుక ప్రజాసమస్యలు చర్చించకుండా వ్యక్తిగత ఆరోపణలు, నిందారోపణలు చేసుకోవడం ద్వారా సభా గౌరవాన్ని హుందాతనాన్ని ఔన్నత్యాన్ని నిలబెట్టలేమని మీ ద్వారా నేను తెలియపరుస్తున్నాను. అందువల్ల ఇప్పటికైనా ప్రజాసమస్యలు చర్చించే విషయంగురించి ఆలోచించుకోవాలి. ఒక ప్రశ్నకు ఆరు నిమిషాలో లేకు ఏడు

నిమిషాలు అని మీరు నిర్ణయం తీసుకున్నారు. మరి ఎందుకో దానిని అమలుపరచడంలో కొంత జాప్యం జరుగుతుంది. దాన్ని అమలుజరపలేకపోతున్నారు. అందువల్ల దానికి సంబంధించి స్ట్రీమ్‌లైన్ చేసి సభ నిర్వహణ పట్ల తమరు ఆచితూచి సజావుగా నడిపే దిశలో మీరు ఆలోచన చెయ్యాలని నేను కోరుతున్నాను.

మేము ప్రేక్షక పాత్ర వహించే దశలో ఉండడం చాలా బాధాకరంగా ఉంది, చాలా ఆవేదనగా ఉంది. మేము ఇక్కడికి వచ్చింది, ఇక్కడ కూర్చుని వెళ్లిపోడానికి కాదు. మేము ఇక్కడ కూర్చుని ఖాళీగా వెళ్లిపోతున్న పరిస్థితి ఉంది. మేము ప్రజా సమస్యలు చర్చించడానికి, పరిష్కరించడానికి వచ్చాము. వీలైనంతవరకూ ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి వచ్చాము. అంతేకాని ప్రేక్షకపాత్ర వహించడానికి, కూర్చొని వెళ్లిపోవడానికి కాదు. అందువల్ల ఆ పరిస్థితి బాధాకరంగా ఉంది. మొన్న శుక్రవారం రోజు మీరు మమ్మల్ని పిలుస్తారని అనుకున్నాము. సభను రెండు సార్లు వాయిదా వేశారు కాని ఫ్లోర్ లీడర్స్‌ని పిలవలేదు. మాకు ఆవేదన కలిగింది. అట్లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి సలహాలు తీసుకొని సభను నిర్వహించడానికి చర్యలు తీసుకోండి.

మిస్టర్ స్పీకర్ : ఆరోజు నేను మిమ్మల్ని పిలిచాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: శుక్రవారం రోజు పిలవలేదు సార్.

మిస్టర్ స్పీకర్: పిలిస్తే ఎందుకు పిలిచారంటారు, పిలవకపోతే ఎందుకు పిలవలేదంటారు.

శ్రీ చాడా వెంకటరెడ్డి: తప్పనిసరిగా మా సలహాలు తీసుకొని సభను హుందాతనంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, ఇది మనకు రోజువారి వ్యవహారం అయిపోయింది. చాలా కాలంగా ఈ అసెంబ్లీలో చూస్తున్నాము. మీరున్నప్పుడు కాని అక్కడ ఏ స్పీకర్ ఉన్నా కాని సాధారణంగా ప్యాండిమోనియం అయిన సందర్భంలో ......

(శ్రీ జి. కిషన్‌రెడ్డిచే అంతరాయం)

I would like to make a suggestion. నేను విమర్శ చెయ్యడానికి కాదు కిషన్‌రెడ్డి గారూ.... వినడానికి కాస్త ఓపిక పట్టండి. నేను సాధారణంగా ఇంటర్వీన్ కాను. ఇంటర్వీన్ అయితే పద్ధతితోనే అవుతాను. నాకు ఒక విషయం అర్థం కావడం లేదు. You are doing your best to run the House in the best of the possible way. కాని అట్లా జరగడం లేదు. ఒక రోజు కాదు, ప్రతిరోజూ ఇదే వ్యవహారం జరుగుతుంది. మీరు పిలుస్తున్నారు మళ్లీ వస్తున్నారు. కాని ఇక్కడ జరిగేది జరుగుతూనే ఉంది. మీరు ఇక్కడ సభ సక్రమంగా నడవడానికి, మేం కూడా రియలైజ్ కావటానికి కూడా అందరూ ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ప్రతిసారి ఇటువంటి పరిస్థితి వచ్చినప్పుడు you are taking the opinion of the Floor Leaders.

మ.10.10

ఫైనల్‌గా తమరు ఇన్వాల్వ్ అవుతారు, లేదంటే కొన్ని సందర్భాలలో ముఖ్యమంత్రిగారు ఇన్వాల్వ్ అవుతారు, బాగానే ఉంటుంది. అధ్యక్షా, నాకు ఒక విషయం అర్థం కాలేదు. చీఫ్‌మినిష్టర్‌గారు లేచి – రోజూ ఈ రకంగా జరుగుతోంది, ఫైనల్‌గా హౌస్‌ను ఎడ్జోర్న్ చేసి ఫ్లోర్ లీడర్స్‌ను లోపలికి పిలవడం తప్పడం లేదు, దానికి 20 నిముషాలు, అర్థ గంట వృధా చేయడమెందుకు, ఎప్పుడైతే పరిస్థితి ఆ రకంగా కనబడుతుందో అప్పుడే ఒక ఐదు నిముషాల పాటు వారిని పిలిచి సార్టవుట్ చేస్తే సభను సజావుగా నడుపుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అలాంటి రెండు, మూడు సూచనలు వారు చేశారు. వారెవరండీ సూచనలు ఇవ్వడానికి, సూచనలు ఇవ్వడానికి వారికెక్కడ వుంది హక్కు అని ప్రతిపక్ష నాయకులంటున్నారు. అంటే వారందరి నుంచీ తీసుకునేవి సూచనలు కావా? అని అడుగుతున్నాను. ఇక్కడ సూచనలు ఇచ్చే అధికారం సభానాయకునికి లేకపోతే .......... there are certain Rules which are very very clearly mentioned in the Rules Book. ఎవరికుండే గౌరవం, ఎవరికుండే అధికారం, ఎవరికుండే ప్రివిలేజెస్, ఎవరికుండే హక్కులు వారికి ఉంటాయి. As it is said very clearly in the Rules, when the Leader of the House is on his legs, nobody should interfere, మధ్యలో ఎవ్వరూ కూడా లేచి జోక్యం చేసుకోకూడదని స్పష్టంగా వుంది . Equally, ప్రతిపక్ష నాయకులకు ఇవ్వవలసిన గౌరవం ఇవ్వాల్సిందే, తప్పని కాదు. కాని వారు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి, సభలో ముఖ్యమంత్రిగారు సూచనలు చేయడానికి అధికారం లేదనడం చాలా బాధాకరమైన విషయం . ఆయన ఏ రకంగా చెప్పగలుగుతున్నారో నాకు అర్థం కావడం లేదు. దీని అర్థం ఏమంటే, మేము ఎలా చెబితే అలా సభ నడవాలి, అధికార పక్షం వారికి హౌస్‌లో చెప్పడానికి అధికారం లేదనే వ్యవహారం ఏదైతే ఉందో దాన్ని వారి విజ్ఞతకే వదలేస్తున్నాను, అంతకంటె ఎక్కువ నేను చెప్పదలుచుకోలేదు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, అనుకోకుండానే ఒక మంచి విషయమే చర్చకు వచ్చింది. కాకపోతే నా ఆవేదన ఏమంటే, ఇంతకు ముందు మిత్రులు చెప్పారు, శాసనసభను ఎలా నడుపుకోవాలి, ఎలా నడుచుకోవాలనే దానిపై చర్చ చేసుకుంటే బాగుంటుంది. నా రిక్వెస్ట్ ఏమంటే, అరగంట సేపు మాట్లాడడమో, లేక ఒకరు మాట్లాడడమో కాదు, ఒక ఫుల్ డే పెట్టండి. అసెంబ్లీలో ఎలా వ్యవహరిస్తున్నామనే దానిపై చర్చ పెట్టండి, దానికి ఒక రోజు కేటాయించండి, ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. శ్రీనివాస్‌గారు చెప్పిన మాటను నేను కూడా మనవి చేస్తున్నాను. చంద్రబాబుగారు మాట్లాడుతూ, రోశయ్యగారు మాట్లాడుతుంటే మీరు ఊర్కుంటున్నారని అన్నారు. సార్, ఇది న్యాయమైన రిమార్క్ కాదు. నేను మాట్లాడుతున్నటువంటి మాటలు అభ్యంతరకరంగా లేవు. సార్, మిత్రులు దేవేందర్‌గౌడుగారు ప్రధాన ప్రతిపక్షం తరపున బడ్జెటు ప్రసంగంలో రెండున్నర గంటలు మాట్లాడారు. అవునాండీ? మరి నేనెంత సేపు మాట్లాడాను, రెండు గంటలతో ముగించాను. మీరు అడిగినటువంటి క్లారిఫికేషన్స్‌కు జవాబు చెప్పిన దాంతో కలుపుకుని మొత్తం మూడు గంటల ఇరభై నిముషాలే . దయచేసి అర్థం చేసుకోండి, నేను మాట్లాడింది రెండు గంటలే. 12.00 గంటలకు మొదలు పెట్టి 2.00 గంటలకు నా ప్రసంగాన్ని క్లోజ్ చేశాను. కావాలంటే రికార్డు చూడండి. ఎక్కువ మాట్లాడిన దాంట్లో మీదే రికార్డ్, ఇది లేటెస్ట్ ఇన్‌స్టాన్స్ అని చెబుతున్నాను. హౌస్ టైము మేము తీసుకోవడం కాదు. పెద్దలు నర్సింహయ్యగారు చెప్పారు . ఎడ్జోర్న్‌మెంటు మోషన్స్ ఇవాళ కాదు, చాలా కాలం నుంచి వస్తున్నాయి . కాని ఆనాడున్న పరిస్థితులు, ఆనాడున్న సమస్యలు వేరు. సార్, మనమందరమూ కూర్చున్న మీటింగులో ఎడ్జోర్న్‌మెంటు మోషన్స్‌కు సంబంధించి తమరు చెప్పిన తర్వాత కూడా కాదు, వాటిని ముందే

తీసుకుందామన్నారు. అప్పుడు ప్రభుత్వం నో, నో అని అనలేదే . మీ అందరి సలహా ప్రకారమే, స్పీకర్‌గారి ఆదేశాల ప్రకారమే before Question Hour తీసుకుందామనుకున్నాం . అయితే క్లియర్‌గా ఒక అండర్‌స్టాండింగ్ ఏమంటే ఆ ఇష్యూ ప్రాధాన్యతను బట్టి మెన్షన్ చేయడం . టిఆర్‌ఎస్ వారు కోరినటువంటి కోరికకు – చీఫ్ మినిష్టర్‌గారు ఇక్కడికి ఇక్కడ చెప్పలేదు, బయట చెప్పారని ఒకరి ఆరోపణ . అది న్యాయమైన ఆరోపణ కాదు. ఎందుకంటే, చీఫ్ మినిష్టర్‌గారు లా సెక్రటరీతో మాట్లాడి, ఇతర అధికారులతో మాట్లాడి తెలుసుకున్న తర్వాత, వారు ధర్నా చేస్తుంటే మనమెందుకు పిలవాలనే భేషజాలకు పోకుండా వారిని లోపలికి పిలిపించి, నేను ఆపిస్తున్నాను, నేను మాట్లాడానని చెప్పారు. అదే విజయరామారావుగారు కూడా క్లారిఫై చేశారు. మీరందరూ కూడా ఎక్కువ అనుభవం గలవారే, తక్కువ కాదు. ఎక్కువ అనుభవం, పరిపాలనా దక్షత గల వారు. మీరే చెప్పండి, ఏదైనా విషయం ఇక్కడ ప్రస్తావనకు వస్తే, ఇక్కడికిక్కడే సమాధానం కావాలంటే అధికారంలో మీరున్నా, మరొకరున్నా అది సాధ్యమా? అది ప్రశ్న ప్రాధాన్యతను బట్టి, తమరు అనుమతిస్తే, అప్పుడు సమయం తీసుకుని అధికారులతో మాట్లాడి సమాచారం తీసుకుని, తిరిగి శాసనసభకు వచ్చి, అవకాశం ఉన్నపుడు మీరు చెప్పిన ప్రకారం దానికి జవాబు చెప్పే అవకాశం ఉంటుంది. అలాగాకుండా ఉన్న ఫలంగానే ఇక్కడే చెప్పాలంటే, నాకున్న కొద్దిపాటు అనుభవం ప్రకారం, అది ఎవ్వరికీ సాధ్యం కాదు. ఒకవేళ జ్ఞాపకశక్తితో రెండు మాటలు చెబితే, ఒక మాటో అర మాటో పొరపాటు కావచ్చు, అది కాదు . సమస్య పరిష్కారానికి ఇది వేదిక కాదు. ఇక్కడికిక్కడే కాదు . శాసనసభంటే చట్టాలు చేసుకోవడానికి, చట్టాలు చేసేటపుడు చర్చించుకోవడానికి , ప్రజాహితమైన సమస్యలను చర్చించడానికి, తమరి అధ్యక్షతన బిఏసి లో తీసుకున్న నిర్ణయాలు అమలుపరచడానికి అంగీకరిస్తే సభలో ఎలాంటి గందరగోళం లేకుండా, వాయిదా వేయవలసిన అవసరం గానీ, మరొక సభ్యున్ని నేమ్ చేయవలసిన అవసరమో లేకుండా పోతుంది. మనం అంగీకరించిన దాని ప్రకారం ఇక్కడ సభను నడుపుకుంటే పేచీయే లేదు. మూడు రోజుల నుంచి చూస్తున్నాం, వీళ్లందరూ కూడా వున్నారు. సభ ఎలా జరుగుతోందో చూస్తున్నాం . నేను మనవి చేస్తున్నదేమంటే, ఏదో జరుగుతోంది. మేము ఎవ్వరమూ కూడా లేచి తిరిగి డిస్టర్బ్ చేయడానికి ప్రయత్నించడం లేదు, రూలింగ్ పార్టీగా ఉన్నాం . సభను నడుపుకోవడం ప్రభుత్వంలో వున్న మన బాధ్యత . సభలో సవ్యంగా కార్యక్రమాలు జరగడానికి దోహదపడడం, మనం స్పీకర్‌గారికి సహరించాలనే భావనతో , ఏది మాట్లాడినా, ఎంత గట్టిగాఅరుస్తున్నా , కొన్ని సందర్భాలలో మందలిస్తున్నా వీలైనంతవరకూ సహనంతో కూర్చుంటున్నాం . ఎప్పుడు మాట్లాడుతున్నామంటే, తమరు ఆదేశిస్తేనో, లేదు గౌరవసభ్యులు ఎవరైనా మాట్లాడుతూ, ఇదిగో ఈ మంత్రి కూర్చున్నారు, లేవలేదు, చెప్పలేందంటే అప్పుడు లేచి ఒక మాట చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నామే తప్ప ప్రొసీడింగ్స్‌ను డిస్టర్బ్ చేయడానికో, సైడ్ ట్రాక్ చేయడానికో ఎప్పుడు కూడా ప్రయత్నం చేయడం లేదు. సార్, ఫైనల్‌గా నా రిక్వెస్ట్ ఒకటే. ముఖ్యమంత్రిగారు గాని, ప్రతిపక్ష నాయకులు గాని , మరొక సభ్యులు గాని, వారికుండే ప్రత్యేకత, హోదా అవి వేరుగా ఉంటాయి. అది వేరేగా చెప్పనవసరం లేదు, అందరికీ తెలిసిందే. దాని గురించి నేను వివరించనక్కర్లేదు. కాకున్నా కూడా ఒక సభ్యునిగా సూచన చేసే అవకాశం, స్వేచ్ఛ ఉంటుంది. వారు ఏమన్నారంటే, మీరు ఇలా చేయండన్నారు, చేయండని ఆదేశం కాదు. అది ఒక విజ్ఞాపన, మీకు ఒక సూచన . ఈరకంగా టైము వేస్ట్ చేయడానికి బదులు సభను హుందాగా నడుపుకోవడానికి మీరు వెంటనే ఈవిధంగా చేయండని ఒక సూచన చేశారు. వాళ్లు కూడా చాలా సూచనలు చేశారు. ఆ సూచనలన్నీ తీసుకుని తమరు అల్టిమేట్‌గా సభను గందరగోళ పరిస్థితుల నుంచి బయటకు తెచ్చి మెరుగుపరచడానికి చర్యలు తీసుకోండి. గవర్నమెంటు నుంచి మీకు సంపూర్ణమైన సహకారం, తోడ్పాటు ఎప్పుడూ ఉంటాయి. అలాగే గౌరవ సభ్యులకు కూడా మనవి చేస్తున్నాను. కలిపి నడుపుకుందా, కలిపి చర్చించుకుందా, ఈ సమస్య వద్దు ప్రక్కన పెట్టండి, దీని మీద చర్చ అక్కర్లేదని ప్రభుత్వం చెప్పలేదు,

చెప్పబోదు, provided, you decide it, include it in the Agenda. ఇది లేకపోతే అసలు ఎజెండా పేపర్ ఎందుకు? ఎజెండా అక్కర్లేదు. ఫ్రీగా వచ్చేసి కూర్చుని మాట్లాడుకోవచ్చు . గవర్నమెంటు ఏదైనా బిల్లు పెట్టదలుచుకుంటే చెప్పాల్సిన పనేమిటి? వీలున్నపుడు పెట్టుకోవచ్చు . కానీ ఇది పద్ధతి కాదు. చట్టపరంగా ........

(తెలుగుదేశం పార్టీ సభ్యులు డా. నాగం జనార్ధన్‌రెడ్డి నుంచి అంతరాయం )

సార్, వారు చదువుకున్న వారు, పెద్దాయన, అనుభవం వున్న వారు, ఈ రన్నింగ్ కామెంట్రీ వద్దంటే కోపం వస్తే ఎలా? మీరు టైము తీసుకుని మాట్లాడండి. దేవేందర్‌గౌడుగారు మాట్లాడారు, చంద్రబాబుగారు మాట్లాడారు, మిమ్ములను నేనేమైనా వద్దన్నానా? రన్నింగ్ కామెంట్రీతో సభా కార్యక్రమాలను ప్రక్కదారి పట్టించడమో, మాట మాట పెంచుకోవడమో వద్దు . ఇప్పటికే ప్రజల దృష్టిలో పలుచన అయిపోతున్నాం . శాసనసభ గౌరవాన్ని మనకు మనం తగ్గించుకుంటున్నాం . ఇందులో ఎవరి రోల్ ఎంత ఉందో అల్టిమేట్‌గా ప్రజలే నిర్ణయిస్తారు. ఇది మంచి పద్ధతి కాదు. ఇకనైనా సభా కార్యక్రమాలను సజావుగా నడుపుకుందాం, ప్రజాసమస్యలను ప్రస్తావించే సంపూర్ణ హక్కు మీకుంది, ప్రతి సభ్యునికీ వుంది. అయితే నిబంధనలకు లోబడి జరగాలన్నది నా విన్నపం సార్ .

ఉ.10.20

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: సమస్య అనేది ఎజెండా ప్రకారం బిజినెస్ జరుపుకోవాలా? ఎజెండాలో ఇష్యూ లేకపోయినా అప్పటికప్పుడు స్పీకర్ సమయాన్ని కేటాయించకపోయినా మా దృష్టి లో ఇది ఇంపార్టెంట్ కాబట్టి ఇప్పటికిప్పుడే ఈ సమస్య పైన చర్చ చేయాలి, ప్రభుత్వం దగ్గర ఇన్ఫర్మేషన్ ఉన్నా లేకపోయినా మాకు ఇప్పుడే జవాబు కావాలి. మా పద్ధతి ప్రకారం హౌస్ జరిగితే జరుగుతుంది లేదంటే హౌస్ జరగడానికి వీలు లేదనే ఆలోచన కొంతమంది సభ్యులలో తొలగిపోయేంతవరకు ఈ సమస్యకు పరిష్కారం రాదు. మొత్తం మీద ఇంతే. మనం ఒక్కొక్కరము రెండు లేక మూడు లక్షల మందికి ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులము. ఏదైనా సమస్య పద్ధతి ప్రకారం మీ దృష్టికి వచ్చినప్పుడు, నిర్ణయాన్ని మీ దృష్టికి తీసుకురావడం మా బాధ్యత. అల్టిమేట్‌గా మీ డెసెషన్ ఫైనల్. I would like to refer to the Page No.120 of Kaul and Shakdhar. "The Speaker's Ruling as already stated cannot be mentioned except on a substantive motion. A Member, who would protest against the Ruling of the Speaker commits Contempt of the House and the Speaker." The Speaker's Ruling cannot be questioned, except on a substantive motion. స్పీకర్ యొక్క నిర్ణయం తప్పు అనిపిస్తే - You come with a substantive motion on the Speaker. నో కాన్ఫిడెన్సు పద్ధతి కాని ఇంకోపద్ధతిల్లో కాని తీసుకురండి. మాకు అభ్యంతరం లేదు. స్పీకర్ యొక్క నిర్ణయాన్ని ఒప్పుకోకపోవడం , అదే సమస్య పట్ల ఇన్‌సిస్ట్ చేయడం అంటే హౌస్ జరిగే పద్ధతి కాదు. స్పీకర్ యొక్క నిర్ణయాన్ని క్వశ్చన్ చేయడం మరింత నేరము. ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ స్పీకర్ ప్రతి నిర్ణయాన్ని క్వశ్చన్ చేసే పద్ధతిలో మాట్లాడారు. He attributed motives to the decisions of the Hon'ble Speaker. సభా నాయకుడుగా సూచనలు ఇవ్వడానికి ఆయన ఎవరని అన్నారు. ఆయన 9 సంవత్సరాలు సారీ 8 సంవత్సరాల 8నెలల 13 రోజులు ఇక్కడ ఉండి సూచనలు ఇచ్చాడా, లేదా? ఆయనను ఆయన ప్రశ్నించుకోమనండి. సభా నాయకుడుగా సభకు సూచనలు ఇస్తే సభాపతి ముందు సూచనలు ఇస్తే ఆయన ఎవరు? సూచనలు ఇవ్వడానికంటే , తాను ఒక ప్రతిపక్ష నాయకుడుగా తన బాధ్యతలు నిర్వహించినట్టు అవుతుందా? చాడా వెంకట రెడ్డిగారు మాట్లాడుతూ క్వశ్చన్ అవర్‌లో ఒక్కో ప్రశ్నకు 6 నిమిషాలు మాత్రమే కేటాయించాలి, కేటాయిస్తామన్నారు. కాని ఎందుకు అలా కేటాయించడం లేదు? మీరు ఎక్కువ సమయాన్ని ఇస్తున్నారని ఆయన అన్నారు. సభ ఎలా జరుగుతుందో మొత్తం రాష్ట్రం అంతా చూస్తోంది. ఒక ప్రశ్న

వచ్చినప్పుడు ఏ ఒక్కరైనా 6 నిమిషాలు మాత్రమే మాట్లాడుతున్నారా? కొన్ని ప్రశ్నలకు అర్థ గంట పడుతుంది. ఒక్కో ప్రశ్నకు గంట సమయం కేటాయించినా పూర్తి అవడం లేదు. ఆఖరి సప్లిమెంటరీ తరువాత కూడా ఒకరిద్దరు మాట్లాడుతున్నారు. హౌస్ సరిగా నడవకపోవడానికి కారణం మీరన్నట్టు ప్రధాన పక్షం అనడం పద్ధతి కాదు. టిఆర్ఎస్‌కు సంబంధించి 610 జిఒ విషయంలో జ్యుడిషియల్ ఆఫీసర్ గురించి వచ్చినప్పుడు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినప్పుడు ఇక్కడికిక్కడే జవాబు చెప్పడానికి సాధ్యం కాదు కదా. మీరిచ్చిన సలహా, సూచన మేరకు - you can ask the Government and the Member, who raises the question to talk in the chambers and sort it out. వారు ఏదైనా మోషన్ తీసుకువస్తే దానిని మీరు అడ్మిట్ చేయవచ్చు, చర్చించవచ్చు. పద్ధతి ప్రకారం చేస్తే సమయాన్ని పాటిస్తే ఒక్కొక్క రోజు ఎన్ని సమస్యలైనా చర్చించవచ్చు. సమస్య ఎక్కడ వస్తుందంటే, ఈ సమస్యకు ప్రభుత్వం ఇప్పుడే జవాబు చెప్పాలి, ఆ జవాబు మాకు తృప్తికరమైన పద్ధతిలో చెప్పాలి. ఈ రెండూ అంటే వీలు కాదు. ఎప్పటికప్పుడు ఎజెండా మార్చి, ఎజెండా లేకుండా మాకు ఇష్టం వచ్చిన సమయంలో తీసుకువస్తాము, గవర్నమెంట్ ఇప్పటికిప్పుడే సమాధానం చెబుతుందా, లేదా? అంటే ...

(INTERRUPTIONS)

వీలు కాదు. పద్ధతిగా రాకపోతే వీలు కాదు. ఎజెండాలో లేకపోతే అప్పటికప్పుడు జవాబు చెప్పడానికి మాకు ఇన్ఫర్మేషన్ ఉండదు. వీలుకాని పరిస్థితి క్రియేట్ చేయడం వల్ల మీకు ప్రయోజనం ఉండదు. పద్ధతి ప్రకారం సమయం పాటించి వస్తే ఎన్నో సమస్యలు చర్చించడానికి వీలుంటుంది. గురువారము నాడు పత్తికి కనీస మద్దతు ధర కల్పించాలని చర్చ జరిగింది. ఆ చర్చ సందర్భంలోనే పసుపు గురించి, మిర్చి గురించి ఎందుకు అడిగినట్లు? ఏదైనా సమస్య వరకు చర్చిస్తే వెంటనే జవాబులు వస్తాయి. కాని గవర్నమెంట్ మాకు తృప్తికరమైన పద్ధతులలో చెప్పాలని అంటే సమస్యలు పరిష్కారం కావు. అటువంటి పరిస్థితులలో సభ పాండమోనియమ్‌లోకి వెళ్లినప్పుడు మనలను మనమే న్యూనత పరుచుకుంటూ, అగౌరవ పరుచుకుంటూ ఉండడం ఎంతవరకు సబబు. ఆ సమయంలో ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా అడ్జర్న్ చేయండి. లోపలికి పిలిచి మాట్లాడండి. ప్రతిపక్ష నాయకుడు లోపలికి పిలిచి మాట్లాడడం కూడా తప్పు అంటే ఎలా? ఇంతకంటే అన్యాయం ఇంకొకటి ఉండదు. మూడ్ ఆఫ్ ది హౌస్ అంటే మూడ్ ఆఫ్ ది మెజారిటీ మెంబర్స్ అని అర్థం . సభా నాయకుడు చెబితే I represent two hundred Members of this House and I also represent the Congress Party. కాంగ్రెసు పక్ష నాయకుడే కాదు సభా నాయకుడు కూడా. సభా నాయకుడు సూచనలు ఇవ్వడం తప్పని మాట్లాడడం ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరచడమే అవుతుంది. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న పెద్దమనిషి పాండమోనియం వచ్చినప్పుడు, ప్రజల దృష్టిలో అగౌరవపడకుండా ఉండడం కోసం 2, 3 నిమిషాలు సభ డిజార్డర్‌లో ఉంటే హౌస్‌ను దయచేసి అడ్జర్న్ చేయండి. ఎప్పుడైనా ఏ సమయంలో అయినా మీరు మమ్ములను నిలదీయండి. You have to come prepared for the question or to answer the issue అనండి. ఎన్ని ఎక్కువ ఇష్యూస్ తేవడానికి అవకాశం ఉంటే అన్ని ఎక్కువ ఇష్యూస్ తీసుకురండి. ప్రతిపక్షం, మరొక పక్షం రెయిజ్ చేసిన ఇష్యూస్‌కు ప్రభుత్వం సరైన సమాధానం చెబుతుందా, లేదా? దాటవేసే పద్ధతిలో ఉందా? అనేది ప్రజలకు వదలివేద్దాము. మాకు అనుకూలమైన పద్ధతిలో జవాబు వచ్చే వరకు we will hold the House to ransom అని ప్రతిపక్షానికి సంబంధించిన సభ్యులు అంటున్నారు. ఇది పద్ధతి కాదు. మాకు సంబంధించిన సభ్యులు ఎప్పుడైనా సభను డిస్టర్బ్ చేయడానికి ప్రయత్నం చేశారా?

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

ఆవిధంగా రన్నింగ్ కామెంటరీ చేస్తే ఎలా? ఎవరైనా మాట్లాడుతున్నప్పుడు రన్నింగ్ కామెంటరీ ఎందుకు చేస్తారు? మీకు రన్నింగ్ కామెంటరీ చేయడం ఆనవాయితీ అయిపోయింది. స్పీకర్ పర్మిషన్‌తో మైకు తీసుకొని మాట్లాడండి.

ఉ.10.30

అధ్యక్షా, ఇంకొకరు మాట్లాడేటప్పుడు స్పీకరు పర్మిషన్ లేకుండా వారు రన్నింగ్ కామెంటరీ చేయడం ప్రజాస్వామ్యంలో పద్ధతి కాదు. చర్చ చేసే పద్ధతి కానే కాదు. ఇప్పటికైనా ఆపుతున్నారా అంటే ఆపడం లేదు. మీరు ఇద్దరూ మాట్లాడుతూనే వున్నారు. నరేంద్ర, బలరాం మాట్లాడిందే మాట్లాడుతున్నారు. దానిని ఆపాలనే ఆలోచన చెయ్యరు మీరు. ఇది పద్ధతి కాదు నరేంద్రా, ఇది పద్ధతి కాదు బలరాం. మీకేమైనా కావాలంటే స్పీకరు గారిని పర్మిషన్ అడగండి, మాట్లాడండి. మేము జవాబు చెప్పగలిగితే చెబుతాము, లేకపోతే లేదు. ఏం పద్ధతి ఇది?

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : గ్రామ సేవకుల గురించి ఒక మాట చెప్పండి. హామీలను అమలు చెయ్యమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్య గారూ, గ్రామ సేవకుల ఇష్యూ పైనే ఆల్‌రెడీ మినిష్టరు గారు మీటింగ్ పెడుతున్నారు. ఆ మీటింగ్ అయిన తరువాత ఒకవేళ ఆ మీటింగ్‌లో పరిష్కారం కాకపోతే definitely you can come back to the House and raise the matter. ఇప్పుడు చాలా సంతోషం.

( అంతరాయం )

నర్సింహయ్య గారూ, ఒక్క నిమిషం. ఈ రోజు గంటా, గంటన్నర సేపు ఈ సభ సంతృప్తికరంగా ప్రజా సమస్యల పైన చర్చించడం లేదు అనే అంశము పైన చర్చించుకున్నాము. చాలా సంతోషం. At least all of us have realised that this House has to disucss the public important issues. ఇప్పుడు నేను హౌస్ వివరాలు మాట్లాడుతున్నాను. Narsimhaiah garu, దయచేసి కూర్చోండి.

( అంతరాయం )

నరసింహారెడ్డి గారూ, మీరు ఒక్క నిమిషం కూర్చోండి. I am very happy that everybody has come to a conclusion that this House has to discuss the public important issues. ఏ అంశాన్ని, under different rulesని ఏ విధంగా ఉపయోగించుకోవాలనే అంశముపై మీరంతా కూడా మీటింగ్‌లో మీ అభిప్రాయాలు చెప్పారు. Further adding to it, I will call all the Floor Leaders to my chambers and discuss with them. Other than these, if any other matter is there, it can be raised on the Floor of the house through different rules of procedures.

( అంతరాయం )

అవునండీ, చెబుతున్నాను. ఇప్పుడు రూల్స్ వున్నాయి, ప్రొసీజర్స్ వున్నాయి, but at the same time I don't want this House to be captivated. You are all captivating this House. దాని కొరకు మీరు సూచనలు ఇవ్వండి. I will definitely take-up them for discussion.

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : హామీల గురించి ఒక మాట చెప్పండి.

MR. SPEAKER ; Revenue Minister will have a meeting ఇప్పుడు గ్రామ సేవకుల పైన. నర్సింహయ్య గారూ, ఇంతసేపు మాట్లాడుకున్నాం కదా. అవునండీ, మినిష్టరు గారు చెప్పారు. నేను ఛైర్ నుండి చెబుతున్నాను. నర్సింహయ్య గారూ, దయచేసి మీరు వినండి. గ్రామ సేవకుల అంశం గురించి మినిష్టరు గారు సంస్థ వారితో సమావేశం అవుతున్నారు. దానిలో you can discuss. There are two Short Notice Questions before me, let me please take-up.

( అంతరాయం )

నర్సింహయ్య గారూ, ఇప్పుడు నేను ఛైర్ నుండి చెప్పాను కదా, మినిష్టరు గారు చెప్పారు. ఇదే మాట నేను చెప్పాను. దయచేసి మీరు అర్థం చేసుకోవాలి.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్ ఆలోచించండి, గ్రామ సేవకుల గురించి.

శ్రీ వై.యస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, మీరు అనుమతిస్తే నర్సింహారెడ్డి గారు రెయిజ్ చేసిన విషయం ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ గురించి. ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్‌లో 75 శాతం .......

( అంతరాయం )

అధ్యక్షా, రన్నింగ్ కామెంటరీని ఆపించే ఏర్పాటు చేయండి.

MR. SPEAKER : From all the sides running commentary is taking place. వరల్డ్ కప్ వస్తుంది, మీరు ప్రాక్టీస్ చేయాలనుకుంటే చేయండి గాని బయట చేయండి.

శ్రీ వై.యస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, బోర్డుకు వున్న రెగ్యులేషన్స్ ప్రకారం మొదటి సంవత్సరం గాని, రెండవ సంవత్సరం గాని ఇంటర్మీడియట్ కోర్సులో 75 శాతం అటెండెన్స్ వుండాలి. కాని ప్రత్యేకమైన పరిస్థితులలో ఒక పదిహేను శాతం అటెండెన్స్ తక్కువగా వున్నా కూడా కండోన్డ్ చేయడానికి వ్యాలిడ్ రీజన్స్ వుంటే ఇంటర్మీడియట్ బోర్డుకు అధికారం వుంది. కాబట్టి 60 శాతానికి తక్కువగా అటెండెన్స్ వున్న అభ్యర్థులు పరీక్షకు కూర్చోడానికి అవకాశం లేదు. కాని ప్రయివేటు కాండిడేట్స్‌కు అంటే కాలేజీలకు పోకుండానే ప్రయివేటుగా చదువుకొని పరీక్ష రాయడానకి అవకాశం వుంది. ఆ ప్రొసీజర్ ప్రకారం ఐదువందల రూపాయల ఫీజు కట్టి ఒకవేళ అటెండెన్స్ తక్కువగా వున్నా కూడా, ఇది సైన్స్‌కు వర్తించదు, ఆర్ట్స్‌కు మటుకు వర్తిస్తుంది. ఈ ఆర్ట్స్ సబ్జెక్ట్‌లో 60 శాతం కంటే తక్కువగా వున్నా కూడా ప్రయివేటు కాండిడేట్స్ ఐదువందల రూపాయల ఫీజు కట్టి ప్రయివేటుగా పరీక్ష రాయడానికి వెసులుబాటును బోర్డు కల్పించింది. కాని ఎవరికైతే 60 శాతం కంటే తక్కువ అటెండెన్స్ వుంటుందో వారికి కూడా ఇబ్బంది లేకుండా వుండేటట్లు ఈ మార్చి నెల అవుతూనే, ఏప్రిల్,

మే నెలల్లో ప్రత్యేకమైన కోచింగ్ క్లాసెస్ పెట్టి, స్పెషల్ క్లాసులు పెట్టి, ఆ నెంబర్ ఆఫ్ డేస్ చదువు మరలా వారికి చెప్పే కార్యక్రమాన్ని పూర్తి చేయించి మే నెల చివరిలో గాని, జూన్ నెలలో గాని ప్రత్యేకమైన పరీక్షలను వారికి నిర్వహించి, ఈ పరీక్షలలో ఏ విధంగా మార్కులు వస్తే వారికి ఇస్తారో అదే విధమైన పద్ధతులలో అంటే వారిని ప్రయివేటు క్యాండిడేట్స్‌గా గుర్తించారు కాని ప్రయివేటు క్యాండిడేట్స్ అని ఎక్కడా మెన్షన్ చేసేది వుండదు. సప్లిమెంటరీ ఎగ్జామ్స్ అని కూడా మెన్షన్ వుండదు. ప్రయివేట్ క్యాండిడేట్ అనే సమస్య లేకుండా, సప్లిమెంటరీ ఎగ్జామినేషన్ లేకుండా ఆర్ట్స్ గాని, సైన్స్ గాని ఎవరికైనా కూడా ఏప్రిల్, మే నెలల్లో ప్రత్యేకమైన క్లాసులు నిర్వహించి, మే నెల చివరిలో గాని, జూన్ నెలలో గాని మరలా పరీక్షలు పెట్టి ఏ విధమైన తేడా లేని విధంగా సర్టిఫికేట్స్‌లో గాని, మార్క్స్ షీట్‌లో గాని ఏ విధమైన తేడా లేని విధంగా వారికి మార్కులను అలాట్ చేసే కార్యక్రమం జరుగుతుంది. వారికి ఒక సంవత్సరం వృథా పోవడానికి అవకాశమే అక్కడ రాదు. మామూలుగా మార్చిలో ఇప్పుడు పరీక్ష రాసిన వారికి కూడా సెకండ్ ఇయర్‌లో అయితే మొత్తం పరీక్ష అయినా మరలా జూన్‌లో తీసుకోవచ్చు. లేదా ఫస్ట్ ఇయర్‌లో కొన్ని సబ్జెక్ట్స్ బాగా వ్రాయలేదనుకుంటే మరలా ప్రత్యేకంగా అటువంటి పరీక్ష కూడా రాయవచ్చు. అప్పుడు మరలా పరీక్ష రాసినప్పుడు ఏ పరీక్షలో ఎక్కువ మార్కులు వస్తే, ఎక్కువ మార్కులు వచ్చే మటుకే మార్కుల లిస్ట్ వచ్చేటట్లు వెసులుబాటు వుంది. కాబట్టి అధ్యక్షా మేము చూస్తుంది, ప్రభుత్వం చూస్తుందల్లా విద్యార్థులకు ఇబ్బంది కలుగదు కాని అదే సమయంలో వారికి నెంబర్ ఆఫ్ డేస్ తక్కువగా వున్నప్పుడు, ఆ నెంబర్ ఆఫ్ డేస్‌కి సెలవులలో వెసులుబాటు కల్పించి, సెలవులలో ప్రత్యేకమైన బోధనా తరగతులు నిర్వహించి, వారికి మరలా పరీక్షలు పెట్టే ఏర్పాట్లు చేసి, విద్యా సంవత్సరము నష్టం కాకుండా వుండే విధంగా ఏర్పాటు చేస్తున్నాము. వారికి ఏ విధమైన ఇబ్బంది వుండదు. విద్యార్థులందరూ కూడా దీనిని ఒప్పుకున్నారు. పోయిన సంవత్సరము కూడా ఇది బాగా పద్ధతిగా జరిగింది. పోయిన సంవత్సరము జరిగిన తరువాత విద్యార్థులందరూ బాగా అలవాటు పడ్డారు కాబట్టి పోయిన సంవత్సరము కంటే విద్యార్థుల ఫర్‌ఫార్మెన్స్ బెటర్‌గా వుంది. రిజల్ట్స్ కూడా బాగా వస్తున్నాయి. దయచేసి అర్థం చేసుకోమని సభ్యులను కోరుతున్నాను.

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : గ్రామ సేవకుల గురించి ముఖ్యమంత్రి గారు ఒక మాట చెప్పమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : గ్రామ సేవకుల గురించి ఆల్‌రెడీ చెప్పారు కదా.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఇంతకు మునుపే నా మీద 5,6 సార్లు కామెంట్ చేశారు. ఒక ముఖ్యమంత్రి హోదాలో మాట్లాడితే ఎవరికీ అబ్జెక్షన్ వుండదు. ఆయనకు ఆ అధికారం వుంది. సభా నాయకుడిగా ఆయనను గౌరవించవలసిన బాధ్యత మాకు వుంది. అది ప్రజాస్వామ్యం గొప్పదనం. అయితే, ఒక ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి ఎనిమిది సంవత్సరాల, ఎనిమిది నెలల, పదమూడు రోజులు పరిపాలించాడని పదే, పదే చెబుతూ, వెకిలి చేస్తూ, ముఖ్యమంత్రి హుందాతనానికి తగినట్లు కాకుండా వెకిలి చేస్తూ ఆయన మాట్లాడితే, వాళ్ల పక్షం వాళ్లు చప్పట్లు కొట్టడం, ఆయన ఆనందపడడం.

ఉ.10.40

అధ్యక్షా, ఆయన ఇంకొకటి చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారు ఇప్పుడు మాట్లాడారు. మీరు ఆయనకు పూర్తిగా మైక్ ఇచ్చారు. మీరు మైక్ ఇచ్చినప్పుడు ఆయన నన్ను కామెంట్ చేసారు. నేను గమ్మున కూర్చున్నాను. నేను మాట్లాడేటప్పుడు రికార్డ్‌కి వెళ్లనివ్వండి, మీరు మధ్యలో ఇంటర్‌ఫియర్ కావొద్దని నేను రిక్వెస్ట్ చేసాను. దాని పైన ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ మీ ఇష్టప్రకారం మీరు మాట్లాడవచ్చు, మీకు హక్కు ఉంది, సభానాయకుడిగా, హుందాగా ఈ హౌస్ నడుపుకోవలసిన అవసరం ఉందని అన్నారు. ఆయన కొత్తగా ముఖ్యమంత్రిగా రాలేదు. ఇది 12వ శాసనసభ. 12 సార్లు శాసనసభకు వచ్చారు. ఎంతో మంది ముఖ్యమంత్రులు ఇక్కడికి వచ్చారు, శాసనసభాపతులు వచ్చారు. ఇన్ని సంవత్సరాల శాసనసభ ఎట్లా ఉంది, ఈ మూడు సంవత్సరాలు ఏ విధంగా జరిగిందనేది ఒకసారి చూడాలి. అంతకు ముందు మూడు సంవత్సరాలలో ఎన్ని 304లు వచ్చాయి, ఎన్ని కాల్ అటెన్షన్స్ వచ్చాయి, ఎన్ని అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చాయి, ప్రభుత్వ డిమాండ్స్ ఏ విధంగా జరిగాయో చూడవలసిన అవసరం ఉంది. అప్పుడు ప్రభుత్వం ఎంత బాధ్యతగా ప్రవర్తించిది, ఈ రోజు ప్రభుత్వం ఎంత బాధ్యతరాహిత్యంగా ప్రవర్తిస్తుందో ఆలోచించవలసిన అవసరం ఉంది. అధ్యక్షా, ఈరోజు గాని రేపు గాని కూర్చుందాము. ఒక రోజంతా డిబేట్ చేద్దాము. ఈ మూడేళ్లలో మీరేవిధంగా హౌస్ నడిపించారు? Any 3 years తీసుకోండి. గడచిన 12 శాసనసభలో ఏ మూడేళ్లైనా తీసుకోండి. ఏ ముఖ్యమంత్రి ఎంత హుందాగా ప్రవర్తించారో ఆయన ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో చూడండి. మేము కోరేది ఏమిటంటే, శాసనసభ స్పీకర్‌ను నియంత మాదిరిగా డిక్టేట్ చెయ్యవద్దని అంటున్నాము. మీరు కూడా చెప్పండి. ప్రజాస్వామ్య విలువలతో హౌస్ రన్ చేస్తామని చెప్పాము. దానికి పదే పదే కామెంట్ చెయ్యడం కరెక్ట్ కాదు. మేము ఇంకొక మాట చెప్పాము. ఆయన ఏమంటాడంటే, అవసరమైతే నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టుకోమని చెబుతున్నారు. ఆ పరిస్థితి తెమ్మని ఆయన అంటున్నారు. మా ఉద్దేశ్యం అది కాదు. శాసనసభ స్పీకర్ పైన నమ్మకం ఉంటేనే హౌస్ జరుగుతుంది. ప్రతి పక్షం, ప్రధాన పక్షం అందరూ ముఖ్యం. ఆ విధంగా రన్ చెయ్యమని అన్నాము. ప్రజాస్వామ్య విలువలతో ముందుకు పొమ్మన్నాము. ఒక క్వశ్చన్‌కి సమాధానం చెప్పమని వెలకమ్ చేస్తున్నాము. అది అవసరం కూడా. అదే మాదిరిగా నోముల నర్సింహయ్య గారు ఇంకొకటి అడిగారు. దాని పైన స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. అదే విధంగా ఇంకొక మాట అన్నారు. పి.పిల విషయంలో నేను ఇక్కడ చెప్పలేకపోయానని అన్నారు. అసెంబ్లీ ఇక్కడ ఉంది, సెక్రటేరియేట్ పక్కనే ఉంది. అయిదు నిమిషాలలో వస్తారు. ఆ క్వశ్చన్ వచ్చినప్పుడు సెక్రటరీని రమ్మనవచ్చు. వచ్చిన తరువాత ఇదే హౌస్‌లో సమాధానం చెప్పమనండి. బయట ఎందుకు చెప్పారని మేము అడిగాము. వారికి ఇష్టమైతే సమాధానం చెబుతారు, ఇష్టం లేకపోతే బురదజల్లే కార్యక్రమం చేస్తారు. దయచేసి ఇలాంటి కార్యక్రమాన్ని మానుకోవాలని కోరుకుంటున్నాను. హుందాగా హౌస్‌ను నడిపిద్దాము. అవసరమైతే ఒక రోజంతా చర్చిద్దాము. ఇప్పటికే చాలా సమయం అయ్యింది. మీరు క్వశ్చన్ అవర్ తీసుకోండి మనందరం ప్రొసీడ్ అవుదాము.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, నర్సింహయ్య గారు ఒక విషయం గురించి ప్రస్తావించారు. ఇది నిన్నటి సమస్య. టి.ఆర్.ఎస్ వాళ్లు రెయిజ్ చేసారు. నేను అధికారులను పిలిచి నిన్న సాయంత్రం

మాట్లాడాను. ఏ విధంగా ఏ ఒక్కరికి ఇబ్బంది లేదనే విషయాన్ని హౌస్‌లో చెప్పగలిగాను. నర్సింహయ్య గారు రెయిజ్ చేసిన ఇష్యూ పై రెవెన్యూ మినిస్టర్ గారి ఆధ్వర్యంలో మీటింగ్ జరుగుతుంది. ఏదైనా సమస్య ఉంటే ఎవరో ఒకరు తప్పకుండా నా దృష్టికి తీసుకురండి. ఇవ్వాళే మీటింగ్ పెట్టండి ప్రసాద్ గారు. అధికారులను పిలిపిస్తారు, మీటింగ్ పెట్టుకోండి. తప్పకుండా to the best extent possible he will try and sort it out. ఇవాళే మీటింగ్ పెడతారు. మీటింగ్ అయిన తరువాత సమస్య పరిష్కారం అయితే సరేసరే లేకపోతే నా దృష్టికి తీసుకురండి. What else you want?

అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, నేను 8 సంవత్సరాల 8 మాసాల 13 రోజులని మాటి మాటికి ఎగతాళి చేస్తున్నానని అంటున్నారు. ఎగతాళి చెయ్యవలసిన అవసరం మాకు లేదు. వారంతట వారు ఇదే హౌస్‌లో అన్నారు. మామూలుగా 8 సంవత్సరాల 8 మాసాల ఎవరైనా పని చేసి ఉంటే దాదాపు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నానని ఎవరైనా చెప్పుకుంటారు. అది మామూలుగా జరిగే పద్ధతి. కాని ఆయనంతట ఆయన ఈ హౌస్‌లో తొమ్మిదిన్నర సంవత్సరాలు, తొమ్మిదిన్నర సవంత్సరాలని అదే పనిగా రెండు, మూడు సార్లు మాట్లాటారు. కావాలంటే రికార్డ్ కూడా చూపిస్తాను. సభను తప్పుదోవ పట్టిస్తున్నారనే విషయాన్ని చెప్పడానికి అప్పుడప్పుడూ వాడుతుంటాను తప్ప మరొకటి కాదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

బలరాం ఒక్క నిమిషం కూర్చో. సుబ్బారాయుడు గారూ అరిచే పద్దతి అదా? తప్పు అది. అరవాలన్నా ఒక పద్ధతి ఉంది. కూర్చో, కూర్చోమ్మా!

అధ్యక్షా, ఒకే అబద్ధాన్ని ఎక్కువసార్లు చెప్పి అది నిజమని నమ్మించే ప్రయత్నాన్ని గోబల్స్ ప్రచారం అంటారు. కొంతమందికి అది అలవాటైపోయింది. తొమ్మిదిన్నర సంవత్సరం, తొమ్మిదిన్నర సంవత్సరం అని ఈ హౌస్‌లో రెండు, మూడు సార్లు చెబితే తొమ్మిదిన్నర సంవత్సరం కాదు అని చెప్పడానికి నాకు వీలున్నప్పుడల్లా ఎనిమిది సంవత్సరాల ఎనిమిది మాసాల పదమూడు రోజులంటున్నాను తప్ప మరొకటి కాదు. ఆయన గారు ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాలుగున్నర సంవత్సరాలు మేము ప్రతిపక్షంలో ఉన్నాను. It is a fact that we used to bring many a issue to the notice of the then Government through the Hon'ble Speaker. ....... మేము చాలా ఇష్యూస్ తీసుకొచ్చే వాళ్లం. 304లు, 74లు, షార్ట్ నోటీస్ క్వశ్చన్స్, రెగ్యులర్ క్వశ్చన్స్‌కి చాలా జవాబులు వచ్చేవి. ప్రతిరోజు ఒకటో, రెండో ఇంపార్టెంట్ ఇష్యూస్ మీద ప్రజలందరికీ తెలిసేటట్లు మాట్లాడేవాళ్లం. It is a technique అధ్యక్షా. వాళ్లకు తెలియకపోతే నా దగ్గర ట్యూషన్‌కి రమ్మనండి, నేను ట్యూషన్ చెబుతాను. ప్రతిపక్షంలో 5 సంవత్సరాలున్నా చాలా ఇష్యూస్ ఏ విధంగా తీసుకొచ్చామో అయిదారు మంది సభ్యులను రమ్మనండి, నేను ట్యూషన్ చెబుతాను. నాకు ఏ అభ్యంతరం లేదు. I will spend some time. నంబర్ అఫ్ ఇష్యూస్ తీసుకొచ్చే పద్ధతి ఏమిటో నేను చెబుతాను. ఇష్యూస్ ఎక్కువగా తీసుకొచ్చే కార్యక్రమం చెయ్యవలసింది ప్రతిపక్షం. ఏదైనా ఇష్యూ వచ్చినప్పుడు ప్రభుత్వం జవాబు చెప్పాలి. ప్రభుత్వం మొండిగా జవాబిస్తుందా, ప్రభుత్వం స్పందిస్తుందా లేదా, క్వశ్చన్‌ని యాప్ట్‌గా జవాబిస్తుందా లేదా అని తేల్చవలసింది ప్రజలు. ఈ విధంగా అనుకుంటే ఎన్ని ఇష్యూస్ అయినా రావచ్చు.

చాడా వెంకట్‌రెడ్డి గారు ఇందాక ఒక మాట అన్నారు. ఒక్క క్వశ్చన్‌కి సగటున వచ్చేది ఆరు నిమిషాలే. మరీ ఇంపార్టెంట్ అనుకున్నప్పుడు పది నిమిషాలు, ఆ విధంగా చెయ్యండి. పది నిమిషాల కంటే ఎక్కువ అయినప్పుడు గిలిటన్ మాదిరి కొట్టేసెయ్యండి. అందరూ కోఆపరేట్ చేస్తే మాకు ఏ విధమైన అభ్యంతరం

లేదు. నంబర్ ఆఫ్ ఇష్యూస్ ఎక్కువగా తెచ్చుకోగలిగే న్యాక్, టెక్నిక్ గాని ప్రతిపక్షం వాడుకుంటే ప్రభుత్వం ఎన్ని ఇష్యూస్‌కైనా జవాబు చెబుతుంది. మళ్లీ ఒక సారి చెబుతాను. అజెండా ప్రకారం వస్తే మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు.

MR. SPEAKER: We will sort it out. Yes, we have two Short Notice Questions. . Kindly listen to me. I will convene a meeting with all the Floor Leaders. ఇప్పుడు ఫైనల్‌గా చర్చించాము. దీంట్లో టైం is the main factor. ప్రతి అంశానికి ఎంత టైం ఉంటుందో I will indicate to all the Members and accordingly, the House has to function for which I expect cooperation from all of you. Now, no more debate over this issue.

(Interruptions)

At some stage we have to put an end to the impasse. Kindly cooperate with the Chair.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, మాకు మైక్ ఇవ్వండి. ఆయన ఏం మాట్లాడుతున్నారు? మేము ట్యూషన్ చెప్పిం చుకోవాలా? ఆ స్థితిలో మేము లేము..........

(ఇంటరప్షన్స్)

ఉ.10-50

మిస్టర్ స్పీకర్: మినిస్టర్‌గారూ ఒక్క నిమిషం ఆగండి. Devender Gowd garu, you cannot dictate the Chair. గంటన్నర సేపు చర్చ జరిగిన తరువాత ఇటువైపు, అటువైపునుంచి సూచనలు వచ్చాయి. Please sit down......

(తెలుగుదేశం సభ్యులు సీట్లనుంచి లేచి అంతరాయం కల్గించారు)

రెండు వైపుల నుంచి సూచనలు వచ్చాయి, విమర్శలు వచ్చాయి. I will call for the Floor Leaders Meeting. That is enough.

(అంతరాయం)

Now, let us take up Short Notice Questions. ఇటువైపు నుంచి, అటువైపు నుంచి గానీ మీరు మాట్లాడేటప్పుడు కొన్ని సూచనలు, విమర్శలు చేశారు. It is OK. But, ultimately, the mood of the entire House is that the House should function in an orderly manner. The House should take up a lot of issued. The House should discuss issues and the issues have to be taken up as per rules and regulations. మీవైపుగానీ, అటువైపుగానీ కొన్ని సూచనలు చేశారు. Now , let us go by Agenda.

(అంతరాయం)

Now short notice questions. Please sit down. Let us not complicate the matter further. ఇప్పుడు మనమంతా ఒక అవగాహనకు వచ్చి సభను సాఫీగా నడవడానికి ఒక నిర్ణయానికి వచ్చాం . మీరు దానిలో కొన్ని సూచనలు, విమర్శలు చేశారు. Now I will call a meeting with all of you and sort out.

Please cooperate. I am very clear. రెండువైపుల వారు దయచేసి అర్థం చేసుకోండి. What is this? ఇప్పుడు గంటన్నర సమయంపాటు చర్చించినది ఏమిటి. House should be in order. There must have been remarks from the Chief Minister's side and also from Leader of Opposition.

(అంతరాయం)

మీరు మాట్లాడే సమయంలో మీరు కొన్ని సూచనలు చేశారు, విమర్శలు చేశారు. Let us leave it here. Let us stop it. Kindly understand. ఈ విషయాలపైన మీటింగ్ పెడతాను. I will call all the Floor Leaders. That is enough. This is not good. ఇప్పుడు మనం అజెండాను టేకప్ చేద్దాం . The spirit of the entire discussion should be that the house should be in orderly manner and......

(తెలుగుదేశం సభ్యులు శ్రీ టి.దేవేందర్ గౌడ్ నుంచి అంతరాయం)

అటువైపునుంచి గానీ, మీ వైపునుంచి గానీ కొన్ని విమర్శలు వస్తుంటాయి. We have to leave them. మీరు కూర్చోండి. మీ వాదన గానీ, వారి వాదన గానీ OK. Now, we have to discuss public issues. I will find a way out. I will call you. You have taken enough time. Kindly go back. The matter has to end somewhere కదా. Every Member is a Senior Member. మీ అందరకీ కూడా పూర్తి ఐడియా ఉంది. Kindly understand. We have to draw a line somewhere. We have to discuss public issues. Now that is enough. We will leave it here. Please, we will take up other matter. Please go back to your seats. ఇప్పుడు సమయం పదకొండు గంటలు అవుతుంది.

చంద్రబాబు నాయుడుగారూ, మీరు గానీ, ముఖ్యమంత్రిగారు గానీ మీరు వారిని విమర్శించారు, వారు మిమ్మల్ని విమర్శించారు. ఇస్యూస్ అయిపోయాయి. Now we have to leave it at some point. మీరొక మాట, వారొక మాట అన్నారు. Kindly cooperate. ఇప్పుడు ప్రధానమైన సమస్య ఏమిటంటే we have to run the House. For that I will give you further time. అన్ని పార్టీల సభానాయకులతో మాట్లాడతాను. That is enough.

(అంతరాయం)

(తెలుగుదేశం సభ్యులు నిరసన తెలపడానికి అనుమతించమని స్పీకర్‌ను కోరారు)

మిస్టర్ స్పీకర్ః దీనిలో నిరసన ఏముంది? సూచనల మీద నిరసన ఏమి ఉంటుంది? మీరు దయచేసి ఒకటి గమనించాలి. ప్రతిదానికి ఒక పద్ధతి ఉండాలి. ఈ చర్చ ఎందుకు అనుమతించానంటే this is a matter that pertains to the Chair. The matter which relates to the Chair cannot be questioned and cannot be discussed. But I have allowed it. ఎందుకు అలో చేశానంటే so that the spirit. ఈ రూల్స్‌లో క్యాప్టివ్ కావద్దని నేను మొదటనే చెప్పాను . చర్చలద్వారా హౌస్ క్యాప్టివ్ అయి ఆదర్శంగా ఉండాలని అనుమతించాను. Because, this is a matter directly to the Chair. ఆ ఉద్దేశంతోనే నేను మీ మీ అభిప్రాయాలు చెప్పమని కోరారు. మీరు మీ అభిప్రాయాలు చెప్పారు. Further to this I will call once again. In the Floor Leaders meeting, any suggestion to further improve the functioning of the house is always welcome. I will take up. We will leave it now. The matter relates to the running of the House. We will leave it.

(స్పీకర్‌గారు అనుమతించనందుకు నిరసనగా తెలుగుదేశం సభ్యులు "సభను మీరే నడుపుకోండి' అంటూ సభ నుంచి బయటికి వెళ్లిపోయారు)

This is not proper, this is not good. The Minister for Home.

MR.SPEAKER: All the questions except postponed questions are deemed to have been answered.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము-1)

MR. SPEAKER: All the papers are deemed to have been placed on the Table of the House.

## సభాసమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Annual Accounts of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2004-2005, as required under Section 33(4) of Road Transport Corporation Act, 1951.

2. A copy of the Notification issued in G.O.Ms.No. 208 Revenue (ASSN-POT) Department, dated 22nd February, 2007, as required under Section 9(2) of Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Rules, 2007.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

### గుంటూరు పట్టణ ప్రాంతానికి పోలీసు కమీషనరేటు

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 67-ఎ(7519-జడ్ )

శ్రీ ఆర్.వెంకటరమణ(ప్రత్తిపాడు) - గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గుంటూరు పట్టణ ప్రాంతాన్ని పోలీసు కమీషనరేటుగా మార్చుచేసే ప్రతిపాదన పెండింగులో వున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఎప్పటిలోగా దీనిని అమలుపరచడమవుతుంది?

**హోం శాఖా మంత్రి (శ్రీ కె.జానారెడ్డి):**

అ) లేదండీ. భారత పోలీసు చట్టం, ఒక మిలియన్ లేదా ఆ పైబడిన జనాభాతో ఉన్న మెట్రోపాలిటన్ ప్రాంతానికి కమీషనరేట్లను ఉద్దేశిస్తున్నందున, దానిని పాటిస్తూ గుంటూరులో పోలీసు కమీషనరేటును ఏర్పాటుచేసే ప్రతిపాదన సాధ్యం కాదని, గుంటూరుకు అట్టి నిర్ణయ ప్రమాణాల అర్హత లేదని ప్రభుత్వం అభిప్రాయపడింది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ 11.00

శ్రీ డి. మాణిక్యవరప్రసాదరావు (తాడికొండ):- గుంటూరు పట్టణం బాగా విస్తరించి పోయింది. పారిశ్రామికంగా గానీ, వ్యవసాయికంగా కూడా అభివృద్ధి చెందుతోంది. అక్కడ నేరాలు ఎక్కువ అయిపోతున్నాయి. విపరీతంగా మైగ్రేట్ జనాభా వచ్చి ఉన్నారు. చాలా ప్రాంతాల నుంచీ ఇతర రాష్ట్రాల నుంచీ బ్రతుకు తెరువు కోసం వస్తున్నారు. ఈ మధ్య కాలంలో నేర ప్రవృత్తి పెరిగిపోయినట్లుగా తెలుస్తోంది. పోలీసు యంత్రాంగం సరిపోవడం లేదు. కాబట్టి గుంటూరుకు కమిషనరేట్ ఇస్తేనే కానీ లా అండ్ ఆర్డర్ పరిస్థితి సరికాదు. హోమ్ మినిస్టర్ గారు విశాల హృదయంతో ఆలోచించి గుంటూరు పట్టణానికి ఆ గుర్తింపు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి:- సి.ఆర్.పి.సి ప్రకారం 10 లక్షల జనాభా ఉంటేనే కమిషనరేట్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. అందుకని 10 లక్షల జనాభా లేని ఏ పటణాన్ని కూడా కమిషనరేట్‌గా చేయడానికి వీలు లేదు. అదీ సమధానం అధ్యక్షా. కానీ గుంటూరులో అదేమాదిరిగా రాజమండ్రిలో, తిరుపతిలో వరంగల్‌లో, కర్నూలులో రోజురోజుకు జనాభా పెరుగుతున్నది. 10 లక్షలు లేనప్పటికీ 5, 6, 7 లక్షలు మించి ఉండి అక్కడ శాంతి భద్రతల సమస్య ఉన్నది అన్నది ప్రభుత్వం గమనించింది. అంకుని వాటికి ప్రత్యామ్నాయంగా అర్బన్ డిస్ట్రిక్ట్స్ ఏర్పాటు చేసి సపరేట్ పోలీస్ ఫోర్స్ సూపరింటెండెంట్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రభుత్వ పరిశీలనలో ఉంది. కానీ ఇప్పుడు Budget constraint ఉన్న మూలాన వెంటనే దానిని నిర్వహించలేదు. కానీ ప్రభుత్వ పరిశీలనలో మాత్రం ఉన్నది. ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు:- అధ్యక్షా, గుంటూరు పట్టణం 1950 లోనే చాలా విస్తృతమైన పట్టణంగా గుర్తించబడింది బ్రిటిష్ హయాములోనే. దయచేసి ఆ పట్టణంలో ఉన్న పోలీసు స్టేషన్ల నెంబర్‌ను పెంచాలి. పోలీస్ స్టేషన్ నెంబరు చాలా తక్కువగా ఉంది. దానిని ఇంక్రీజ్ చేయాలి. అప్‌గ్రేడ్ చేసి కమిషనరేట్ చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే పట్టణంలో జనాభా పెరిగిపోయింది. నేరాలు పెరుగుతున్న విషయం పత్రికలలో చూస్తున్నాము. ఇప్పుడున్న పోలీసు యంత్రాంగం సరిపోవడం లేదు. కాబట్టి హోమ్ మినిస్టర్ గారిని పెద్దమనసుతో అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఏరియా పెరిగిపోయింది.

శ్రీ కె. జానారెడ్డి:- పోలీసు ఫోర్స్‌ను పెంచడానికి, కొన్ని పోలీసు స్టేషన్స్‌ను అప్‌గ్రేడ్ చేయడానికి కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. సాధ్యమైనంత త్వరలో అర్బన్ డిస్ట్రిక్స్‌ను కానీ పోలీసు ఫోర్స్‌ను పెంచడం కానీ, అప్‌గ్రేడ్ చేయడం కానీ ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో పరిశీలించడానికి కృషి చేస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు:- అధ్యక్షా, త్వరలో అంటే ఎప్పుడు? టైమ్ చెప్పండి. త్వరలో చేస్తాము అంటున్నారు. ఆ త్వరలో అనే మాట చాలా వేగ్‌గా ఉంది. అలా వద్దు. దయచే మంత్రి గారు ఫలానా నెలలో చేస్తాము. ఏప్రిల్‌లో చేస్తాము, మే లో చేస్తాము అని ఖచ్చితమైన టైమ్ చెప్పండి. అట్లా వేగ్‌గా చేస్తాము, చూస్తాము అంటే ప్రజలు అపార్థం చేసుకుంటారు. దానికి సరైన ఇంపాక్ట్ రాదు. దానికి ఆన్సర్ కూడా సరిగా లేదు. కనుక ఖచ్చితమైన టైమ్, మంత్ చెప్పాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. జనారెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారితో, ఆర్థిక మంత్రిగారితో ఆ తరువాత మీ జిల్లా మంత్రిగారైన కన్నా లక్ష్మీనారయణ గారితో చర్చించిన తరువాత ఎంత సమయంలో పూర్తి చేస్తాము అనేది తెలియజేస్తాను.

MR. SPEAKER: The signatories of Second Short Notice Question (SNQ. 67-B) are not present in the House. They will have an option to raise afterwards. I will postpone it to a later date.

## జీరో అవర్

శ్రీ జి. దేముడు (చింతపల్లి):- అధ్యక్షా, నిన్న ఇందిరాపార్కు వద్ద భారి ఎత్తున గిరిజనులు వచ్చి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. స్వతంత్రం వచ్చి 60 సంవత్సరాలు నిండినా ఇంకనూ గిరిజనుల సమస్యలు పరిష్కారం కాలేదు అని ఆ ధర్నా యొక్క ముఖ్య సారాంశం. గిరిజనులు రెండు రకాలు. ఏజెన్సీ ఏరియాలో అడవులలో నివసించే గిరిజనులు. మైదాన ప్రాంతాలలో నివిసించే గిరిజనులు. అడవిలో ఉండే వారికి ఒక రకమైన సమస్యలు ఉంటే మైదాన ప్రాంతంలో ఉండే వారికి ఇంకో రకమైన సమస్యలు ఉన్నాయి. స్వతంత్రం వచ్చి 60 సంవత్సరాలైనా రహదారులు లేవు. మంచినీటి సమస్య ఉంది. విద్య, వైద్యం సమస్య ఉంది. గిరిజనులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేవు. పంచాయత్ రాజ్ చట్టాలు గిరిజనుల కోసం కేటాయించారు. ఆ చట్టాలను అమలు పరచలేదు. 107 సెక్షన్ చట్టం అమలుపరచలేదు. ఎస్.సి., ఎస్.టి లను హెరాస్‌మెంట్ చేయకుండా నిరోధ చట్టం ఉంది. దానిని కూడా అమలుపరచడం లేదు. మైదాన ప్రాంతంలో ఉన్న వారికి ఉండడానికి ఇళ్లు లేవు.

**(ఈ దశలో తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు సభలోకి ప్రవేశించారు)**

ఇళ్ల స్థలాలు లేవు. ఆడపిల్లలను అమ్ముకుంటున్నారు. దేవరకొండ ప్రాంతంలో ఆడపిల్లలను అమ్ముకుంటున్నారని ఈ అసెంబ్లీలో కూడా మూవ్ చేయడం జరిగింది. అప్పుడు దానికి కూడా స్పెషల్ ప్యాకేజీ ఇస్తామని హామీ ఇచ్చారు. దానిని కూడా అమలు చేయలేదు. ఇళ్లు లేక, తిండి లేక, భూమి లేక రకరకాల కారణాలతో, ఆకలితో ఆడపిల్లలను అమ్ముకుంటున్నారు. అన్ని సమస్యలు పరిష్కారం చేయాలని తక్షణమే ప్రభుత్వం వారికి ఇళ్లు కేటాయించాలని, భూమిలేని గిరిజనులకు రెండు ఎకరాల భూమిని ఇవ్వాలని, రెండు ఎద్దులను, ఎరువులను, విత్తనాలను ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే కోనేరు రంగారావు గారు ఇచ్చిన సిఫారసులను తక్షణమే ప్రభుత్వం అమలు చేయాలని కోరుతున్నాను. అలాగే నీరు, భూమి, అటవీ సంపదలపై పూర్తి హక్కు గిరిజనులకు కల్పించాలని మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరుతున్నాను. ఎక్కడైతే చెక్‌డ్యామ్స్ కట్టారో అక్కడ భూముల నష్టపోయిన వారికి అందరికీ తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, వేరే చోట వారికి భూములు ఇప్పించాలని కోరుతున్నాను.

అన్ని రకాల బ్యాక్‌లాగ్ పోస్టులను ఎస్.టి లకు కేటాయించిన వాటిని తక్షణమే ఫిలప్ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్:- గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను. తప్పక పరిశీలిస్తాను.

ఉ.11.10

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, తమరి ద్వారా ప్రస్తావిస్తున్నాను, ఇది ఇరిగేషన్ శాఖామాత్యులకు సంబంధించింది. వారు సభలో లేరు, కానీ ప్రభుత్వం తరఫున పెద్దలున్నారు. తమరి ద్వారా మనవిచేసేదేమంటే, ఈ సమస్య పరిష్కారం కావాలని ప్రత్యేకంగా ఏ.ఎం.ఆర్., ప్రాజెక్ట్‌కి సంబంధించింది. 72 చెఱువులు ఎండిపోతున్నాయి. ఈరోజే చూశాము. ఎస్.పి.వై. రెడ్డిగారు బనకచెర్లలో గేట్లు ఎత్తివేశారు. 30 టి.యం.సి., వాడుకున్నారు. ఇప్పటికి 10 టియంసి., రాలేదు. చెఱువులన్నీ దాదాపు నీరు లేకుండా ఉండడం చాలా ఇబ్బందికరం. కనీసం చెఱువులు నింపే కార్యక్రమం గురించి గతంలో శాసనసభలో చెప్పడం జరిగింది. ఒకవైపు నీరు లేదు. పశువులకు నీరు లేదు. వర్షాలు వెనకకు పోయాయి. కొద్ది రోజుల్లో నీరు ఇస్తామన్నారు. పవర్ షార్టేజ్ పర్మిట్ చేయదు. ఇరిగేషన్ మంత్రిగారికి తమరి ద్వారా కోరడం జరిగింది. వారి నుండి స్పందన లేదు. ఏదైనప్పటికీ 72 చెఱువులు నింపడంవల్ల షుమారు మూడు, నాలుగు నియోజకవర్గాలకు మంచినీటి సమస్య పోతుంది. ఇప్పుడు రైతాంగానికి ఉన్న భూగర్భ జలాలు అడుగంటాయి. దానికి సంబంధించి ఇబ్బంది అవుతోంది. ఒకవైపు చెఱువుల్లో మునిగిన వారికి డబ్బులు ఇవ్వనందువల్ల వారు మునిగారు. భూగర్భ జలాలు లేక మరొక వైపు ఏ విధంగా మునిగిపోతున్నారో తెలుస్తోంది. దయచేసి క్లియర్‌కట్‌గా తీర్మానం చేయమనండి. ఏదైనా చేసి 72 చెఱువులలోనూ నీరు నింపవలసిందిగా కోరుతున్నాను. అలా అయితే ప్రయోజనం జరుగుతుంది. మాటలతోకాదు. దయచేసి వారు మా రెస్క్యూకి రావాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః నోముల నర్సింహయ్యగారు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తప్పకుండా తెలియచేస్తాను.

శ్రీమతి యం. పద్మా దేవేందర్ రెడ్డి (రామాయంపేట)ః ఇది తెలంగాణాకి ఆంధ్ర ప్రాంతానికి వ్యత్యాసం ఏ విధంగా ఉందో చెప్పేఅంశం. హైయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌కి సంబంధించింది. మన రాష్ట్రంలో 180 ఎయిడెడ్ కాలేజీలు ఉన్నాయి. అందులో 23 మాత్రమే తెలంగాణా ప్రాంతంలోని 9 జిల్లాలలో ఉన్నాయి. మిగిలనవంతా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో ఉన్నాయి. ఇది వ్యత్యాసంగా ఉంది. ఇందులో నిజంగా చూసినట్లయితే, ఒక్క గుంటూరు జిల్లాలోనే 32 ఎయిడెడ్ కళాశాలలు ఉన్నాయి. కృష్ణా జిల్లాలో 26 ఎయిడెడ్ కళాశాలలు ఉన్నాయి. మొత్తం తెలంగాణాలో 9 జిల్లాల్లో కలిపి ఉన్నవి, గుంటూరు జిల్లాలో ఉన్నాయి, అంటే ఒక్క జిల్లాలో ఉన్నవి మా తెలంగాణా 9 జిల్లాలోనివి ఒక్కటే. ఈ విధంగా పరిస్థితి ఉంది. దీనికి సంబంధించి యాన్యువల్ గ్రాంట్ చూసినట్లయితే 180 కాలేజీలకుగాను రు.244 కోట్లు, దీనికి సంబంధించి తెలంగాణా 23 జిల్లాలకు చూస్తే రు.16 కోట్లు. ఈవిధంగా యాన్యువల్ గ్రాంట్ ఉంది. ఇంత వ్యత్యాసం చూపుతున్న తెలంగాణాకి పెద్ద పీట వేస్తున్నామని అంటున్నారు. ఇక మహిళా కళాశాల విషయానికి వస్తే, తెలంగాణాలోని 23 ఎయిడెడ్ కళాశాలల్లో ఒక్కటి మాత్రమే మహిళా కళాశాల ఉంది, అది కూడా తమ సొంత జిల్లా నిజామాబాద్‌లో కంఠేశ్వర మహిళా కళాశాల ఉంది. ఈ మధ్య కాలంలో ఒక సంవత్సరం క్రిందట 27.3.2006లో ఉత్తర్వు నెంః35 తీసుకువచ్చారు. దాని ప్రకారంగా ఆ కళాశాలలో లెక్చరర్లు, స్టాఫ్‌ని నియమించకూడదని బ్యాన్ చేశారు. ఒక వైపు మహిళా అక్షరాస్యతను పెంచాలంటున్నారు. దానికి సంబంధించి చూస్తే, 23 కళాశాలలకుగాను ఒక్కటే మహిళా కళాశాలను ఇచ్చారు. అయితే ఈ బ్యాన్

వర్తించకుండా చేయాలని , ఉత్తర్వును లిఫ్ట్ చేయాలని కోరుతున్నాను. ఎయిడెడ్ కళాశాలలు తెలంగాణాలో పెంచే ఆలోచన చేయాలని కోరుతూ, తెలంగాణాను సమానంగా చూడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః మహిళా సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను. హైయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రిగారికి తప్పకుండా తెలియచేయడం జరుగుతుంది.

جناب سیّد احمد پاشاہ قادری۔ اسپیکر صاحب میں آپ کے ذریعہ حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ کل سے شہر حیدرآباد کے علاوہ ساری ریاست میں انٹر میڈیٹ شروع ہوچکے ہیں اور دیگر امتحانات شروع ہونے والے ہیں۔ مسلم طالبات جو انٹر میڈیٹ کے امتحانات دینے کے لئے برقعہ پہن کر آرہی ہیں اُن پر پابندی لگانے کی کوشش کی جارہی ہے۔ ہمارا مطالبہ ہمیشہ سے یہی رہا اور حکومت کو اس تعلق سے ہر سال توجہہ دلانا پڑتا ہیکہ مسلم طالبات کو برقعہ کے ساتھ امتحانات میں شرکت کی اجازت دی جائے۔سابق میں بھی برقعہ پوش مسلم طالبات کا امتحانات میں شریک ہونے پر اعتراض کئے جانے پر یہ احکامات جاری کئے گئے تھے کہ طالبات کو برقعہ اتار کر امتحانات میں شرکت کرنے کیلئے مجبور نہ کیا جائے۔ ہمیں اطلاع ملی ہیکہ سینٹ جارج کالج میں مسلم طالبات کو برقعہ اُتارنے کیلئے مجبور کیا جارہا ہے۔ اسلام میں پردے کی بڑی اہمیت ہے اور خواتین کے لئے پردہ لازمی ہے۔ اس کے لئے ایک ایسا آرڈر جاری کریں جو ہمیشہ برقرار رہیکہ جو مسلم طالبات پردہ میں امتحانات دینے کیلئے آتی ہیں اُنہیں بے پردہ ہونے کیلئے مجبور نہ کیا جائے۔ یہ احکامات ہر سال دینے کے بجائے مستقل طور پر جاری کئے جائیں کہ برقعہ پہن کر مسلم طالبات امتحانات میں بلااعتراض شرکت کرسکتی ہیں ۔ ہمیں اطلاعات موصول ہورہی ہیں کہ اضلاع نظام آباد، کرنول، کڑپہ اور ریاست کے دیگر اضلاع میں بھی برقعہ میں امتحانات میں شرکت کرنے والی طالبات کو برقعہ اُتارنے پر مجبور کیا جارہا ہے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ برقعہ کے تعلق سے مستقل احکامات جاری کئے جائیں کہ تاکہ مسلم طالبات بلاجھجک امتحانات میں شریک ہوسکیں۔

جناب محمد علی شبیر۔ معزز رکن جناب سیّد احمد پاشاہ قادری صاحب نے جو کہا ہے میں اُس کو نوٹ کرلیا ہوں اور متعلقہ وزیر تک یہ بات کو پہونچادوں گا۔

---

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుః కృష్ణా, ఖమ్మం జిల్లాలో నాగార్జునసాగర్ ఆయకట్టుపేరుతో ఈ రోజు జోన్ 2,3 ప్రాంతాల్లో నీరు లేక ఎండిపోతున్నాయి. శ్రీశైలం రిజర్వాయరులో 857 అడుగులు, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌లో 530 అడుగుల వరకూ నీరు ఉంది. ప్రభుత్వ అసమర్థత నిర్వహణ వల్ల నీరు లేక పోవడం వల్ల కృష్ణా జిల్లాలో దాదాపు 3 లక్షల ఎకరాల మిర్చి, వరి, వేరుశనగకు నష్టం వాటిల్లింది. వేరుశనగ పంటకు నీరు చల్లి పంటను పీకుతున్నారు. మైలవరం, తిరువూరు, నందిగామా, నూజివీడులలో మూడు లక్షల ఎకరాల పంట ఎండిపోయింది. క్రిందటి సెషన్‌లో జీరో అవర్‌లో ఈ విషయాన్ని నేను ప్రస్తావించాను. పరిశీలిస్తామనిచెప్పి,

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్‌ని గుంటూరుజిల్లాకు పంపించారు. ధూళిపాళ నరేంద్రగారు, నేనూ చీఫ్ ఇంజనీర్‌గారికి పొలాలు చూపించాము. వారం రోజుల్లో నీరు ఇస్తామన్నారు. ఇప్పటివరకూ నీరు ఇవ్వలేదు. ప్రతి ఎకరానికి రు.10,000 నుండి రు.40,000 వరకూ పెట్టుబడి పెట్టిన వారికి ఈనాడు ఆ పంటలన్నీ ఎండిపోయాయి. రైతులు కంట నీరు పెడుతున్నారు. గత నెల రోజుల క్రింద కృష్ణా జిల్లాలో పెద్ద ఎత్తున సమాచారం వస్తున్నా కూడా, ఒక మంత్రిగానీ, ఒక్క ఎం.ఎల్.ఏకానీ ఎవరూ మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నారు. ఈ రోజు రైతుల కన్నీళ్లు తుడవాలంటే, మంత్రిగారు కాలువ వద్దకు వస్తారా, ప్రిన్సిపల్ సెక్రటరి ఇరిగేషన్ వస్తారా? వెంటనే మంత్రిగారు క్రింది ప్రాంతాలకు నీరు ఇచ్చే విధంగా చేయాలి. డ్యామ్‌లో నీరు లేకుంటే లేదని బాధ పడతాము. డ్యాంలో నీరుంటే పోతిరెడ్డిపాడు వద్ద నంద్యాల ఎం.పి., గత సంవత్సరం గేట్లు ఎత్తి నీరు తీసుకుపోయారు. నిన్న ఒకరు బనకచర్లలో గేట్లు ఎత్తి నీరు తీసుకువెళ్లారు. ఇలా చేస్తూ ఉంటే, క్రింది ప్రాంతాలలో ఉండే మేము డ్యాంలో నీరున్నా ఇబ్బంది పడుతున్నాము. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో నీరు ఉంది. మేము ఏమి పాపం చేశాము? ముఖ్యమంత్రిగారు పులివెందులలో రెండు పంటలు వేసుకుంటున్నారు. మేము బాధ పడడం లేదు. ఈ రోజు క్రింది ప్రాంతాల్లో నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద కృష్ణా జిల్లాలో నీరు లేకుండా ఉంది. గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో డ్యాంలో నీరు లేకున్నా నీరు ఇవ్వడం జరిగింది. డెడ్ స్టోరేజ్‌లో నీరు తక్కువున్నా నీరు ఇచ్చాము. ఈనాడు డ్యాంలో నీరున్నా ప్రభుత్వ అసమర్ధ నిర్వహణ వల్ల మంత్రిగారు పట్టించుకోకపోవడం వల్ల క్రింది ప్రాంతాలలో కష్ణా జిల్లాలో మూడు లక్షల ఎకరాల పంట నష్టపోతోంది. దయచేసి మాకు న్యాయం చేకూర్చాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః నాకున్న సమాచారం మేరకు బాగానే నీరు ఇస్తున్నాము. గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియచేసి తగు చర్య తీసుకుంటాము.

( ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు కొన్ని మిర్చి కంకులను చేతిలో పట్టుకొని చూపిస్తూ పోడియం వద్దకు చేరుకొని ' ఖమ్మం, కృష్ణా జిల్లాలో రైతులను ఆదుకోండి, నాగార్జునసాగర్ జోన్ 2,3లకు నీరు ఇవ్వండి'అనే బ్యానర్లను చూపిస్తూ పోడియం వద్ద బైఠాయించారు )
జీరో అవర్‌లో వారు చెప్పి న విషయం నోట్ చేసుకోవడం జరిగింది. నాలుగు మొక్కలు పీకి చూపించడం పద్ధతి కాదు. కరెక్ట్ కాదు. వారు చెప్పింది నేను నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియచేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ః హౌజ్ ఆర్డర్‌లో ఉండాలని గంట సేపు చర్చించాము. జీరో అవర్‌లోఇలా చేయడం పద్ధతా? ఇలా రావడం ఏమిటి? ఒకవేళ మీరు సీరియస్‌గా ఉంటే, ఈ అంశం మీద చర్చిద్దాము. అనుమతి ఇస్తాను. జీరో అవర్‌లో రైజ్ చేసి నా వద్దకు వచ్చి ఇలా చూపించడం రూల్స్‌కి, సాంప్రదాయానికి, ఇది మంచి పద్ధతి కాదు.

ఉ.11.20

This is a pure drama. What is this non-sense? Is this the way? What is this? ఏమిటండీ ఇది? గంటన్నర సేపు మాట్లాడుకున్నాము. జీరో అవర్ అంటే ఇమ్మిడియేట్‌గా పరిష్కరించవలసిన సమస్య ఏదైనా ఉంటే, దాని గురించి చెప్పాలి. అయితే అన్నీ వివరంగా జీరో అవర్‌లోనే చర్చించాలంటే

పాజిబుల్ కాదు. మీరు నాకు ఒక నోటీసు ఇవ్వండి. అందులో మీరు ఏమి చెప్పాలో చెప్పండి. ఈ ఇష్యూ అతి ముఖ్యమైనది అనుకుంటే మీరు నోటీసు ఇవ్వండి. దానిని దేని కింద టేకప్ చేయాలో నిర్ణయం తీసుకుంటాను. జీరో అవర్‌లో, issues cannot be taken up. మీ అందరికీ రూల్ పొజిషన్ గురించి తెలుసు. మీరు లేవనెత్తిన ఇష్యూ సీరియస్ ఇష్యూ అనుకుంటే, మీరు నాకు నోటీసు ఇవ్వండి under a different rule. But this is not proper. This is not good. It is not a good practice. I am sorry. This is not the way.

(శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు మరియు శ్రీ కె. బలరామకృష్ణమూర్తిలు పోడియం దగ్గర నిలబడి అంతరాయం కల్గించసాగారు)

ఇప్పుడు ఇది పద్ధతా? Is this the way? This is really not good. This is not the way. పొద్దున రెండున్నర గంటల సేపు మాట్లాడుకున్నాం. Immediately, you come back and then you say that you are not conducting the House in a proper manner. What is this? There is a limit. This is not good. Please go back. Yes, Minister Garu...

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం)

మనం ఒక నిర్ణయం తీసుకున్నాం. జీరో అవర్‌లో ఇమ్మీడియట్ ఇష్యూ ఏదైనా ఉంటే చెప్పండి. In Zero hour, you make a mention. The Minister will make a note of it. Now, please go back to your seats. శశిధర్‌రెడ్డిగారు ఇది మీ జీరో అవర్. మాట్లాడండి.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్) : సార్, ఆఫీసర్స్ బాక్స్‌లో ఒక్క ఆఫీసర్ కూడా లేడు. ఇక ఎవరు నోట్ చేసుకుంటారు? Who is making a note of it.

(INTERRUPTIONS FROM SRI DEVINENI UMAMAHESWARA RAO AND SRI BALARAMAKRISHNA MURTHY, MEMBERS, TDP CONTINUED)

MR. SPEAKER : Under Zero hour, you cannot raise the matter. If you feel that it is important, you can give me a notice. I will allow discussion.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : మెదక్ జిల్లాలో మెదక్ మున్సిపాల్టీ సెకండ్ గ్రేడ్ మున్సిపాల్టీ. సభలో మున్సిపల్ శాఖ మంత్రిగారూ ఉన్నారు. అదే విధంగా మెదక్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిణి కూడా ఉన్నారు. కాబట్టి ఇద్దరూ కలిసి మాకు జవాబు ఇవ్వాలి. దాదాపు రెండు సంవత్సరాల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు 19-6-06 వ తేదీన రాజీవ్ పల్లెబాట సందర్భంగా మెదక్ మున్సిపాల్టీకి వచ్చే నాటి కంటే ముందు దాదాపు రెండు కోట్ల రూ.ల విలువ గల సి.సి. రోడ్లు, సైడ్ డ్రెయిన్ పనులు మంజూరు అయి, పనులు కూడా దాదాపుగా పూర్తయ్యాయి. అయిన పనులకు గాను దాదాపుగా కోటి రూ.లు ఇవ్వవలసిందిగా అనేకసార్లు మున్సిపల్ శాఖాధికారులకు కంట్రాక్టర్లు మొర పెట్టుకున్నా ఇంతవరకు ఒక్క నయా పైసా కూడా విడుదల చేయలేదు. దాదాపు 40 మంది కంట్రాక్టర్లు అప్పులు చేసి, వడ్డీల మీద వడ్డీలు కట్టి, పనులు చేశారు, కాని మున్సిపల్ శాఖ కంట్రాక్టర్లకు ఇంతవరకు డబ్బులు చెల్లించలేదు......

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు ఇంకా అంతరాయం కల్గిస్తూనే ఉన్నారు)

MR. SPEAKER : You give me a notice. I will allow discussion.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : సార్, నేను ప్రస్తావించిన అంశానికి నిర్దిష్టమైన జవాబు వచ్చే విధంగా మీరు మంత్రిగారిని ఆదేశించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : శశిధర్‌రెడ్డిగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. వారు చెప్పిన విషయంలో కొంత ఇబ్బంది ఉంది. దానిని తప్పకుండా పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాను.

అయితే గౌ.సభ్యులు దేవినేని ఉమామహేశ్వరరావుగారు మా నియోజకవర్గానికి సంబంధించి కూడా మెన్షన్ చేశారు. అయితే వారు జీరో అవర్‌లో కూడా రాజకీయం చేసి మాట్లాడుతున్నారు. But my people are not facing this kind of bad situation. ఏమైనా సాగునీటి సరఫరాకు సంబంధించి చిన్న చిన్న సమస్యలు ఉంటే ఇంజనీర్లతో మాట్లాడి పరిష్కారం చేస్తున్నాం. అయితే వారు చూపిస్తున్న గుత్తి ఏదయితే ఉందో, అటువంటివి ఎక్కడైనా అక్కడక్కడ సహజం. నీటి సమస్యే కాకుండా, పంటలకు తెగుళ్లు కూడా సోకుతుంటాయి. వాటి వల్ల కూడా సమస్యలు వస్తుంటాయి. అయితే ఈరోజున అప్‌ల్యాండ్ ఏరియాలో ఉన్న జగ్గయపేట, నందిగామ, నూజివీడు నియోజకవర్గాల్లో ఈ విధమైన situation ఫేస్ చేయడం లేదు. అక్కడ రైతులు అడిగిన వెంటనే ఇంజనీర్లు నీరు ఇస్తున్నారు. అయితే ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులు ఉంటే ఉండొచ్చు.

MR. SPEAKER : Minister Garu, you call the concerned Members and talk and sort it out. Now that is enough.

శ్రీ కోనేరు రంగారావు : ఇంజనీర్లు చక్కగా కోఆపరేట్ చేస్తున్నారు. నీళ్లు ఇస్తున్నారు. ఈ సంవత్సరం మంచిగా పంటలు కూడా పండాయి.

MR. SPEAKER : You call the concerned Members. మీరు సంబంధిత మెంబర్‌తో మాట్లాడి, sort it out.

శ్రీ పి. శశిధర్ రెడ్డి: సార్, నా వేదన అరణ్య రోదన అయిపోయింది. ఆఫీసర్స్ ఎవరూ నోట్ చేసుకున్నట్లుగా లేదు.

MR. SPEAKER : For all the Members, on Zero Hour. జీరో అవర్ అనే దానిని ఇమ్మీడియేట్‌గా పరిష్కరించవల్సిన అంశం ఏదైనా ఉంటే, దానిని మెన్షన్ చేయడానికి, సభ దృష్టికి తీసుకుని రావడానికే ఉపయోగించుకోవాలి. దీంట్లో ఉన్న ప్రాక్టీస్ ఏమిటంటే, Ministers will make a note of it. అది మాత్రమే జరుగుతుంది. మీరు కనుకు ఈ ఇష్యూ ప్రాధాన్యత గల ఇష్యూ అనుకుంటే, kindly come under a different rule. ఇప్పుడు జీరో అవర్‌లో మాత్రం, you are all aware that nothing more than just making a note of it. But if the concerned Minister has further information, he is free to enlighten the House.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : సార్, బాక్స్‌లో ఒక్క ఆఫీసర్ కూడా లేదు. ఏమి వ్రాసుకుంటారు?

MR. SPEAKER : Every minute the House should be so tense. Let the House run in a proper manner at least for half an hour.  Please sit down.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : సార్, హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాల్లో ఇళ్లు లేని పేద, మధ్య తరగతి ప్రజలకు, ఉద్యోగస్థులకు , ప్రయివేట్ ఉద్యోగస్థులకు రాజీవ్ గృహకల్ప పథకం కింద లక్ష మందికి ఇళ్లు కట్టిస్తామని చెప్పి, ఒక్కొక్కరి దగ్గర నుండి వేయి రూ.ల చొప్పున వసూలు చేసి, దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. అయితే ఇంతవరకు ఇళ్ల నిర్మాణం చేపట్టలేదు. అసలు హైదరాబాద్ నగరంలో రాజీవ్ గృహ కల్ప పథకం ఉందా లేదా? ఈ పేదల్ని ఆదుకుంటారా లేదా? అనేకసార్లు 70 వేల నుండి లక్షకు, లక్ష నుండి లక్షా పది వేల మందికి ఇస్తామని చెప్పి మార్చారు. కాని ఆ విధంగా పేద వాళ్లు దగ్గర నుండి రెండు సంవత్సరాల క్రితం వసూలు చేసిన వేయి రూపాయల్ని వాపసు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. రంగారెడ్డి జిల్లాలో 50 వేల మందికి, హైదరాబాద్ జిల్లాలో 50 వేల మందికి ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పి దరఖాస్తులు తీసుకున్నారు. కాని వాటన్నింటిని వాపసు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేయడం దుర్మార్గపు ఆలోచన. వెంటనే దరఖాస్తుదారులందరికీ ఇళ్లు కట్టించి ఇవ్వవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ షబ్బీర్ అలీ మహమ్మద్ : గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డిగారు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఈ విషయాన్ని నేను సంబంధిత మంత్రిగారికి తెలియచేస్తాను.

అయితే నేను హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌ను కూడా. ఇప్పటికే సింగరేణి కాలనీలో 1700 ఇళ్లను రాజీవ్ గృహ కల్ప పథకం కింద కట్టించాము. అలాగే రంగారెడ్డి జిల్లాలోని కుకట్‌పల్లిలో కూడా కట్టించాము. కాబట్టి గౌ.సభ్యులు అలాంటి ఆరోపణలు చేయడం కరెక్టు కాదు. ఇక హైదరాబాద్ జిల్లాలో ల్యాండ్ అవేలబుల్‌గా లేదు. కాబట్టి రంగారెడ్డి జిల్లాలోనే హైదరాబాద్ జిల్లాకు చెందిన 50 వేల మందికి, రంగారెడ్డి జిల్లాకు చెందిన వారికి ఇంకా 45 వేల ఇళ్లను రాజీవ్ గృహకల్ప పథకం కింద త్వరలోనే కట్టించి ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ పి. సత్యనారాయణ(పెనుగొండ) : అధ్యక్షా, నా నియోజకవర్గమైన పెనుగొండలోని వివిధ మండలాల్లో గల పోలీసు స్టేషన్లో సిబ్బంది కొరత చాలా తీవ్రంగా ఉంది. దాని వల్ల అనేక పోలీసు స్టేషన్లు నిర్వీర్యం అయ్యే పరిస్థితి నెలకొని ఉంది. అంతేకాకుండా అనేక పోలీసు స్టేషన్లో ఎస్.ఐ.లు కూడా లేని పరిస్థితి ఆసన్నమయింది. దాని వల్ల శాంతిభద్రతలు విచ్ఛిన్నం అయ్యే సమయం ఆసన్నమయింది.

ఉ.11.30

ఈ రాష్ట్రంలో ప్రత్యేకంగా నా నియోజకవర్గంలో ఇద్దరు ముగ్గురు తప్ప సిబ్బంది లేకపోవడం చాలా విచారకరం. ఈ పరిస్థితి మా జిల్లాలోనే కాదు రాష్ట్రంలో అనేక చోట్ల కూడా రక్షణ సిబ్బంది కరవైన ఈ పరిస్థితులలో పోలీసు స్టేషన్సులో సిబ్బందిని వెంటనే నియమించడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలి. ప్రత్యేకంగా మా పెనుగొండ నియోజకవర్గంలో రక్షణ సిబ్బందిని నియమించే విధంగా పోలీసు స్టేషన్సులో ఎస్ఐలను నియమించే విధంగా మంత్రి గారు దీని మీద చర్య తీసుకోవాలని ఆ విధంగా అధికారులను ఆదేశించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకుంటాము.

శ్రీ బి. నారాయణ రెడ్డి (అనంతపురం) : అధ్యక్షా, అనంతపురం జిల్లాలో మెడికల్ కాలేజీని ప్రారంభించాక ఈ సంవత్సరం ఫైనల్ ఇయర్ స్టూడెంట్సు బయటకు వస్తున్నారు. వారికి ఎం.సి.హెచ్. రికగ్నిషన్ లేనందువల్ల డాక్టరుగా పని చేయడానికి, పి.జి. చదవడానికి వాళ్లు అనర్హులు అవుతున్నారు. పి.జి.కి నోటిఫికేషన్ ఇచ్చేటప్పుడే ' except Ananthapur' అని మెన్షన్ చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితి ఉన్నందు వల్ల కాలేజీకి ఉన్న ప్రాముఖ్యత తగ్గడం, ప్రొఫెసర్సు లేనందువల్ల మంచి వైద్యులు కాలేని పరిస్థితి ఏర్పడుతోంది. కాబట్టి ప్రభుత్వం తప్పకుండా ఎం.సి.హెచ్. రికగ్నిషన్ ఇప్పించి పి.జి. కాలేజీలలో ఖాళీగా ఉన్న పోస్టులను ఫిలప్ చేసి, అన్ని కాలేజీలతో సమానంగా అనంతపురం కాలేజీని కూడా అభివృద్ధిలోకి తీసుకోవాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెడతాము.

MR. SPEAKER : The matters raised in Zero Hour….. I am once again directing the Cabinet that a decision has been taken that the answers have to be replied in specific period of time. The Hon'ble Ministers are directed to ensure that the replies to the matters raised in the Zero Hour are sent as per what we have decided. There is a time limit fixed for it. So, you can send the reply and in case, the information is not available, the concerned Member may be intimated that the information will be sent in due course of time.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, తమ ఆదేశాల ప్రకారం జీరో అవర్లో వచ్చిన అంశాలకు సంబంధిత మంత్రులు సమాధానాలు పంపుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారే స్వయంగా సంబంధిత అధికారులు, సెక్రటరీలతో ఖచ్చితంగా చెప్పడం జరిగింది. ఎక్కడా లాక్సిటీ లేకుండా చూస్తున్నారు. ఎక్కడైనా ఒకటో అరో ఉంటే వాటిని కూడా పంపడం జరుగుతుంది.

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం) : అధ్యక్షా. .

MR. SPEAKER : I will have this matter reviewed once again with the Hon'ble Legislative Affairs Minister మళ్లీ దీని పైన తీసుకున్న నిర్ణయం ప్రకారంగా ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వడం జరుగుతుంది.

(శ్రీ పి. శశిధర రెడ్డి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : శశిధర రెడ్డి గారూ వినండి. That's enough. We will take up 74s. You have to listen to what I am saying. Some Member please advice him. Will you please sit down. మీరు మాట్లాడేటప్పుడు స్పిరిటెడ్‌గా మాట్లాడతారు. ఇక్కడ నుంచి ఎనౌన్సుమెంటు చేసినా వినలేని పరిస్థితిలో ఉంటారు. నేను మాట్లాడేటప్పుడు మీరు వినండి. మీ ఆవేదన, జీరో అవర్లో మీరు

లేవనెత్తిన అంశానికి రిప్లయ్ రావాలని. వినండి. I have already directed the Government that they will be giving it and I will have once again a meeting with the Legislative Affairs Minister and ensure that whatever has been assured will be implemented. Now we will take up calling attention.

## 74వ నియమము క్రింద ప్రభుత్వం దృష్టికి తేబడిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల అంశము "ప్రకాశం జిల్లా, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని చిన్నపవాని విత్తన అభివృద్ధి క్షేత్ర (సీడ్ మల్టిప్లికేషన్) భూములను పంపిణీ చేయుట" గురించి

MR. SPEAKER : The 1st one. Minister for Social Welfare and Tribal Welfare regarding conversion of agency areas into scheduled areas.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు) : సార్, దయచేసి దీనిని పోస్టుపోన్ చేయండి.

MR. SPEAKER : Your request is considered. 1st 74 is postponed. Now 2nd 74.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యవసాయ శాఖ నియంత్రణ కింద 25 విత్తనాల ఉత్పత్తి క్షేత్రాలు ఉన్నాయి. ఈ క్షేత్రాలలో, వరి, జొన్న, పప్పు ధాన్యాలు, ఆముదం, వేరుశెనగ ఫౌండేషన్ విత్తనాలను ఉత్పత్తి చేయడమవుతున్నది.

14-6-2006 తేదీన గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు పంట ఉత్పత్తిని సమీక్షించారు. రానున్న మూడు, నాలుగు సంవత్సరాలలోని వివిధ పంటలకు నూటికి నూరు శాతం విత్తన మార్పిడి (సీడ్ రిప్లేస్‌మెంట్) రేటును సాధించడం కోసం ఒక వ్యూహాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. రాష్ట్రంలో మేలు రకం విత్తనాలను సరఫరా చేసేటట్లు చూడడానికి, రాష్ట్ర విత్తనాల ఉత్పత్తి క్షేత్రాలను పటిష్టవంతం చేసేటట్లు చూడడానికి ప్రాధాన్యత నివ్వడమవుతున్నది. ఎఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం తన సంబంధిత పరిశోధన కేంద్రాలలో అన్ని పంటల న్యూక్లియస్, బ్రీడర్ సీడ్ ఉత్పత్తిని చేపడుతుంది. వ్యవసాయ శాఖ, రాష్ట్ర విత్తనాలు ఉత్పత్తి క్షేత్రాలలో వివిధ పంటలకు సంబంధించి ఫౌండేషన్ విత్తనాల ఉత్పత్తిని చేపడుతుంది . ఈ విత్తన శ్రేణి కింద ఉత్పత్తి చేసి, ధృవీకరించిన విత్తనాలను నూటికి నూరు శాతం విత్తన మార్పిడి (సీడ్ రిప్లేస్‌మెంట్ ) రేటును సాధించడానికి సబ్సిడీతో సబబైన ధరపై రైతులకు పంపిణీ చేయడమవుతుంది.

ప్రకాశం జిల్లా, లింగసముద్రం మండలం, చిన్నపావని గ్రామం వద్ద, 1958 లో రాష్ట్ర విత్తనాల బహుళ ఉత్పత్తి క్షేత్రాన్ని నెలకొల్పడమయింది. విత్తనాల ఉత్పత్తి క్షేత్రం మొత్తం విస్తీర్ణం 216.54 హెక్టార్లు.

నూటికి నూరు శాతం విత్తన మార్పిడి ( సీడ్ రిప్లేస్‌మెంటు) రేటును సాధించడానికి, ప్రభుత్వ వ్యూహంలో భాగంగా, సంవత్సరంలో అనగా 2006-07, రబీలో ఫౌండేషన్ విత్తన ఉత్పత్తి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం కోసం చిన్నపావనిలోని విత్తన బహుళ ఉత్పత్తి క్షేత్రానికి ఎంటియు 1010 వరి బ్రీడర్ విత్తనాలను కేటాయించడమయింది.

2005-06 సంవత్సరం నుండి సేద్యం కిందకు మరింత విస్తీర్ణాన్ని తీసుకు రావడానికి రాష్ట్ర విత్తన ఉత్పత్తి క్షేత్రాలన్నింటిని పటిష్టవంతం చేయడం కోసం ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తున్నది. భూమిని అభివృద్ధి చేయడానికి , మౌలిక సదుపాయాలను పటిష్టవంతం చేయడానికి చిన్నపావని విత్తన ఉత్పత్తి కేంద్రంపై ఇప్పటికే రూ. 22.00 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

ఈ విత్తన ఉత్పత్తి కేంద్రం నుండి ఉత్పత్తి చేసిన ఫౌండేషన్ విత్తనాలు 2004-05 సంవత్సరంలో 294 క్వింటాళ్లు , 2005-06 సంవత్సరంలో 913 క్వింటాళ్లు, 2006-07 సంవత్సరం లో 1013 క్వింటాళ్లు ఉండగా, 2007-08 సంవత్సరంలో 2050 క్వింటాళ్ల ఉత్పత్తిని చేయాలని ప్రతిపాదించడమయింది. అందువల్ల, ప్రకాశం, దానికి ఆనుకుని ఉన్న జిల్లాలలో రైతులు విత్తనాల అవసరాలను తీర్చడానికి మేలు రకం విత్తనాలను ఉత్పత్తి చేయడం కోసం చిన్నపావనిలోని విత్తనాల బహుళ ఉత్పత్తి క్షేత్రం తప్పనిసరిగా అవసరం అవుతుంది.

ఉ. 11 . 40

MR. SPEAKER : Now you can seek clarification.

శ్రీ ఎం . మహీధర రెడ్డి (కందుకూరు) ః అధ్యక్షా, మంత్రిగారికి గతంలో కూడా పోయిన సమావేశాలలో జీరో అవర్లో ఈ విషయం నేను లేవనెత్తడం జరిగింది . ఇంతకుముందు మన సభ్యులు అడిగిన దానికి చెప్పినట్లుగానీ దీనికి సంబంధించి జీరో అవర్లో రెయిజ్ చేసినదానికి తమరు మరి సమాధానాలు మంత్రులు పంపాలని గతంలో కూడా చెప్పడం జరిగింది .

MR. SPEAKER : On the subject.

శ్రీ ఎం . మహీధర రెడ్డి ః అధ్యక్షా, ఈ క్వశ్చన్ వేయడానికి కూడా కారణం అదే . గతంలో సమాధానం వచ్చి ఉంటే ఈ ప్రశ్న వేసే ఆవశ్యకత ఉండేది కాదు . మంత్రిగారు ఇచ్చిన వివరాలలో అక్కడ తయారవుతున్న సీడ్ ప్రకాశం మరియు దానిని ఆనుకుని ఉన్న జిల్లాల విత్తన అవసరాలు తీర్చడానికి ఏర్పాటు చేస్తామని చెప్పారు . గత సంవత్సరం అక్కడ వచ్చిన విత్తనాలను నేషనల్ సీడ్ సర్టిఫికేషన్ అథారిటీ వారు దానిని గుర్తించుతూ, ఈ విత్తనాలను ప్రకాశం జిల్లా గానీ దానిని ఆనుకుని ఉన్న జిల్లాలకు గానీ ఇవ్వాలంటే, ఎక్కడా ఒక్క గింజ కూడా ఇచ్చిన దాఖలాలు లేవు . అక్కడ ఉత్పత్తి అయిన విత్తనాలను ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు సంబంధించి రైతాంగం అవసరాలు తీర్చడానికి ఉంటే, ఒక్క విత్తనం కూడా ఇవ్వకుండా కరీంనగర్ జిల్లాకు తీసుకుని పోవడం జరిగింది . అక్కడ ఉన్న రైతులు అడిగితే ఒక్క విత్తనం కూడా ఇవ్వలేదు . ఎందుకు ఈ రకంగా జరుగుతుంది, ఈ రకంగా ఎందుకు స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారు అనేది ఒకటి . 216 . 54 హెక్టార్ల విస్తీర్ణంలో 1958 లో ఏర్పడిందని మంత్రిగారు చెబుతున్నారు . ఇప్పుడు అనేక ఆక్రమణలకు గురి కాబడిందని, అక్కడ ఉన్న అనేక సమస్యలను అటు అధికారుల దృష్టికి, ఇటు మంత్రిగారి దృష్టికి తెచ్చాను . అక్కడ కొంతమంది రెవిన్యూ అధికారులు చేతివాటంతో సుమారు 15 నుండి 36 ఎకరాల మధ్య ఈ భూమిని అన్యాక్రాంతం అయి, పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తే దానికి సంబంధించి పాసు పుస్తకాలు అన్యాక్రాతంగా పొందినవారు రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌పైన కోర్టుకు వెళ్లారు . అగ్రికల్చర్ వారిపైన వెళ్లలేదు . కానీ, ఈ

రోజుకు కూడా నీళ్లు ఆ భూమిని స్వాధీనం చేసుకోకుండా, ఆ భూమిని ఆ రైతుకే వదిలిపెట్టి , వ్యవసాయ శాఖ అధికారులు అడుగుతుంటే పంట మీద ఏదో పెట్టుబడి పెట్టుకున్నాడు, ఈ పంట ఐపోయిన తరువాత చూద్దాము అనే చాచివేత ధోరణితోటి ఆ భూమిని పూర్తిగా ధారాదత్తం చేస్తే పరిస్థితి ఉంది . దానిపైన ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ? మౌలిక సదుపాయాల కోసం , భూమి అభివృద్ధి కోసం రు . 22 లక్షలు కేటాయించామని అన్నారు . రు . 22 లక్షలతో అక్కడ మౌలిక సదుపాయాలు గానీ, లేకపోతే భూమి చదునుచేసి, డెవలప్‌చే కార్యక్రమం ఎంత మేరకు ఖర్చు చేశారనేది ఒకసారి అక్కడకు ఒక ఉన్నతాధికారిని పంపి ఎంక్వయిరీ చేయమని అడుగుతున్నాను . మూడవది ప్రభుత్వభూమి చిన్నపావని సీడ్ మల్టిప్లికేషన్ ఫాం మీద ఇప్పటికే ఇతరులు భూమి ఆక్రమించుకుని బోర్లు వేసుకుని, కరంటు కనెక్షన్లు తీసుకుని ఈ భూమి ఉచితంగా పొందుతుంటే ఒక్క అధికారి కూడా పట్టాలు ఇచ్చిన దానిమీద చర్య లేదు . ఆ భూమిని అనుభవిస్తున్నవారిని కనీసం భూ ఆక్రమణ క్రింద చర్య తీసుకున్న దాఖలాలు లేవు . అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటే వారిమీద చర్యలు తీసుకోవడంలేదు . ప్రభుత్వభూములకు సంబంధించి అంత నిర్లక్ష్యంగా వ్యవహరించితే మిగతావారి సంగతి ఏమిటి ? పేదవారికి సంబంధించిన భూములైతే అసలు దాఖలాలు లేవు . కనీసం ఈ భూమినైనా కాపాడమని, మనం కాపాడలేని పరిస్థితి ఉంది కాబట్టి దయచేసి 500 ఎకరాలలో 100 ఎకరాలు కూడా డెవలప్ చేయలేదు . మిగతా భూమిని భూమిలేని నిరుపేదలు చాలామంది ఉన్నారు . పేద, బడుగు, బలహీన వర్గాలు వున్నారు . వారికైనా ఈ భూ పంపిణీ కార్యక్రమం క్రింద ఆ భూమి పంపిణీ చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ ఎన్ . రఘువీరా రెడ్డి : గౌరవసభ్యులు చెందుతున్న ఆందోళనతో నేను కూడా ఏకీభవిస్తున్నాను . గౌరవసభ్యులు నా దృష్టికి తేవడంతో, నేను, శాసనసభ్యులు, సంబంధిత అధికారులు ఈ క్షేత్రాన్ని స్వయాన విజిట్ చేశాము . చాలా సారవంతమైన మంచి భూమి . దురదృష్టవశాత్తు గత 8, 10 సంవత్సరాల నుండి ఉపయోగంలో లేకపోవడం, అన్యాక్రాంతం కావడం, చివరకు ఆ క్షేత్రంలో వున్న భవనాలు కూలగొట్టారు . ఇవన్నీ స్వయాన చూచిన తరువాత దానిని రివైజ్ చేయడానికి రు . 22 లక్షలు కేటాయించడం జరిగింది . భూమిని కొంత చదును చేశారు . కొంత భూమి మిగిలిన వారు ప్రైవేటువ్యక్తుల స్వాధీనంలో ఉందని అంటున్నారు . తప్పకుండా వారి సూచనల ప్రకారం ఒక సీనియర్ అధికారిని, శాసనసభ్యులు అక్కడ ఉన్నపుడు, ఇక్కడనుండి పంపడం జరుగుతుంది . రెవిన్యూ ఆఫీసర్, జాయింట్ కలక్టర్, ఆర్‌డివో గానీ సమన్వయంగా వెళ్లి సర్వేచేసి ప్రతి అంగుళం భూమిని కాపాడుకునే విధంగా చేస్తాము . సర్టిఫైడ్ సీడ్ రైతులకు ఇవ్వడం జరిగింది . మిగిలిన ఫౌండేషన్ సీడ్ మిగిలిన చోట్ల ఏదైతే సీడ్ మలిప్లికేషన్ చేసేచోట వాడుకోవడం జరుగుతుంది . ఏది ఏమైనా ఈ 26 విత్తన క్షేత్రాలను పటిష్ట పరచాలి . యూనివర్సిటీ నుండి రైతుల వరకు నూటికి నూరు పాళ్లు విత్తన మార్పిడి కేంద్రాల ప్రయోజనాలు అందాలి . అదృష్టవశాత్తు మొన్ననే కేంద్రప్రభుతం నుండి రు . 400 కోట్లు విత్తన మార్పిడి కార్యక్రమానికి మంజూరు చేయడం జరిగింది . గత ఒక్క సంవత్సరంలోనే రు . 137 కోట్లు విత్తన సబ్సిడీ కోసం ప్రభుత్వం ఖర్చుచేయడం జరిగింది . ప్రభుత్వం తప్పకుండా చినపావని విత్తనాల ఉత్పత్తి క్షేత్రానికి సంబంధించి ప్రత్యేకమైన దృష్టి పెట్టి సంపూర్ణంగా ఉపయోగంలోకి తెస్తాము . తద్వారా రైతులకు మేలు జరిగేవిధంగా చేస్తాము .

శ్రీ ఎం . మహీధర రెడ్డి : అధ్యక్షా, ఈ భూమిని మనం 1958 నుండి సాగుబడిలోకి తేలేకపోయాము . దీనికి సంబంధించి ఎన్నిసార్లు అధికారులను అడిగినా 100 ఎకరాలకు మించి మనం సాగులోకి తేలేము మాకు ఇబ్బంది ఉంది అన్నారు . దీనిని ఖాళీగా పెట్టడం ఎందుకు, పేదలకు పంచమని అడుగుతున్నాను . రెండవది ఈ భూమి తెలుగుదేశం ప్రభుత్వం హయాములో అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ అనుమతి లేకుండానే, రెవిన్యూవారే, హైదరాబాదులో కూర్చుని ఈ భూమికి సంబంధించి జిల్లా కలక్టరు, ఎంఆర్‌వోలకు ధారాదత్తం చేసిన విషయం వాస్తవం కాదా ? ఈ భూమి పంపిణీ చేయడానికి మీ డిపార్ట్‌మెంట్‌తో ఎలాంటి సంబంధం లేకుండా అపుడు కార్యక్రమం చేపట్టడం జరిగిందా లేదా ? సంబంధం లేని విషయాలు జరుగుతుంటే అసలు మీ డిపార్ట్‌మెంట్ ఉందో లేదో తెలియకుండా ఆ ప్రభుత్వం అట్లా నడిపింది . అసలు అగ్రికల్చర్ డిపార్ట్‌మెంటే లేదనే లెక్కలో వారు నడిపారు . ఇప్పుడు మీరైనా అక్కడ ఉన్న భూమిని సాగుబడిలోకి తేలేకపోతే కనీసం ఆ భూమి పేదలకు పంపిణీచేసే ఆలోచన చేస్తున్నారా లేదా ? గతంలో ఆ రకమైన ఆదేశాలు జారీ అయినాయా లేదా ?

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినదానితో ఏకీభవిస్తున్నానని మొదటే చెప్పాను . అవకతవకలు జరిగాయి . దానికోసం భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడుకుని సాగులోకి తేవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము . మళ్లీ రీ సర్వే చేయిస్తాము . మళ్లీ అగ్రికల్చర్, రెవిన్యూ డిపార్ట్‌మెంట్స్ సమన్వయంతో ప్రతి అంగుళం ప్రొటెక్ట్ చేస్తామనే విషయం గౌరవసభ్యుల దృష్టికి ఈ సందర్భంగా తెస్తున్నాను . మొత్తం 5183 ఎకరాల సీడ్ ఫామ్స్ క్రింద ఉంది . ఉంటే మేము ప్రభుత్వానికి వచ్చే ముందే 900 ఎకరాలు కూడా సీడ్ మల్టిప్లికేషన్ జరగలేదు . ఈ నాటికి 2800 ఎకరాలు సాగులోకి తేవడం జరిగింది . ఒక్క విషయం మెన్షన్ చేస్తాను . మేము ప్రభుత్వంలోకి రాకముందు రాష్ట్రంలో 26 సీడ్ క్షేత్రాలు ఏవైతే వున్నాయో అందులో కేవలం 7278 కింటాళ్ల సీడ్ తయారుచేసే వారు . ఈ సంవత్సరం 31,819 క్వింటాళ్ల సీడ్ చేయగలిగాము అనే విషయాన్ని గౌరవసభ్యుల దృష్టికి తెస్తున్నాను . మాకు స్ట్రాంగ్ కమిట్‌మెంట్ ఉంది . ఈ క్షేత్రాలను ఖచ్చితంగా రివైవ్ చేస్తాము .

MR. SPEAKER : That's enough. ఫైనల్‌గా ఏది ఉందో అడగండి .

శ్రీ ఎం . మహీధర రెడ్డి : అధ్యక్షా, ఫైనల్‌గా ఈ భూమి మాకు సంబంధం లేదని చెప్పి రెవిన్యూ డిపార్ట్‌మెంట్ హైదరాబాద్ నుండి ఆదేశాలు జారీచేశారు . పంపిణీ చేయమని చెప్పారు . ఇప్పుడు మీకు ఈ భూమి మీద ఏ హక్కు ఉందని మాట్లాడుతున్నారు ? మీకు సంబంధం లేకుండా ఆదేశాలు జారీచేసినవారిమీద ఏమి చర్యలు తీసుకున్నారు ?

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : స్పీకర్ సర్, గతంలో అవకతవకలు జరిగిన మాట వాస్తవం . అక్కడ వున్న కొన్ని స్వార్థపర శక్తులు రైతుల ప్రయోజనాలను హరించి , ఉన్న భూములను నిరుపయోగంగా చేశారు . నేను ఎక్కువ మాట్లాడితే కొంతమందికి బాధ కలుగుతుంది అని పాత విషయాల జోలికి పోదలచలేదు కానీ ఏది ఏమైనా రెండు శాఖల మధ్య సమన్వయం తెచ్చి ఆ భూమి ప్రతి అంగుళం సాగులోకి తెస్తాము . సాగులోకి తేవడానికి చేత కాకపోతే ఇపుడు గౌరవసభ్యులు చెప్పినట్లు ఆ భూమిని పేదవారికి ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరం లేదు . ప్రయారిటీ సీడ్ రీప్లేస్‌మెంట్‌కు ఇవ్వాలి కనుక ,

ఆ భూమి చాలా మంచి భూమి, నేను కూడా చూచాను . దానిని సాగులోకి తేవడానికే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నాము .

ఉ. 11.50

## 2007-2008 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)
## గ్రాంట్ల కొరకు అభ్యర్థన పై చర్చ

(కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** ప్రతి సభ్యునికి **15 నిముషాలు** టైమ్ యిస్తున్నాను.

డాక్టర్ కె. నగేష్ (ఆలేరు): ఆరు డిమాండ్స్ వున్నాయి . ఒక్కొక్క డిమాండ్‌కి 10 నిముసషాలైనా కేటాయించండి.

మిస్టర్ స్పీకర్: 15 నిముషాల్లో ముగించండి.

డాక్టర్ కె. నగేష్: అధ్యక్షా, ఈరోజు ఆరు డిమాండ్స్ మీద మాట్లాడడానికి అవకాశం కల్పించిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. బడ్జెట్ గురించి మాట్లాడేటప్పుడు, డిమాండ్స్ సందర్భంగా మాట్లాడమని అన్నారు. ఇప్పుడు వేరే రూపంగా రమ్మని చెప్పకుండా ఎక్కువ సమయం కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

ఈనాడు మైనారిటీస్ విషయంలో బుద్ధుడు, కృష్ణుడు, జీసస్ క్రీస్ట్, మహమ్మద్ ప్రవక్త, వీరెవరూ ఊహించలేదు, తిండి కోసం, బ్రతుకు కోసం, సిద్ధాంతం కోసం పరులపై ఆధారపడే దుర్భర పరిస్థితికి ప్రజలు నెట్టివేయబడతారనేది. ప్రపంచంలో అత్యంత విధ్వంసకరమైన పరిస్థితికి, ప్రపంచంలో 7 కోట్ల మంది చనిపోవడదనికి కారకుడైన హిట్లర్ కూడా యింత నష్టం చేయలేదు. ప్రపంచ ఆర్థికవేత్తలు చేసే నిర్ణయాల వల్ల ప్రపంచంలోని 600 కోట్లమంది ప్రజల్లో 60 కోట్లమంది మనుషులుగా జీవించలేక, కనీసం కూడు, గూడు, గుడ్డ లేని పరిస్థితుల్లో వున్నారు. అదే పరిస్థితి మన దగ్గర కూడా వుందని నేను భావిస్తున్నాను. దారిద్ర్య రేఖకు దిగువన వున్న 1 కోటి 77 లక్షల 49 వేల 291 మంది ప్రజలు ప్రభుత్వ సహాయం కోసం ప్రతి నెల ఎదురుచూసే పరిస్థితులు వున్నాయి. సంక్షేమానికి నిజమైన క్షేమం లేదు అనే బాధతో, ఆవేదనతో మాట్లాడుతున్నాను తప్ప వేరే వుద్దేశం కాదు. మైనారిటీస్ సంక్షేమం అంటే కేవలం ముస్లిం మైనారిటీలను గురించి అనే భావన కల్పించే పరిస్థితులు వున్నాయి. మన దేశంలో పుట్టి పరిఢవిల్లిన బుద్ధిజం, జైనిజంకు సంబంధించి, బుద్ధిస్ట్‌లకు, జైనులకు యిప్ప టివరకు బడ్జెట్‌లో ఒక్క పైస కేటాయింపులేదు, వారి గురించి ఒక్క మాట లేదు. అదే విధంగా క్రిస్టియన్స్ , సిక్కులు, పార్సీలు కూడా వున్నారు. వీరందరినీ మతపరంగా మైనారిటీస్‌గా భావించవలసిన అవసరం వుంది. ముస్లిమ్స్‌కు ఉర్దు ఘర్ వున్న విధంగా, క్రిస్టియన్స్‌కు **క్రిస్టియన్ భవన్ ఏర్పాటు చేయవలసిన** అవసరం వుంది. హజ్ కమిటీ ద్వారా హజ్ యాత్రకు ముస్లిమ్స్ వెళ్లడానికి సహకరిస్తున్న విధంగా , క్రిస్టియన్స్ జీసస్ జన్మస్థానం అయిన జెరూసలేం వెళ్లి రావడం కోసం క్రిస్టియన్ భవన్ నిర్మించవలసిసిందిగా వారు అడుగుతున్నారు. ముస్లిమ్స్ సమస్యలను తెలుసుకోవడం కోసం

సచార్ కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సచార్ కమిటీ నివేదిక కూడా వచ్చింది. ప్రభుత్వం ముస్లిమ్స్‌కు ఐదు శాతం రిజర్వేషన్స్ యిస్తామని ఘంటాపథంగా చెప్పింది. ఆ విధంగా యిచ్చే పరిస్థితి వుందా ? సచార్ కమిటీ నివేదికను ఈ ప్రభుత్వం అమలుపరుస్తుందా? ముస్లిమ్స్‌కు మౌలిక సదుపాయాల కల్పన, ఉద్యోగ భద్రత, వారి జీవన పరిస్థితిల మెరుగు, వీటన్నింటికి సంబంధించి సచార్ కమిటీ నివేధిక ఆధారంగా చర్యలు తీసుకునేందుకు ఈ ప్రభుత్వం స్పందిస్తుందా, లేదా? రు. 90 కోట్ల కేటాయింపుతో మొత్తం మైనారిటీస్‌ను ఉద్ధరించే అవకాశం లేదు. ఇంకా ఎక్కువ డబ్బును కేటాయించినట్లయితే ముస్లిమ్ మైనారిటీస్‌ను మాత్రమే కాకుండా క్రిస్టియన్స్, బుద్ధిస్ట్స్, జైన్స్, సిఖ్స్, పార్సీస్, రాష్ట్రంలోని మైనారిటీస్ అందరికీ సహాయం అందించే అవకాశం ఏర్పడుతుందని నేను భావిస్తున్నాను.

హౌసింగ్ విషయానికి వచ్చినప్పుడు , ఈ పథకం చాలా చక్కగా అమలు జరుగుతోందని నేను భావిస్తున్నాను. కానీ ప్రభుత్వం రూరల్ హౌసింగ్ ప్రోగ్రామ్ క్రింద క్రింద రు. 30 వేలు కేటాయిస్తూ అందులో రు. 7 వేలు సబ్సిడీగా యిస్తున్నది. ప్రభుత్వం 12 లక్షల్లో, 30 లక్షల్లో ఇళ్లు కట్టిస్తామని చెబుతున్నది. కానీ ఈ డబ్బు ఏమాత్రం సరిపోవడం లేదు. రు. 7 వేలు సబ్సిడీ, రు. 15 వేలు లోన్, మిగతా రు. 10 వేలు సహకార సంఘాల ద్వారా లోన్ అని చెబుతున్నారు. సహకార సంఘాల ద్వారా లోన్ పొందాలంటే వారు సభ్యులైన 6 నెలల తరువాత మాత్రమే లోన్ తీసుకునే అవకాశం వుంటుంది కాబట్టి, బ్యాంక్ ద్వారా లోన్ కాకుండా రు. 45 వేల మొత్తాన్ని ప్రభుత్వమే డైరెక్ట్‌గా రుణంగా యివ్వవలసిందిగా కోరుతున్నాను. అప్పుడే సమాజంలోని హరిజన, గిరిజన, బలహీన వర్గాల వారికి న్యాయం జరుగుతుందని భావిస్తున్నాను. దానికోసం బడ్జెట్ కేటాయింపులు పెంచవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను. గతంలో నూటికి 887 మంది గ్రామాల్లో వుండేవారు. కానీ వారికి అక్కడ ఉపాధి దొరక్క, ఉపాధి అవకాశాలను కోల్పోయి పట్టణాలకు వస్తున్నారు. పట్టణాల్లో వారికి కనీసం గజం జాగా కూడా దొరకని యిబ్బందికరమైన పరిస్థితి వుంది. హైదరాబాదు నగరంలో తలసరి ఆదాయం రు.25 వేలు వున్న వ్యక్తి జూబ్లీ హిల్స్‌లో గజం రు. 1 లక్ష చొప్పున గజం స్థలం కొనాలంటే కనీసం నాలుగున్నర సంవత్సరాలు కష్టపడవలసి వుంటుంది. 30 సంవత్సరాలు కష్టపడినా 7, 8 గజాల స్థలం కొనలేని పరిస్థితులు వున్నాయి. పేదవాడు మరింత పేదవానిగా, ధనికుడు మరింత ధనికునిగా మారే విధంగా, ప్రైవెటైజేషన్, గ్లోబలైజేషన్ విధానాలు తోడ్పడుతున్నాయి. పేదవారు అంటే హరిజన, గిరిజన, బలహీన వర్గాలవారు మాత్రమే వుంటారని తెలియజేస్తున్నాను. మనం వీరిని ఆర్థికంగా ముందుకు తీసుకువెళ్లవలసిన అవసరం వుంది. సామాజికన్యాయంతోబాటు సమసమాజ నిర్మాణానికి మనం కట్టుబడి వున్నామని చెబుతున్నందున హౌసింగ్ విషయంలో మరింత స్పష్టతతో ముందుకు పోవలసిందిగా కోరుతున్నాను. గజం జాగా కొనలేని వీరి కోసం ఏ పథకం పెట్టినా యిబ్బందికరంగానే వుంటుంది.

వుమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ గురించి చెప్పారు. తెలుగుదేశం పార్టీ తరపున అచ్చెన్నాయుడు గారు, కొందరు కాంగ్రెస్ సభ్యులు మాట్లాడారు. అధ్యక్షా, నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. జనాభాలో 50 శాతం వున్న మహిళల కోసం ఎంతో కష్టపడి పథకాలు చేస్తున్నామని చెబుతున్నారు కానీ గ్రామీణ స్థాయిలో వారిలో ఎవేర్‌నెస్ వస్తే తప్ప , అక్షరాశ్యత వారిలో అభివృద్ధి చెందితే తప్ప ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో వారు అర్థం చేసుకుని ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. గ్రామాల ఆత్మ, అర్థం విప్పిచెప్పాలంటే అక్షరాశ్యత అవసరం . ప్రభుత్వ పథకాల అర్థం, అవి గ్రామీణ యువతకు, మహిళలకు సరియగు రీతిలో చేర్చలేని పరిస్థితుల్లో వున్నాము కాబట్టే ప్రభుత్వ పథకాలన్నీ పేపర్లకే పరిమితమై మధ్యదళారీలకు అవకాశం ఏర్పడి, లబ్దిదారులు నష్టపోయే పరిస్థితి వుంది. ఏ ప్రభుత్వం అయినా వీరిని మౌలికంగా ముందుకు తీసుకుపోవాలంటే అన్ని రకాలుగా ఆదుకోవలసి

వుంటుంది. అంగన్ వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు న్యాయం చేకూర్చే ప్రయత్నం చేస్తున్నాము. మన ప్రభుత్వం పెన్షన్స్ యిస్తూ వుంది. 2004 బడ్జెట్ సెషన్‌లో మేము ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేశాము. మన గవర్నమెంట్ తరఫున నడపబడే ఫ్యాక్టరీ ఎపి ఫుడ్స్ వుంది. చదువుకునే పిల్లలకు 300 కేలరీస్ వుండే ఫుడ్, అదే విధంగా పాలిచ్చే తల్లలకు, గర్భిణీ స్త్రీలకు కావలసిన కేలరీస్‌తో ఫుడ్ తయారుచేసి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా యిస్తున్న విధంగా ముసలివారికి కూడా యిస్తే బాగుంటుంది. గ్రామాల లోని వృద్ధులు తమ పిల్లలు బ్రతుకుతెరువు కోసం వలసలు పోవడం వల్ల, పిల్లలున్నా లేని వారిగా అన్నమో రామచంద్రా అని అలమటిస్తున్నారు. ప్రైవెటైజేషన్, గ్లోబలైజేషన్ వల్ల గ్రామీణ చేతివృత్తులు నాశనం కావడం వల్ల , గ్రామీణ ప్రాంతాల నుండి బ్రతుకుతెరువు కోసం వలసలు పెరగడం వల్ల వృద్ధులకు పిల్లలు వుండీ లేని పరిస్థితి ఏర్పడింది. పిల్లలున్న వారికి నిబంధనల ప్రకారం పెన్షన్ యివ్వరు. పిల్లలున్నా చూడలేని పరిస్థితులు వున్నందున మానవతా దృక్పథంతో వారిని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. ఎపి ఫుడ్స్ ద్వారా కేలరీలతో కూడిన ఫార్ములా ప్రకారం ఆహారం తయారు చేసి అంగన్ వాడీల ద్వారా ఒక్క పూట అయినా అన్నం పెట్టి వృద్ధులను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. చిన్న పిల్లలను పెంచి, పెద్దవారిని చేసిన వృద్ధులు జీవిత చరమ దశలో దారుణమైన పరిస్థితులకు గురియగుచున్నారు. నిర్లక్ష్యానికి, వివక్షకు వారు గురియగుచున్నారు. సామాజిక దృక్పథంతో, మానవీయ కోణంలో ఆలోచించి చేయవలసిందిగా కోరుతున్నాను. రు. 200తో కేలరీస్ పరంగా వారికి ఫుడ్ పెట్టవచ్చు. ప్రభుత్వం యొక్క జీవోయంయస్ నం . 65 తేదీ 10.06.05 ప్రకారం బలవర్ధకమైన గోధుమపిండిని విటమిన్స్, ఐరన్, ఫోలిక్ యాసిడ్‌లతో మిక్స్‌గా తయారు చేసి అందించే కార్యక్రమం వరంగల్, మహబూబ్‌నగర్ మొదలైన మూడు జిల్లాలలో ప్రవేశపెట్టారు. ప్రభుత్వం యిచ్చే డబ్బు ద్వారా వికలాంగులకు, ముసలివారికి, వితంతువులకు , ప్రభుత్వ పెన్షన్స్ తీసుకునేవారికి ఒక పూట తిండి వసతి అయినా కల్పించవలసిందిగా కోరుతున్నాను. మన మానవీయ విలువలు, మానవతా విలువలను కాపాడుకోవాలని రాష్ట్ర సంపద అయిన వృద్ధులను ఆదరించాలని కోరుతున్నాను.

మ.12.00

అదే విధంగా వెనుకబడిన తరగతుల వారి గురించి అచ్చన్నాయుడు గారు చాలా స్పష్టంగా చాలా విషయాలను గురించి చెప్పారు, నేను ఆ సంఖ్యల, అంకెల వివరాలలోకి వెళ్లదలచుకోలేదు. నేను ఒకటే కోరుతున్నాను. బలహీన వర్గాల వారిని బలహీనంగా చేస్తున్నామా, బలవంతులుగా తయారు చేస్తున్నామా అనేది ఆలోచించాలి. వారిని మనం బలవంతులుగా తయారు చేయదలచుకుంటే ఎటువంటి పౌష్టికాహారం ఇస్తున్నాము, ఇంకా ఎటువంటి చర్యలను చేపడుతున్నామనే విషయం గురించి మనం ఒకసారి ఆత్మావలోకనం చేసుకోవాలి.

సాంఘిక సంక్షేమం గురించి మన ప్రభుత్వం చాలా స్పష్టంగా కొన్ని విషయాలను చెప్పింది. మన ప్రభుత్వం ఇచ్చిన లెక్కల నుంచే ఉదాహరణకు ఒక్క విషయాన్ని చెబుతాను. 2007-08 సంవత్సరానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్ పుస్తకం పేజ్ నెం.65లో పేర్కొన్న విషయం గురించి చెబుతాను. 2001 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ఎస్.సి.లు 1,23,39,496 మంది వున్నారు. ఇది మొత్తం రాష్ట్ర జనాభాలో 16.2 శాతంగా వుంది. 23 జిల్లాలలో వుండే జనాభా శాతాన్ని చూసినపుడు నెల్లూరు జిల్లాలో అత్యధికంగా 22 శాతం, ప్రకాశం జిల్లాలో 21 శాతం, పశ్చిమ గోదావరిలో 12 శాతం, చిత్తూరు జిల్లాలో 18 శాతం, కరీంనగర్ జిల్లాలో 18.6 శాతం, ఆదిలాబాదు జిల్లాలో 18.6 శాతం ఎస్.సి.లు వున్నారని చెప్పారు. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే, తూర్పు గోదావరి జిల్లాలో ఎక్కువ మంది ఎస్.సి.లు వున్నారు. ఇక్కడ మీరు ప్రచురించిన దాంట్లో అసలు ఆ

జిల్లానే తీసివేసారు. ఆ జిల్లాలో 3 ఎస్.సి. నియోజక వర్గాలు వున్నాయి. నెల్లూరులో ఆ పరిస్థితి లేదు. ఎస్.సి. పార్లమెంటరీ సెగ్మెంట్ అమలాపురంలో వుంది.

ఎస్.సి.ల విషయంలో మీరు చేపట్టిన సర్వేలు చాలా దండగ మారిలాగ వున్నాయి, ఎస్.సి.ల మీద అధికారులు వహిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నేను చాలా బాధ పడుతున్నాను. ఒక శాసన సభ్యుడిగా కాదు, ఒక చదువుకున్న వ్యక్తిగా, ఒక సామాన్య పౌరునిగా ఆందోళనతో మాట్లాడుతున్నాను. మా డబ్బులను ఇతరులందరూ కొన్ని వందల సంవత్సరాలుగా, కొన్ని తరాలుగా తినడం వల్ల మా దళిత వర్గాలు ఎంతో నష్టపోయాయి. మా దళితోద్ధరణ నాయకుడు అంబేద్కర్ గారి ద్వారా సంక్రమించిన హక్కుల ద్వారా చట్ట సభలలో మేము ప్రవేశించిన తరువాత కూడా ఇన్ని రకాలైన తప్పులను చూడవలసిన దౌర్భాగ్య పరిస్థితి మాకు ఏర్పడింది.

తూర్పు గోదావరి జిల్లాలో వున్న ఎస్.సి.ల జనాభా ఎంత అనేది ప్రభుత్వం వివరాలను ఇవ్వలేదు. అక్కడ వున్న ఎస్.సి. ఆర్గనైజేషన్స్‌ను దెబ్బ తీయడం కోసం ఈ రకంగా చేస్తున్నారని బాధ పడుతున్నాను. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ మొత్తం మీద అక్షరాస్యత 41.1 శాతం వుండగా ఎస్.సి.లలో అక్షరాస్యతా శాతం 31.55 శాతంగా వుంది. కాని ఎకనామిక్ సర్వేలో, ప్రభుత్వ పరంగా చెప్పేది 64 శాతంగా వుందని పేర్కొనడం జరిగింది. అధికారులు తప్పుడు లెక్కలు ఎందుకు ఇస్తున్నారు? వారు ఇచ్చిన తప్పుడు సమాచారాన్ని ఇక్కడ మంత్రులు చదువుతున్నారు. రోశయ్య గారు స్క్రూటినీ చేయకుండానే అసెంబ్లీకి సమాచారాన్ని పంపిస్తున్న పరిస్థితి వుంటే బడుగు, బలహీన వర్గాల వారు ఏ విధంగా బ్రతకాలో ఆలోచించాలని కోరుతున్నాను. మీరు ఇచ్చిన లెక్కలు కరెక్ట్ కాదు, మీరు ఇచ్చే సెన్సస్ కరెక్ట్ కాదు. అక్షరాస్యత ఎంతో తెలియదు. అటువంటి పరిస్థితులలో మీరు చేసే కేటాయింపులు కరెక్టని ఏ విధంగా భావించాలి, ఏ రకంగా ప్రజలలోకి వెళ్లాలో ప్రభుత్వం చెప్పాలని మనవి చేస్తున్నాను.

ఎస్.సి.లలో అక్షరాస్యతా శాతం 32 శాతం వుందంటే, ఆ సరస్వతీ దేవి బలహీన వర్గాల వారి ఇళ్లలోకి ఎందుకు రావడం లేదని ప్రశ్నిస్తున్నాను. ఆ అక్షరాభ్యాసాన్ని మాకు ఎందుకు నేర్పించడం లేదు ? ఇన్ని దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎస్.సి.లకు కేటాయిస్తున్న డబ్బులు ఎక్కడకు పోతునాయి ? ఈ రాష్ట్రం ఏర్పడినపుడు 49 లక్షల మంది ఎస్.సి. జనాభా ఆంధ్ర ప్రదేశ్‌లో వుంది. అప్పుడే మీరు సరియైన విధంగా డబ్బులు కేటాయించినట్లయితే, మా బాగోగులు మీరు సక్రమమైన పద్ధతులలో పట్టించుకుని వున్నట్లయితే, మేము అప్పుడే బాగు పడే వారము, రిజర్వేషన్ల కోసం కొట్లాడే వారం కాదు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేసి వున్నట్ల,యితే, పాలకులు గిరిజన, హరిజన వర్గాలపై వివక్షత చూపించక వుండి వున్నట్లయితే, నూటికి నూరు శాతం అంబేద్కర్ ఆశించిన విధంగా యావత్ దళిత జాతి అగ్రగామిగా వుండేది. మరి ఆ విధంగా కాకపోవడానికి, ఈనాటి మా దుస్థితికి కారణం పాలకులను అనుకోవాలో, యంత్రాంగాన్ని అనుకోవాలో ఆలోచించమని ఆవేదనతో గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా భూములు లేని నిరుపేదల విషయానికి వస్తే, హరిజనులకు ఇన్ని చేసాము, అన్ని చేసామని చెబుతున్నారు. 1961లో 49 లక్షల మంది ఎస్.సి. జనాభా మన రాష్ట్రంలో వుంటే, 7 లక్షల ఎకరాలలో హరిజనులు వ్యవసాయం చేసారు. కాని 2001వ సంవతరంలో మన రాష్ట్రంలో ఎస్.సి.ల జనాభా 1.23 కోట్లుగా వుంది. అందులో 6 లక్షల మంది వ్యవసాయం చేస్తున్నట్లుగా చూపించారు. ఇక్కడ 1961 నుంచీ 2004

వరకూ 6 లక్షల మందికి భూమి పంపిణీ చేసారని చెంబుతున్నారు. ఆల్‌రెడీ 7 లక్షల మంది వ్యవసాయం చేసే వారు ఇంతకు ముందే వున్నట్లయితే, ఆ తరువాత ప్రభుత్వం 6 లక్షల మందికి పట్టాలు పంచినట్లయితే, మొత్తం 13 లక్షల మంది వ్యవసాయం చేస్తున్నట్లుగా చూపించాలి కదా, అది లేదు. మళ్లీ 6 లక్షల మంది వ్యవసాయదారులను చూపించడం జరిగింది. ప్రభుత్వం సక్రమంగా ఎందుకు భూమి పంపిణీ చేయలేకపోయిందని అడుగుతున్నాను. భారత దేశంలో జనసాంద్రత చదరపు కిలోమీటరుకు 250 మంది వుంటే, దానిని డివైడ్ చేసుకున్నట్లయితే, ఒక్కొక్క వ్యక్తికి 4000 స్క్వేర్ మీటర్లు వస్తాయి. అందులో 40 శాతం ఫారెస్ట్, బంజరు భూములను తీసివేస్తే 2400 స్క్వేర్ మీటర్లు వస్తాయి. అందులో 400 స్క్వేర్ మీటర్లు ఇంటి కోసం తీసివేస్తే, 2000 స్క్వేర్ మీటర్లు వుంటాయి. ఒక కుటుంబంలో నలుగురైదుగురు మనుషులు వుంటారనుకుంటే దాదాపు రెండున్నర ఎకరాల భూమి ప్రతి కుటుంబానికీ రావలసిన అవసరం వుంది.

దానిని దృష్టిలో వుంచుకునే మా టి.ఆర్.ఎస్. పార్టీ, తెలంగాణా రాష్ట్రం ఏర్పడితే దళితులకు 34 ఎకరాలు ఇస్తామనే ఒక ఖచ్చితమైన హామీని ఇవ్వడం జరిగింది. మేము మామూలుగా మాట్లాడడం లేదు, ఒక సామాజిక స్పృహతో మాట్లాడుతున్నాము. అందులో పంట పండించుకుంటే, ఆయకట్టదారుగా వున్నట్లయితే ఏడున్నర క్వింటాళ్ల బియ్యంతో కుటుంబాన్ని పోషించుకునే అవకాశం వుంది.

( శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానం వహించారు )

శాసన సభ ద్వారా అన్ని రాజకీయ పక్షాలలో ఆలోచనను తీసుకొచ్చి, దళిత వర్గాలలో సామాజిక చైతన్యం కోసం, వారి సామాజిక రక్షణ కోసం ఈ శాసన సభలో బడ్జెట్ ద్వారా సాధించాలనే ఆలోచనతో మేము ఇక్కడకు వచ్చాము. లిటరసీని పెంపొందించేందుకు ప్రభుత్వం ఎంత డబ్బును కేటాయించింది ? 2005వ సంవత్సరంలో జీరో అవర్‌లో ఎస్.సి. స్పెషల్ కంపోనెంట్ ప్లాన్ గురించి నేను కొట్లాడాను. మనం ఇందిరమ్మ రాజ్యమని చెప్పుకుంటున్నాము. ఎప్పుడో 1980లో మొదలు పెట్టిన స్పెషల్ కంపోనెంట్ ప్లాన్‌ను ఇందిరమ్మ రాజ్యంలో అమలు చేయమని జీరో అవర్‌లో అడిగితే, అప్పుడు నేను మాట్లాడిన దానికి ఫలితంగా జి.ఒ. ఎంఎస్.17 విడుదల చేయడం జరిగింది. దాని మీదనే రాఘవులు గారు ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నది. ప్రభుత్వం ఎస్.సి. స్పెషల్ కంపోనెంట్ ప్లాన్ ద్వారా ఎందుకు డబ్బులు కేటాయించలేకపోతున్నది ?

9 సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలో రు.10 వేల కోట్లు నష్టపోయామని ఖచ్చితంగా ఆధారాలతో చూపించాము. బ్యాక్‌లాగ్ పోస్టులలో నియామకాలను కాంట్రాక్ట్ పద్ధతులలో చేసి ఎస్.సి.లకు నష్టం కలుగచేసారని నేషనల్ ఎస్.సి. కమీషన్ ముందు చెప్పడం జరిగింది. 2005లో అసెంబ్లీలో కూడా చెప్పడం జరిగింది. జి.ఒ. ఎంఎస్. నెం.17ను విడుదల చేసిన తరువాత ఇక ఫర్దర్‌గా డిస్కస్ చేయవద్దు, 16.2 శాతం ఎస్.సి.లకు, 6 శాతం ఎస్.టి.లకు బడ్జెట్‌లో నిధులను కేటాయించాలి. 789 నెంబర్ అకౌంట్‌కు డబ్బులు మళ్లించి ప్రతి డిపార్ట్‌మెంట్ ద్వారా ఎస్.సి.ల అభివృద్ధికి ఖర్చు చేయాలని చెప్పాము. ఇక్కడ ప్లాన్ బడ్జెట్ ఏమిటి, నాన్ ప్లాన్ బడ్జెట్ ఏమిటి ?

ఇరిగేషన్ కోసం మీరు విడుదల చేస్తున్న డబ్బులు ఏమైపోతున్నాయి ? డివైడ్ చేయని అకౌంట్స్‌ను మీరు ఎందుకు పెడుతున్నారు ? మీరు ఇచ్చిన లెక్కల ప్రకారంగా 8.85 శాతం మాత్రమే బడ్జెట్‌లో మాకు ఇస్తున్నారు. ఇది ఎకనామిక్ సర్వేలో ఇచ్చారు. నేను కోరుతున్నది ఏమిటంటే, స్పెషల్ కంపోనెంట్ ప్లాన్ క్రింద

ఇచ్చే డబ్బులను ఒకే అకౌంట్ క్రింద పెట్టి, ఒక నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేసి ఎస్.సి.ల అభివృద్ధికి ఎందుకు న్యాయం చేయలేకపోతున్నారు ? సి.ఎం. గారు మొన్న చెప్పారు, మహారాష్ట్ర రాష్ట్రానికి ఒక టీమ్‌ను పంపించి అధ్యయనం చేయిస్తామని చెప్పారు. నేను కోరేది ఏమిటంటే, అది 610 జి.ఒ. లాగా 21 సంవత్సరాల పాటు కొనసాగి, గిన్నిస్ బుక్‌లోకి ఎక్కే విధంగా కాకుండా ఎస్.సి.ల అభ్యున్నతి కోసం స్పెషల్ కంపోనెంట్ ప్లాన్‌ను నూటికి నూరు శాతం ఇంప్లిమెంట్ చేయాలంటే, చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం వుంది.

మొత్తం రు.32000 కోట్లలో ఎస్.సి.లకు 16.2 శాతం చొప్పున దాదాపుగా 5300 కోట్లు వస్తాయి. ఆ విధంగా ప్రతి సంవత్సరం రు.5300 చొప్పున 5 సంవత్సరాలు ఖర్చు చేసినట్లయితే ఆంధ్ర ప్రదేశ్‌లో వుండే హరిజన, గిరిజన, బడుగు బలహీన వర్గాల వారందరూ బాగుపడతారు. మళ్లీ ప్రభుత్వం నిధులను కేటాయించినా, కేటాయించకపోయినా వారి కాళ్ల మీద వారు నిలబడే అవకాశం వుంటుంది కాబట్టి చట్ట పరంగా, రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వం నిధులను కేటాయించాలని, డబ్బులను 789 అకౌంట్‌కు మళ్లించి నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.
మ.12.10

దళితుల అభివృద్ధి గురించి ఏ ప్రభుత్వాలు ఏమి మాట్లాడినా, ఏ పార్టీలు ఏమి మాట్లాడినా, మాకు శ్వేత పత్రాలను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. హరిజనుల మీద వారు ప్రేమను ఒలకపోసినప్పటికీ, వాస్తవాలు అందుకు భిన్నంగా వున్నాయి కాబట్టి ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని కోరుతున్నాను. జల యజ్ఞంలో దాదాపుగా రు.46000 కోట్లు ఖర్చు కాబడుతున్నాయి. జల యజ్ఞం ద్వారా ఎన్ని ప్రాజక్టులను కట్టినప్పటికీ, మాకు ఒక్క ఎకరానికి కూడా ఉపయోగం లేదు, ఒక చుక్క నీరు కూడా మా పొలాలలో పారే అవకాశం లేదు. కాబట్టి ఆ డబ్బులను డివైడ్ చేసి, ఇందిరా క్రాంతి పథకం అంటారో, ఇందిర ప్రభ కార్యక్రమం అంటారో తెలియదు కాని, మా గ్రామాలలో భూమిని డవలప్ చేసుకోవడం కోసం ఇవ్వండి.

ఆ డబ్బులను డ్రిప్ ఇరిగేషన్ పెట్టుకోవడానికి, బావులను త్రవ్వుకోవడానికి ఖర్చు చేయండి. ప్రాజక్టులను కట్టుకునే డబ్బులలో మా వాటాను మాకు ఇచ్చి న్యాయం చేయండి. ఎందుకంటే ఆ పథకాల వల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు సుమారు రు.5000 కోట్లు వస్తే, అందులో మాకు ఖర్చు చేసింది కేవలం రు.82 కోట్లు మాత్రమే. ఈ డబ్బులు మళ్లీ వెనుకకు పోయే పరిస్థితి వుంది. ఆ దామాషాలో మీరు నిధులను మాకు ఇవ్వకపోవడం వల్ల మాకు నష్టం జరుగుతోంది. సామాజికంగా వ్యత్యాసం వస్తోంది, ప్రాంతాలలో వ్యత్యాసం వస్తోంది. నేను ఎందుకు చెబుతున్నానంటే, 1951 కంటే ముందు మన రాష్ట్రంలో కాని, మన దేశంలో కాని వున్న వారికి ప్రకృతి సహజమైన ఆహారం దొరికేది. 1993 తరువాత, ఒక ఇంటర్నేషనల్ సర్వే ప్రకారం మనుషులు 3 ఇంచిలు తక్కువ హైట్ పెరుగుతున్నారట. పుట్టిన వారికందరికీ సరియైన ఆహారం లేకపోవడం వల్ల సరియైన భద్రత లేకపోవడం వల్ల 3 ఇంచిలు తక్కువ ఎత్తులో మనం వున్నాము.

మనకు కేటాయించిన వనరులు, ఆ డబ్బులు టార్గెటెడ్ గ్రూప్‌లకు చేరే అవకాశం రావడం లేదు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మేము రాజ్యాంగ బద్ధంగా, మానవతా దృక్పథంతో అమలు చేయాలని కోరుతున్నాము తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను. యునెస్కో వారు కాని, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కాని, త్రాగు నీరు ప్రాథమిక హక్కు అంటున్నారు. ఈ హక్కు మన రాజ్యాంగ అధికరణ 21 క్రిందకు వస్తోంది. సరియైన త్రాగు నీరు లేక నల్గొండ జిల్లా ప్రజలు ఫ్లోరైడ్ బారిన పడి 15 నిమిషాలు కూడా

నడవలేని పరిస్థితులలో వున్నారు. త్రాగే నీరే కాకుండా, భూమిలో వేసుకున్న పంటల ద్వారా కూడా మాకు విషం వస్తోంది. తల్లి పాలల్లో విషం వస్తోంది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి, మేము అడుక్కోవలసిన అవసరం లేదు.

రాజ్యాంగబద్ధంగా బ్రతకడానికి కావలసిన హక్కును మేము కోరుతున్నాము. 200 టి.ఎం.సి.ల కృష్ణా జలాలు సముద్రంలోకి కలిసిపోతున్నాయని చెబుతున్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా వరదనీరు ఏ రకంగా పోతున్నదని చెబుతున్నారో, ఆ రకంగానే, ఆ నీటిని మళ్లించి, నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్‌ను నిర్మూలించడానికి డబ్బులు కేటాయించండి. మేము బలహీన వర్గాల వారికి న్యాయం చేయమని కోరుతున్నాను. తినే తిండి ద్వారా ఆ జబ్బు వస్తోంది. ఒక దొరకో, పటేల్‌కో ఫ్లోరోసిస్ రావడం లేదు. గిరిజనులు, హరిజనులు, బడుగు వర్గాల వారికి మాత్రమే వస్తోంది. చేతులు, కాళ్లు, వంకరపోతున్నాయి. నోట్లో పళ్లు సరిగ్గా లేక నవ్వలేకపోతున్నారు కూడా.

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మేము 10,000 కోట్లు నష్టపోయాము, ఇప్పుడు 3000 వేల కోట్లు నష్టపోతున్నాము. జలయజ్ఞంలో దాదాపుగా రు.10000 కోట్లు పోతున్నాయి. ఇవన్నీ మా దళితుల అభివృద్ధికి ఖర్చు చేస్తే మేము ఎంతో అభివృద్ధి చెందేవారం.

ఇక బి.సి. వెల్ఫేర్ గురించి చెప్పాల్సి వస్తే, నాయీ బ్రాహ్మణ సంఘాలకు సహకారం అందించే కార్యక్రమాలు 1989 నుంచీ మొదలు పెట్టారు. డోలు, సన్నాయి వాయించడంలో శిక్షణనిచ్చి, రు.500 స్టయిపెండ్ ఇస్తామని చెప్పి రాష్ట్రంలో 3 సెంటర్లను, చిత్తూరు, అనంతపురం జిల్లాలలోనూ, రంగారెడ్డి జిల్లాలోని నాగోల్‌లోనూ పెట్టారు. చిత్తూరు, అనంతపురం జిల్లాలలో ఆ సెంటర్లు వున్నాయి కాని, నాగోల్‌లో వున్న దానిని మూసివేసారు. ఎందుకు మూసివేసారంటే అభ్యర్థుల నుంచి స్పందన లే దని. మరి దానిని ప్రాంతీయ వివక్ష అనుకోవాలో ఇంకేమి అనుకోవాలో అర్థం కావడం లేదు, దానిని ప్రభుత్వ విజ్ఞతకే వదిలిపెడుతున్నాను.

రజక సమాఖ్యను 1982లో మొదలు పెట్టారు. ఈ బడ్జెట్‌లో 45 దోభీఘాట్‌లను ఇస్తామని చెప్పారు. 2004-05లో నా నియోజక వర్గంలో 5 మాత్రమే ఇచ్చారు. ఆ కార్యక్రమం అడ్రస్ లేకుండా పోయింది. ఎందుకు చెబుతున్నానంటే, కాగితాల మీద పైసలు చూపుతున్నారు కాని, వాస్తవంగా ప్రజలకు అవి చేరడం లేదు. ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోంది. బలహీన వర్గాల వారికి ఈ ప్రభుత్వం వ్యతిరేకమని తెలుగుదేశం పార్టీ వారు అంటున్నారు. మేము అనుకుంటున్నాం, ఈ ప్రభుత్వం ద్వారా న్యాయం చేయడానికి మేము వేలెత్తి చూపుతున్నాము.

బి.సి.ల సంక్షేమం కోసం చాలా పనులు చేస్తున్నామని చెబుతున్నా, చేనేత కార్మికులు ఇంకా ఆకలి చావులతో చనిపోతున్నారు. బ్రిటిష్ వారికి బట్ట నేసి చూపింది మన వారు. అగ్గిపెట్టెలో పట్టే చీరను నేసి చూపింది మన వారు. అటువంటి వారు పట్టెడన్నం లేక ఆత్మహత్యలు చేసుకునే దుర్భర పరిస్థితులలోకి ఎందుకు వచ్చారు ? చెప్పులు కుట్టే ఛండాలమైన వృత్తి వద్దని, అంటరాని వారుగా దూరం పెడుతున్నారని అంటున్నారు కాని, ఆ చెప్పులు కుట్టించుకునే దానికి టాటాలు, బిర్లాలు పోటీ పడుతున్నారు. కాని మా కులాలు ఎందుకు పోవడం లేదని దళిత సోదరులు ప్రశ్నిస్తున్నారు.

ఇక 7వ తరగతి వరకూ చదువుకునే విద్యార్థులకు, హాస్టల్లో వుండే వారికి మూడు పూటలా తిండి పెట్టేందుకు రు.8/- రోజుకు ఇవ్వడం జరుగుతోంది. అంత చాలీ చాలని మొత్తంతో వారికి పెట్టే తిండి ఎట్లా వుంటుందో ఆలోచించండి. అటువంటపుడు వారు కాన్‌సన్‌ట్రేట్ చేసి, పుస్తకాలపై శ్రద్ధ పెట్టే అవకాశం వస్తుందా ? 8 నుంచి 10వ తరగతి వరకూ చదువుకునే వారికి హాస్టలర్స్‌కు రోజుకు రు.11, 12 ఇచ్చే పరిస్థితి వుంది. ప్రొఫెషనల్ కళాశాలల్లో చదువుకునే వారికి రోజూ ఇస్తున్నట్లుగా చికెన్, మటన్‌లు పెట్టమని నేను మాట్లాడడం లేదు. ఎదిగే వయసులలో పౌష్టికాహారం ఇచ్చినట్లయితే చదువుకునే వారికి మంచి బంగారు భవిష్యత్తు వుంటుంది. అట్లా కాకుండా చింతపండు పులుసు, కారం నీరు పెడితే, వారు ఏ రకంగా ఇతరులతో పోటీ పడతారు ? గ్రామీణ ప్రాంతాలలో అన్నీ మూసివేసే పరిస్థితులు వస్తున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలపై ఆధారపడే పంస్థితి వస్తోంది. అందుకని వారికి ఈ బడ్జెట్ కేటాయింపులు సరిపోవు.

జనాభాకు అనుగుణంగా బలహీన వర్గాల వారికి కేటాయింపులు పెట్టాలి. కేటాయించిన వాటికి కోత పెట్టకుండా, డైవర్షన్ చేయకుండా ఈ పనులు చేస్తే బాగుంటుంది. మా జిల్లాలో బి.సి. కార్పొరేషన్‌కు చేసిన కేటాయింపులు రు.17.34 లక్షలు. ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్‌కూ, ఎంప్లాయీస్‌కూ ఖర్చు చేస్తున్నట్లుగా ప్రభుత్వం ప్రజలకు చెప్పుకోవడం కోసం కాకుండా నిజమైన బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం ఖర్చు చేయాలి. సంక్షేమమంటే, వారు మౌలికంగా అభివృద్ధి చెందాలి.

మ.12,20

ప్రపంచంలో వారు కూడా పోటీ పడడం కోసం వారి జీవన విధానాలు మార్చుకునే విధంగా అవకాశం కల్పించాలని ఆ పద్ధతిలో ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎస్‌సి., ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులు ఉన్నాయి. 50,000 వరకూ దగ్గర దగ్గర వెనకబడ్డారు. ఎంతో నష్టపోతున్నాము. బలహీనవర్గాలు, ఎస్.సి., ఎస్.టి.,వారు ఎందుకు నష్టపోవాలి. వారికి ప్రమోషన్ రావడం లేదు. ఉన్నదల్లా మొత్తం అటెండర్స్. హైలెవెల్ పోస్టులలో వంక రటింకరగా నడుపుతున్నారు. రాజ్యాంగబద్ధంగా జరగవలసినవి ఉల్లంగిస్తూ ఉంటే ఎలా? తెలుగుదేశం పార్టీ 9 సంవత్సరాల కాలంలో, బడ్జెట్‌కి సంబంధించి సంక్షేమ రంగానికి కేటాయించింది ఖర్చులు, వివరాలు ఉన్నాయి. గిరిజన సంక్షేమానికి రు.535 కోట్లు కేటాయించి రు.496.2 కోట్లు ఖర్చు చేశారు. 2005-06కి రు.642.85 కోట్లు కేటాయించి రు.471.3 కోట్లు ఖర్చు చేశారు. ఇదే విధంగా, ఈబడ్జెట్‌లో రు.670 కోట్లు కేటాయించి రు.237 కోట్లు మాత్రమే ఉపయోగించారు. కాంగ్రెస్ పాలనలో ఇక్కడున్న ప్రజలకు న్యాయం జరగాలనీ, దళితుల, గిరిజనుల విషయంలో రాజ్యాంగబద్ధంగా అంబేద్కర్ స్ఫూర్తితో నడవాలని కోరుతున్నాను. ఇక వికలాంగుల విషయం చూస్తే, 40 శాతం ఉంటేనే వారికి అవకాశం. కావాలని ప్రతీ వికలాంగుడు అడుక్కోరు కాబట్టి వారికి ప్రియారిటి బేసిస్‌లో ఇవ్వమంటున్నాను. ఫిక్స్‌డ్‌గా 40,50,60 శాతం కాకుండా వీరికి న్యాయం చేయడం కోసం చూడాలని కోరుతున్నాను. పేదవారికి, మహిళల కోసం ఎస్.సి., బడుగు వర్గాల కోసం మేలు చేయాలని కోరుతున్నాను. వీరికి సంబంధించి చేసిన మేలు గురించి శ్వేత పత్రం విడుదల చేస్తే అందరికి తెలుస్తుంది. చివరగా ఇందిరమ్మ గృహాలకు మూడు రంగులు వేస్తున్నారు. ఇన్ని లక్షలు పెడతామంటున్నారు. తెలుగుదేశం వారిని పచ్చరంగు వేసుకోమనండి. మిగతా ఇళ్లు దాని ప్రకారంగా చేయమనండి. హౌజింగ్

కుంభకోణాలు జరుగుతాయి. కాబట్టి ఎస్.సిలకు, ఎస్.టిలకు సంబంధించినవాటికి శ్వేత పత్రం విడుదల చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత): అధ్యక్షా, 2007-08 సంవత్సరం బడ్జట్‌లోని డిమాండ్స్ మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా తమకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. బడ్జట్ అనేది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దే ప్రక్రియ. ఆదాయ వ్యయాలు, కేటాయింపులూ, లోటూ అన్నీ కోట్ల రూపాయల్లోనే. ఒకవైపు వడ్డనలూ, మరొకవైపు రాయితీలు ఈ రెంటినీ సమతుల్యం చేస్తూ ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది.

ఒక యాజమాని తన కుటుంబ ఆర్థిక స్థితిని చక్కదిద్దడానికి ఎంతగా తాపత్రయపడతారో మన ఆర్థిక మంత్రి శ్రీ రోషయ్యగారు కూడా సామాన్య ప్రజలపై భారం పడకుండా ఉండేలా కృషి చేశారనేది ఎవరూ కాదనలేని నిజం. ప్రతీ గుండెలో శాంతి, సంతృప్తి, ప్రతి గడపలో సౌభాగ్యం, సంతోషం అదే మా లక్ష్యమంటూ ప్రతిన బూనిన గౌ.ముఖ్యమంత్రిగారి ఆకాంక్ష ఇక్కడ ప్రతిఫలిస్తోంది. తన సుదీర్ఘ పాదయాత్ర సందర్భంగా ఎందరో పేదవాళ్లని, చితికిన బ్రతుకులను చూసి, చలించి ఒక రాజకీయ నాయకుడిగాకాక మనసున్న మనిషిగా తల్లడిల్లారు డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు. పూరిగుడిసెల్లోని ప్రజల బ్రతుకులు ఎంతో దుర్భరంగా ఉండటం చూశారాయన. ఒక వైపు పెనుగాలలతో పైకప్పులు ఎగిరి పోతాయనే భయం మరోవంక వేసవి వస్తే అగ్ని భయం, ఇక వర్షాకాలంలో గుడిసెలు కుప్పకూలుతాయనే భయం. ఇలా ఎండకుఎండి, వానకు తడిసి అనుక్షణం భయం గుప్పిట్లో బ్రతకాల్సిన దుస్థితిలో ప్రజలున్నారు. అందుకే పేదల సంక్షేమానికి మొదటి మెట్టు పక్కా ఇళ్ల నిర్మాణంఅన్న ఆలోచన చేశారు మన ముఖ్యమంత్రిగారు. పేదవానికి స్వంత ఇల్లనేది ఓ అందమైన కల. ఇల్లు కట్టిచూడు, పెళ్లి చేసి చూడు అన్నారు. అంటే ఇల్లు కట్టడమనేది శ్రమతోనే కాదు, ఖర్చుతో కూడుకున్న పని కూడా. మనిషికి జీవించడానికిగాను నీరు ఎంత అవసరమో బ్రతకడానికి కూడు, గూడు కూడా అంతే అవసరమన్న నిజాన్ని గ్రహించబట్టే ఎక్కడా పూరిగుడిసె న్నది లేకుండా చేయడానికి ఎన్ని కోట్లైనా ఖర్చు చేయాలనుకున్నారు ముఖ్యమంత్రిగారు.

అధ్యక్షా, గొప్ప కార్యాలు ఏ ఒక్క రోజులోనో, ఏడాదిలోనో సాధించేవి కావు. వాటి సాధనకు కార్యాచరణా, ధృడ సంకల్పం కావాలి. అభివృద్ధిని అంకెల్లో కాదు, ఆచరణలో చేసి చూపించాలనుకున్నారు. ఇందిరమ్మ ఆదర్శగ్రామాల పేరిట పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టారు. మనిషికి స్వంత ఇల్లంటూ ఉంటే నాది, నా ఆస్తి, నా సొంతం అన్న భావం కలుగుతుంది. అంతేకాదు, మనిషికి ఇల్లనేది ఓ రక్షణ, నిశ్చింత, భద్రత. గత ప్రభుత్వ హయాంలో ఇల్లు కావాలంటే, కాళ్లరిగేలా తిరిగినా తమ వాళ్లకుతప్ప మిగిలిన వాళ్లకు మంజూరు చేసేవాళ్లు కాదు. మరి ఈ రోజు పరిస్థితి చూస్తే, ఇల్లు కావాలి, మాకు ఇల్లు లేదని అడిగిన ప్రతీ పేద వానికీ ఏ పార్టీ వారైనాసరే, ఖచ్చితంగా ఇల్లివాలనేదే ముఖ్యమంత్రిగారి ఆదేశం.

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 8 సంవత్సరాల 8 నలల 13 రోజుల్లో హౌజింగ్ ప్రోగ్రాం క్రింద స్టేట్ సబ్సిడి, సెంట్రల్ సబ్సిడి మరియు లోన్స్ అన్నీ కలిపి మొత్తం రు.4,747.5 కోట్లతో 51,849 ఇళ్లకు కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 2 సంవత్సరాల 9 నెలల్లో స్టేట్ సబ్సిడీ, సెంట్రల్ సబ్సిడీ మరియు లోన్స్ మొత్తం కలిపి రు.3,183.16 లక్షలతో 16,66,503 ఇళ్లను కట్టుకోవడానికి మంజూరు చేయడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో ఒక ఇంటికి ముందు రు.12,500, తరువాత రు.17,500 ఇచ్చేవారు.

మరి ఇప్పుడు ముందుగా రు.22,500, ఆ తరువాత ఇంకా సరిపోదంటే రు.31,200 ఒక్కో ఇంటికిస్తూ, ఇంటితోపాటు తప్పక మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా మరో రు.10,000 రుణాలు అందించే ఏర్పాటు చేశారు. కట్టుకోడానికి స్థలం లేదంటే, ఇంటి ముందు మరుగుదొడ్లు నిర్మించడం వల్ల ఇంటివాళ్లకు సౌకర్యంగా ఉండటమేకాదు, రోగాల బారిన పడకుండా కూడా తప్పించుకుంటారు. ప్రతి ఒక్కరికీ పక్కా ఇళ్లు ఎంత అవసరమో గుర్తించి 2007-08 బడ్జట్‌లో గృహ నిర్మాణానికి 299 శాతం పెంచి రు.5,443 కోట్లు కేటాయించడం జరిగింది.

గ్రామీణ శాశ్వత గృహ నిర్మాణం, పట్టణశాశ్వత గృహ నిర్మాణం, ఇందిరా ఆవాస్ యోజన, జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ మిషన్, సమగ్ర గృహ నిర్మాణం, మురికివాడల అభివృద్ధి కార్యక్రమం, ఇందిరమ్మగృహాలు మొదలైన కార్యక్రమాలు విజయవంతంగా జరిగేటట్లు చర్యలు చేపట్టడం జరుగుతోంది. బలహీనవర్గాల గృహ నిర్మాణ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమం. ఈ కార్యక్రమాలన్నింటిని సక్రమంగా జిల్లా కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మేనేజర్ల పర్యవేక్షణలో జరపాలని సూచించారు. రెండు మండలాల్లో ఒక ఏ.ఇ.,ని, ప్రతి మండలానికి ఒక వర్క్ ఇన్స్‌పెక్టర్‌ని నియమించి ఈప్రోగ్రామ్‌ని విజయవంతంగా చేసే ఏర్పాట్లు చేయడం జరిగింది. అంతేకాకుండా, ఎస్.ఎఫ్.సి., టి.ఎఫ్.సి.,ల క్రింద శానిటేషన్ ప్రోగ్రామ్‌కి రు.497.88 లక్షలు కూడా సెంట్రల్ గవర్నమెంట్ నుండి మంజూరు చేయడం జరిగింది. ఇంత కమిట్‌మెంట్‌తో ఈ ప్రభుత్వం పని చేస్తున్నా ప్రతిపక్షాలు మాత్రం అభివృద్ధిని చూడరు.

మ.12.30

అభివృద్ధిని గూర్చి వినం అన్నట్లుగా అబద్దాలనే నిజాలుగా భూతద్దంలో చూపించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నాను.

అధ్యక్షా, అబద్ధానికి నోరు పెద్దదంటారు. ముఖ్యమంత్రి గారు ఎంతో ఉన్నతమైన ఆశయాలతో, అన్ని వర్గాల పేద ప్రజలకు న్యాయం చేయాలని చూస్తూ, సంక్షేమానికి మొదటి మెట్టుగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడితే, తామాపని చేయలేకపోయామన్న అసూయతో, ఇంకా చెప్పాలంటే కాస్తంత బాధతో నిజాలను అబద్దాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. మంచి పని చేసే గుణం నీలో లేకపోయినా, ఎదుటి వాడు మంచి చేస్తుంటే మెచ్చుకొనే మనసైనా ఉండాలి. అదీ లేకపోయినా, కనీసం మౌనంగా ఉండాలే కానీ, వక్రీకరించే ప్రయత్నం చేయడం దారుణం అన్నాడో మహానుభావుడు. ప్రతిపక్షంలో ఉన్నంత మాత్రాన ప్రతి దాన్నీ పచ్చకామెర్ల కళ్లతో చూడాలనుకోవడం, ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపడం ఎంత వరకు సమంజసం. ఎంత మంచి చేనులో అయినా కలుపు మొక్కలు పెరగడం సహజం. పెద్ద ప్రోగ్రామ్ పెట్టుకొన్నప్పుడు చిన్న చిన్న తప్పులు దొర్లినపుడు నిజమైన ప్రతిపక్షంగా సూచనలు ఇస్తే ఈ ప్రభుత్వం వాటిని అంగీకరిస్తుంది. మీలైతే మంచి సూచనలు ఇవ్వండి. అన్ని విషయాలను వక్రీకరించి తప్పుడు భావంలో చెప్పడం సరికాదని తెలియజేస్తున్నాను. అణగారిన వర్గాలపై మీకు ప్రేమ ఉంటే మంచి సూచనలు ఇవ్వాలని కోరుతున్నాము.

పవిత్ర ఆశయంతో మనందరం ప్రజల కోసం పనిచేద్దాము. సంక్షేమమే ధ్యేయంగా, నిరుపేదల జీవితాల్లో వెలుగునింపాలన్నదే ముఖ్య మంత్రి గారి ఆలోచన అని తెలియజేస్తున్నాను. ఆశయాలు అందరికీ ఉంటాయి కానీ, వాటిని ఆచరణలో పెట్టడం అందరికీ సాధ్యం కాదు. డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి

నాయకత్వంలో సాంఘీక సంక్షేమ శాఖకు నూతన జవసత్వాలు వచ్చాయనడం అతిశయోక్తి కాదు. సంక్షేమ రంగానికి గత బడ్జెట్‌లో రూ. 3237 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత బడ్జెట్‌లో 4057 కోట్లు కేటాయించడం ముదావహం. ఎన్నడూ లేని విధంగా వసతి గృహ బోర్డర్ల మెస్ ఛార్జీలు 25% పెంచడం జరిగింది. ఆరోగ్యమే మహా భాగ్యం అని తలచి విద్యార్థులకు భోజనంలో ఇడ్లీ, కిచిడీ, పులిహోరలతోబాటు పౌష్టికాహారం కూడా ఇస్తున్నారు. బడుగు వర్గాల వసతి గృహాలకూ ప్రభుత్వ భవనాలు సమకూరుస్తున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు అన్ని సబ్జెక్ట్స్‌లో ట్యూషన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. వసతి గృహాలు మరియు గురుకుల పాఠశాలల నిర్వహణకు బడ్జెట్‌లో రూ. 532.13కోట్లు కేటాయించడం జరిగింది. దళితుల అభ్యున్నతి కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న మన గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారనడం అతిశయోక్తి కాదు. మన సమాజంలో అంతర్భాగమైన దళితుల పట్ల వివక్షతను చూపరాదు. సాంఘీకంగా, ఆర్థికంగా వారిని పైకి తీసుకురావాలన్న ఆలోచనతో, మూడవ తరగతి నుండి 7వ తరగతి వరకూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నెలకు రూ. 338 లు, 8వతరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు నెలకు రూ.412గా మెస్ ఛార్జీలు మంజూరు చేయడం జరిగింది. అదేక్రమంలో సబ్బులు, నూనెల కొనుగోలు నిమిత్తం రూ.25, రూ.40లు మంజూరు చేయబడినవి. ఈ రెండేళ్లలో కొత్తగా షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల కోసం బాలికల వసతి గృహాలను ప్రారంభించడం జరిగింది. రాష్ట్రంలో పోస్ట్ మెట్రిక్ విద్యను అభ్యసిస్తున్న 4,21,972 మంది ఎస్.సి. విద్యార్థులకు, రూ. 309.00కోట్లు స్కాలర్‌షిప్స్ మంజూరు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వంలో గిరిజన సంక్షేమం కోసం బడ్జెటులో రూ.719.24 కోట్లు కేటాయించడం జరిగింది. మారుమూల ప్రాంతాల్లో గిరిజనుల కోసం ఆరు గురకుల జూనియర్ కళాశాలలను ప్రారంభించడం జరిగింది. మారుమూల ప్రాంతాలలో వంద బాలికల ఉన్నత పాఠశాలలకు భవన సదుపాయం కల్పించబడుతుంది. 1,50,000 బీద గిరిజన కుటుంబాలకు, వివిధ ఆర్థికాభివృద్ధి పథకాలు మంజూరు అవుతాయి. ప్రస్తుతం నిర్మాతంలో ఉన్న మూడు మినీ హైడల్ ప్రాజెక్టులు కాక అదనంగా మళ్లీ మరో మూడు మినీ హైడల్ ప్రాజెక్టులు మంజూరు చేసే ప్రయత్నం చేస్తుంటే ఈ ప్రభుత్వానికి షెడ్యూల్డు కులాలు మరియు తెగలను పైకి తీసుకురావాలన్న ఆలోచనను బలపరుస్తోందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, బడుగు, బలహీన వర్గాల వారికి ఏదైనా మేలు జరిగిందంటే అది కేవలం కాంగ్రెస్ హయాంలోనే జరిగింది.

(సభలో చాలా మంది సభ్యులు చప్పట్లు చరిచారు)

గరీభీ హ టావో అన్న నినాదంతో స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ గారు శ్రమిస్తే, రాష్ట్రంలోని బి.సి.లకు రిజర్వేషన్‌లు కల్పించడానికి జలగం వెంగళరావు గారు శ్రమించారు. 1992-93వ సంవత్సరంలో గ్రామ పంచాయతీలలో బి.సి.లకు రిజరేషన్ 20 నుండి 34 శాతానికి పెంచిన ఘనత శ్రీ విజయభాస్కరరెడ్డి గారిది కాదా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, అన్నీ ఉన్న ఆకు అణిగిమణిగి ఉంటుందట, ఏమీ లేని ఆకే ఎగిరెగిరి పడుతుందనీ అందరికీ తెలుసు. బి.సి. లకు అయం గత ప్రభుత్వ హయాంలో అసలు జరుగలేదు అని వీరు చెప్పుకంటున్నారు. మరి వీరు బి.సి. విద్యార్థుల కోసం కనీసం ఒక కొత్త హాస్టలైనా మంజూరు చేశారా అని ప్రశ్నిస్తున్నాను. 2007-08 సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ కొరకు ప్లాన్, నాన్ ప్లాన్‌లో కేంద్ర నిధులతో కలిపి రూ.204కోట్లు కేటాయించడమే బి.సి.ల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషికి నిదర్శనమని తెలియజేస్తున్నాను. ట్యూషన్ ఫీజు

రీఇంబర్స్‌మెంట్ కొరకు మొత్తం 37.40 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలకు స్వంత భవనాలు సమకూర్చుకోవడం కోసం రూ.15.55 కోట్లు కేటాయించబడ్డాయని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మతమనే ముసుగులో వ్యక్తుల మధ్య కక్షలు పెరిగి, దేశాభివద్ధి కుంటుపడుతుందని ఏనాడో గ్రహించిన మహాత్మా గాంధీ కులమతాలకు అతీతమైన సమాజం కావాలని కలలు కన్నారు. సరిగ్గా అవే భావాలతో ప్రజా సంక్షేమం కొరకు పాటు పడుతున్న డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు, ముస్లీంల జీవన ప్రమాణాన్ని పెంచడానికి కృషి చేస్తూ, ముస్లీలకు రిజర్వేషన్ కల్పిండం జరిగింది. 2003-04 సంవత్సరంలో 57,099 మందికి రూ.299లక్షలు బడ్జెటు మంజూరు కాగా, 2004-05వ లో 69,434 మందికి రూ.319 లక్షలు కాంగ్రెస్ పార్టీ హయాంలో మంజూరు చేయడం జరిగింది. 2005-06వ సంవత్సరానికి వచ్చే సరికి 82,253 మందికి రూ.432లక్షలు కేటాయించగా, 2006-07వ సంవత్సరం నాటికది రూ.586.50గా పెంచడం జరిగింది. కంప్యూటర్ ఎడ్యుకేషన్‌లో ట్రెయినింగ్, పోస్ట్‌మెట్రిక్ మరియు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఇవ్వడం లాంటి ఎన్నో సహాయాలు అందిస్తూ, ముస్లీమ్స్‌ని ఉన్నతులుగా మార్చడానికి ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. వృద్ధాప్య మరియు వితంతు పెన్షన్‌కి గాను నిధులను మంజూరు చేయడం జరిగింది. The hand that rocks the cradle rules the world అన్న సామెతను నిజం చేస్తూ, ఈరోజు మహిళ సంఘాలు అన్నివిధాల పైకి వస్తున్నాయి. అందుకు ముఖ్య కారణం మన ముఖ్యమంత్రి డా. రాజశేఖరరెడ్డి గారు అందిస్తున్న చేయూతే అని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఎన్నికల ముందు మీరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆ పార్టీ మిమ్మల్ని నాశనం చేస్తుంది., మహిళా సంఘాలంటూ ఉండవు అన్నారు. ఈ రోజు మహిళా సంఘాలు ప్రతి విషయంలో ముందుకు వెళుతు, కేవలం సభలకే పరిమితం కాకుండా, స్వయం కృషితో పైకి రావడానికి మన ప్రభుత్వం అన్ని విషయాల్లో కూడా చర్యలు తీసుకొంటోంది.

మ. 12.40

1950 దశకంలో ఈ శాఖను ఏర్పాటు చేయడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో పేరుకు ఉమన్ డెవలప్‌మెంట్ అంటూ ప్రచారంతో హోరెత్తించినా ఈ శాఖ విధులు నిధులను ఇతర శాఖలకు బదలాయించి మొత్తం శాఖను నిర్వీర్యం చేసిందనడం అతిశయోక్తి కాదు. ఒక విధంగా చెప్పాలంటే ఈ శాఖ నుంచి మహిళా సంక్షేమం దారి మళ్లిందనే చెప్పాలి. డిఆర్‌డిఏ, వెలుగు ఇలా కొత్త శాఖలు పుట్టుకొచ్చి విధులు, నిధులు, అధికారాలు లాక్కొని మహిళా సంక్షేమ శాఖను నిర్వీర్యం చేశాయి.

ఇందిరా క్రాంతి పథం పేదలు, నిరుపేదల జీవన ప్రమాణాలను, జీవనోపాధులను మెరుగు పరచడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తుంది. మహిళల అభివృద్ధికోసం ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న చొరవతో, బ్యాంకు ఋణాలు పెద్ద ఎత్తున పెరిగాయి. బ్యాంకులన్నీ కలిపి 2006-07 వ సంవత్సరంలో మొదటి 3 నెలల్లో 36,8721 సంఘాలకు రూ. 248 కోట్ల ఋణాలను అందించాయి. 2007 మార్చి నాటికి రూ. 3 వేల కోట్లు బ్యాంకు ఋణాలను ఇప్పించాలనేది ప్రభుత్వ లక్ష్యం . ఇదీ రాజశేఖర రెడ్డి గారి కమిట్‌మెంట్.

మొత్తం భారత దేశంలోనే అన్ని స్వయం సహాయ సంఘాలకూ అన్ని బ్యాంకులూ కలిపి అందిస్తున్న ఋణాల మొత్తంలో 40 శాతం వాటాను ఆక్రమించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే అగ్రగామిగా ఉందనడానికి

కారణం ఈ ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యలు. ఆ తీసుకున్న చర్యల పర్యవసానం వల్లనే ఇది సాధ్యం అయింది.

ఇందిరా క్రాంతి పథం ద్వారా మార్కెటింగ్ కార్యకలాపాలు ఈ ఆర్థిక సంవత్సరంలో గణనీయంగా పెరిగాయి. కందులు, సోయా, వేప గింజలు, మొక్క జొన్న , నువ్వులు, వేరుశెనగ, పసుపు, జీడిపప్పు, నిమ్మ వంటి అనేక రకాల పంటల దిగుబడులను కొనుగోలు చేసి మహిళా సమాఖ్యలు అమ్మడం ద్వారా రైతులకు కూడా పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందుతున్నాయి.

4,72,718 కుటుంబాలకు ఈ వ్యాపారాల వల్ల లాభం చేకూరింది. 520 మండల సమాఖ్యలు ఈ కార్యక్రమాల ద్వారా లాభ పడుతున్నారు అన్నది నిజంగా నిజం .

అధ్యక్షా, ఒకప్పుడు మహిళా సమాఖ్యల్ని మీటింగులకే పరిమితం చేశారు. ఈ రోజు ప్రతి మహిళా స్వయం
కృషితో అభివృద్ధిని సాధిస్తున్నది. అందుకు కారణం నిజంగా ఈ ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలే అని నేను తెలియజేస్తున్నాను.

చివరగా ఒక్క మాట. " గంధాన్ని గాని, బంగారాన్ని గానీ ఏమి చేసినా వాటి గుణం మారదు. అదే విధంగా , ఉత్తముడికి ఎన్ని కష్టాలు వచ్చినా అతని ఉత్తమ గుణం మారదు. " అలాగే ప్రతిపక్షాలు ఎ న్ని అడ్డంకులు పెట్టినా సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని చేపట్టి విజయం సాధిస్తారని మరొకసారి తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ , ఈ బడ్జెటును పూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ ఎమ్. నర్సింహ (ఇబ్రహీంపట్నం) : అధ్యక్షా, ఈ రోజు జనాభాలో 80 శాతం ఉన్నటువంటి ప్రజల కోసం , 6 సంక్షేమ రంగాల గురించి మాట్లాడటం జరుగుతున్నది. కాబట్టి , దయచేసి 6 అంశాలకూ, ఒక్కొక్క దానికి 10 నిమిషాల టైం ఇవాల్సిందిగా ముందుగా తమతో మనవి చేసుకుంటున్నాను.

ఛైర్మన్: మీరు తొందరగా పూర్తి చేయడానికి ప్రయత్నించండి.

శ్రీ ఎమ్. నర్సింహ : అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో 16 శాతం ఉన్నటువంటి దళితుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి ఏది ఏమైనా ఖచ్చితంగా ఈ దళితుల అభివృద్ధి కోసం కృ షి చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. దళితులను ఈ రోజు చూసినట్లైతే అన్ని రంగాలలో వారు వెనుకబడిన పరిస్థితి ఉంది. కాబట్టి ఈ ప్రభుత్వం ఎన్నికలకు ముందు దళితుల అభివృద్ధి నిమిత్తం కృషి చేస్తామని , వారికి అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పడం జరిగింది. కాబట్టి ఆ విధంగా చేయాలని, చెప్పిన దానిని చిత్తశుద్ధితో అమలు చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందుకు ఈ రోజు స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్ కావాలి. అదే విధంగా నోడల్ ఏజెన్సీ వ్యవస్థ ద్వారా దళితులకు ఇస్తున్నటువంటి నిధులను ఖర్చు చేయాలని కూడా మేము డిమాండు చేస్తున్నాము. ఈ సంవత్సరం దళితులకు కేటాయించిన నిధులు రూ. 32.973 కోట్లు. ఈ కేటాయించ బడిన నిధులను దళితుల సంక్షేమానికే నోడల్ ఏజెన్సీల ద్వారా ఖర్చు చేయాలని డిమాండు చేస్తున్నాము. అయితే , జనాభా నిష్పత్తి

ప్రకారం ఈ స్పెషల్ కాంపొనెంట్ కొరకు రూ. 5,300 కోట్లు అవసరం అయితే, దానిలో సగానికి సగం తగ్గించి, కేవలం రూ. 2,500 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. ఈ కేటాయించిన నిధులను సక్రమంగా దళితుల సంక్షేమానికే ఖర్చు పెట్టాలని కోరుతున్నాను.

మొన్న రాష్ట్ర వ్యాప్తంగా దళితుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేస్తున్నారని , కాబట్టి మమ్మల్ని ఆదుకోవాలని , పేదలైన వారిని అభివృద్ధి పథంలోకి తీసుకుపోవాలని కోరుతూ దళితులు ఛలో అసెంబ్లీ కార్యక్రమం చేయడం జరిగింది. నిరాహార దీక్ష కె.వి.ఎస్. అధ్యక్షులు బి.వి. రాఘవులు చేయడం జరిగింది. మహారాష్ట్రలో ఉన్న ప్లాన్ తీసుకు వచ్చి , దానికి అదనంగా ఇక్కడ చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. ఆ మేరకు దానిని ఇంప్లిమెంట్ చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

అదే విధంగా సోషల్ వెల్ఫేర్ రంగంలో, దళిత సంక్షేమం రంగంలో, సాంఘిక సంక్షేమ రంగంలో అన్నింటా దళితులకు అన్యాయం జరుగుతున్న పరిస్థితి నేడు ఉంది. ఈ రోజు 16 లక్షల మంది దళితులు అయిన వారికి చర్మకారులకు ఉపాధికల్పిస్తున్నామని , 94 లెదర్ ఇండస్ట్రీస్ ద్వారా వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందని ప్రకటించడం జరిగింది. ఏమైనా ప్రభుత్వం వారు చేసిన వాగ్దానం మేరకు, మీరు ఖచ్చితంగా దానిని అమలు చేయాల్సిందిగా మేము ఈ సందర్భంగా చెబుతున్నాము.

రాష్ట్రంలో ఈనాడు దళితులపై అనేక రకాలుగా అత్యాచారాలూ, దాడులు జరుగుతున్నాయి. ఆ విధంగా మొత్తం దేశంలో జరుగుతున్న సందర్భాలను చూసినట్లైతే , మన రాష్ట్రం 4 స్థానంలో ఉంది. కాబట్టి వాటిని నివారించేందుకు ఒక ప్రత్యేకమైన బడ్జెటును కేటాయించి , వాటి నివారణకు కృషి చేయాలని మేము చెబుతున్నాము. జస్టిస్ పున్నయ్య కమీషను చేసిన సిఫారసులను అసెంబ్లీలో పెట్టి , చర్చించాలని కూడా ఈ సందర్భంగా తమను కోరుతున్నాను.

అదే విధంగా ఈ రోజు అంటరానితనం, కుల వివక్షత, అస్పృశ్యత ఈ విధంగా దళితులపై జరుగుతున్న అన్యాయాలను నిర్మూలించడంలో, తమరు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరుతున్నాను. అలాగే , ఈ రోజు దళిత బస్తీలలో దాదాపు మొత్తం రూ. 950 కోట్లు కరెంటు బకాయిల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ఆ బస్తీలలో దళితులు కట్టవలసిన కరెంటు బకాయిలను మాఫీ చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రభుత్వం ఉచిత కరెంటు పేరిట రైతులకు కరెంటు బకాయిలను మాఫీ చేసింది. ఎస్సి, ఎస్టి, బడుగు బలహీన వర్గాల వారికి , దళితులకు విద్యుత్ బకాయిలు మాఫీ చేయాలని కోరుతున్నాను. రైతులైన దళితులకు, పేదలకు , గిరిజనులకు ఈ ఉచిత కరెంటు విధానం వర్తించడం లేదు. పెట్టుబడిదారులు, భూస్వాములు డబ్బులు కట్టకుండా ఈ రోజు ఉచిత కరెంటు పొందుతున్న పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి ఆ విధంగా కాకుండా ఉచిత కరెంటు దళితులు, పేదలకు వర్తించే విధంగా చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఈ రోజు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లు ఉన్నాయి. అవి ప్రత్యేకమైనటువంటి గ్రామాలు. ఆ విధమైన కాలనీని ఒక దానిని ఏర్పాటు చేసి దానిలో ఇళ్లు కట్టించవలసిందిగా మేము చెబుతున్నాము. ఈ రోజు ఇందిరమ్మ గ్రామాలలో అవసరమైన వారికి, దళితులకు, హరిజన, గిరిజనులకు , పేదలకు ఈ ప్రభుత్వం భూమి కొని ఇళ్లు కేటాయించ వలసిన అవసరం ఉంది.

మా రంగా రెడ్డి జిల్లాలో ఏ ఒక్క మండలంలో ఇందిరమ్మ గ్రామాలలో అక్కడ ఉన్న వారి కోసం భూమి కొని ఇళ్లు
కట్టించిన దాఖలాలు లేవు.
మ.12.50

ఈరోజు జనాభా పెరుగుతుంది, అవసరాలు పెరుగుతున్నాయి. జనాభా పెరుగుదలకు, అవసరాలకు అనుగుణంగా ఇళ్లు నిర్మించాలి. హాస్టల్స్‌లో ఉండే ఎస్.సి. విద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్స్ అందటంలేదు. హాస్టల్స్‌లో ఉండే విద్యార్థుల స్కాలర్‌షిప్స్ పెంచాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని అడగటానికి వచ్చిన విద్యార్థులపైన లాఠీలు ఝుళిపించటం అత్యంత బాధాకరం. ఈనాడు దళితుల అభివృద్ధి కోసం, అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నామని చెబుతున్నారు. కాని ఎక్కడా కృషి చేస్తున్న పరిస్థితి లేదు. గత సంవత్సరం ఎస్.సి. విద్యార్థులకు మనం రూ.580 కోట్లు కేటాయించినప్పటికీ దానిని పూర్తిగా ఖర్చుపెట్టే పరిస్థితి లేదు. సుమారు రూ.32 కోట్లు ఖర్చుపెట్టకుండా మిగిలిన పరిస్థితి ఉన్నది. కనీసం ఈ సంవత్సరం కేటాయించిన బడ్జెట్‌ను అయినా పూర్తిగా ఖర్చుపెట్టాలని చెబుతున్నాము. సంక్షేమ రంగానికి, ముఖ్యంగా ఎస్.సి. విద్యార్థులకు కేటాయించిన డబ్బు పూర్తిగా ఖర్చుచేయాలని కోరుతున్నాను. ఎస్.సి. హాస్టల్స్‌కు ఎక్కడ చూసినా కాంపౌండ్ వాల్స్ లేవు. వసతి సరిగా లేదు, అద్దె భవనాలలో ఉంటున్నారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించటానికి ఖచ్చితంగా కృషిచేయాలి.

ఎస్.టి.లు అన్నెం, పున్నెం ఎరుగనివారు, ఆదివాసీలు, అడవులలో ఉండేవారు. వీరిని కూడా అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలి. గత సంవత్సరం రూ.630 కోట్లు కేటాయించారు కాని ఖర్చుచేయలేదు. ఈ సంవత్సరం రూ.719 కేటాయించారు. కాని ఇది ఏమాత్రం సరిపోదు. దీనికి అదనంగా రూ.300 కోట్లు కేటాయించి గిరిజనులను అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. గిరిజన హాస్టల్స్, స్కూల్స్ నిర్మించాలని, వారికి అన్ని రకాలుగా వసతి సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. గిరిజన సహకారసంస్థకు ప్రభుత్వం వైపునుండి కేటాయింపులు లేవు. దానికి కూడా డబ్బు కేటాయించి గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తులపై సబ్సిడి ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ఉదాహరణకు గిరిజన ఉత్పత్తులపైన, సబ్సిడిపైన మొన్ననే ఇక్కడ చర్చ జరిగింది. వారికి రక్షణ లేదని, మార్కెట్ దళారులు దోపిడీ చేస్తున్నారని చర్చ జరిగింది. ఉదాహరణకు చింతపండు గత సంవత్సరం కిలో రూ.12కు కొన్నారు. ఈ సంవత్సరం కిలో చింతపండును రూ.6 చేసి కొంటున్నారు. ఈ సంవత్సరం గత సంవత్సరంకంటే తక్కువగా, అంటే సగానికి సగం ఇస్తున్నారు. దీనిని ఖచ్చితంగా పెంచాలని ఆందోళన చేస్తే రూ.2 పెంచటం జరిగింది. ఇప్పుడు కిలో చింతపండుకు రూ.8 చెల్లిస్తున్నారు. మార్కెట్‌లో దీని ధర ఎంత ఉన్నదో మనం ఈరోజు చూస్తున్నాము. మార్కెట్‌లో చింతపండు కిలో రూ.60 వరకు ఉన్నది. జి.సి.సి.వారు కొనేది రూ.8, బయట అమ్మేది రూ.30. కనీసం వారికి గిట్టుబాటు అయ్యేట్లుగా జి.సి.సి.ద్వారా కొనుగోలు చేయించాలి. ఆదివాసీలకు, గిరిజనులకు రక్షణ కల్పించేందుకై ప్రభుత్వం ఖచ్చితంగా అదనపు నిధులు కేటాయించాలి. గిరిజన సంక్షేమ శాఖలో నాల్గవ తరగతి ఉద్యోగులుగా అనేకమంది పనిచేస్తున్నారు. వారు సుమారు 25 సంవత్సరాలనుండి పనిచేస్తున్నారు. వారందరికీ రక్షణ కల్పించే నిమిత్తమై ఆయా పోస్టులను వారితోనే భర్తీచేయవలసిన అవసరం ఉన్నది. ఈనాడు 2000 పోస్టులవరకు ఖాళీగా ఉన్నాయి. అవన్నీ భర్తీచేయవలసిన అవసరం ఉన్నది.

బి.సి. రంగం చూస్తే అన్ని రకాలుగా ఈ రంగం నిర్వీర్యమైన పరిస్థితి ఉన్నది. కనుక ఈ బి.సి. రంగానికి అదనంగా నిధులు కేటాయించవలసిన అవసరం ఉన్నది. బి.సి.లు ఈ రాష్ట్రంలో దాదాపు 52% మంది ఉన్నారు. వీరికి రూ.50 కోట్లు కేటాయించారు. గత సంవత్సరం కూడా రూ.50 కోట్లే కేటాయించారు. ఈ రూ.50 కోట్లలో ప్రతి జిల్లాకు రూ.5 కోట్లు కేటాయించారు. ఈ నిధులను పూర్తిగా ఖర్చుపెట్టాలి. బి.సి.లలో గీత కార్మికులు, మత్స్య కార్మికులు, అదేవిధంగా అనేక రకాలైన చేతి వృత్తులవారు ఉన్నారు. వీరి సమన్వయ సంఘాలకు అదనంగా డబ్బు కేటాయించి వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలసిన అవసరం ఉన్నది.

మైనారిటీల విషయానికి వస్తే మైనారిటీలకు ఈ సంవత్సరం రూ.123 కోట్లు కేటాయించారు. ఈ డబ్బు వీరికి ఏమాత్రం సరిపోని పరిస్థితి ఉన్నది. మైనారిటీలపై మనం చిన్నచూపు చూస్తున్న పరిస్థితి ఉన్నది. ఏదిఏమైనా మైనారిటీలకు అదనంగా లోన్స్ ఇవ్వాలి. జి.ఓ.133 తెచ్చి నాలుగు రకాలైన సంక్షేమ పథకాలను రద్దుచేయటం జరిగింది. ఆరకంగా రద్దుచేయటంవలన మైనారిటీలకు ఎటువంటి లోన్స్ రానటువంటి పరిస్థితి ఉన్నది. ఈనాడు మైనారిటీలు అనేకమంది వారి పిల్లలను చదివించుకోలేక, పూట గడవక అనేకమంది మెకానికల్ షెడ్స్‌లో, హోటల్స్‌లో పనిచేస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది. 12 జిల్లాల్లో 12 మైనారిటి కాలేజ్‌లను పెడతామని, దానికి రూ.10 కోట్లు కేటాయించామని గత సంవత్సరమే ప్రభుత్వం ప్రకటించింది. చెప్పటంవరకు మాత్రమే ఉన్నది, ఆచరణలో ఏమీ లేదు. ఈసారి కూడా రూ.10 కోట్లు కేటాయించామని 12 జిల్లాల్లో 12 రెసిడెన్షియల్ స్కూల్స్ కట్టబోతున్నామని చెబుతున్న పరిస్థితి ఉన్నది. ఏదేమైనా ఈరోజు ఖచ్చితంగా ఈ మైనారిటీలను ఆదుకోవలసిన అవసరం ఉన్నది.

సోషల్ వెల్ఫేర్, బి.సి. వెల్ఫేర్, మైనారిటి వెల్ఫేర్‌వంటి సంక్షేమ రంగాలకు అదనంగా నిధులు కేటాయించి ఆ రకంగా చూడవలసిన అవసరం ఉన్నది. ఎస్.సి. హాస్టల్స్‌కు గత బడ్జెట్‌లో రూ.233 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం రూ.220 కోట్లు మాత్రమే కేటాయించారు. రూ.10 కోట్లు తగ్గించారు. అంటే ఈ విద్యార్థులను అభివృద్ధికి దూరం చేస్తున్న పరిస్థితి ఉన్నది. ఎస్.టి. విద్యార్థుల కోసం ఈరోజు ఖచ్చితంగా బడ్జెట్‌లో కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చుపెట్టాలి.

హౌసింగ్ విషయానికి వస్తే మనందరం చూస్తూనే ఉన్నాము. ఈ రోజు హౌసింగ్‌కు ఇచ్చే రేటు పెంచాలి. ఈ రోజు ఇందిరమ్మ గ్రామాల్లో రూ.25,000 ఇస్తున్నారు. ఇందిరమ్మ గ్రామాల్లో ఇళ్లు కట్టుకుంటున్నవారు ఎక్కడా కనపడటంలేదు. నా నియోజకవర్గంలో ఇందిరమ్మ గ్రామాల్లో 25% ఇళ్లు కట్టటంలేదు. ఈరోజు యూనిట్ కాస్ట్‌ను రూ.25,000 నుండి కనీసం రూ.50,000కు పెంచాలి. ధరలు పెరుగుతున్నాయి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఈరోజు ఖచ్చితంగా యూనిట్ కాస్ట్ పెంచాలి. ఆ రకంగా పెంచితేనే ఇందిరమ్మ గ్రామాల్లో ఇళ్లు పూర్తవుతాయి. ఇందిరమ్మ కలలుగన్న రాజ్యాన్ని తీసుకువస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఇందిరమ్మ పేరుతో ఆదర్శ గ్రామాలను ఎంపికచేస్తున్నామని చెబుతున్నారు. ఇందిరమ్మ గ్రామాల్లో ఇళ్లు, రోడ్లు కావటంలేదు. ఇందిరమ్మ గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడా కనిపడటంలేదు. ఏదిఏమైనప్పటికీ ఇందిరమ్మ గ్రామాల్లో అభివృద్ధి కనపడవలసిన అవసరం ఉన్నది. ఆరకంగా ఇళ్లు నిర్మించవలసిన అవసరం ఉన్నది. ఈరోజు జనాభా పెరుగుతోంది, అవసరాలు పెరుగుతున్నాయి. కనుక యూనిట్ కాస్ట్‌ను కూడా పెంచాలి.

మహిళా, శిశు సంక్షేమం విషయానికి వస్తే మహిళా, శిశు సంక్షేమశాఖద్వారా మనం అనేక పథకాలు తీసుకురావటం జరిగింది. బాలబాలికల అభివృద్ధి కోసం మహిళా, శిశు సంక్షేమ శాఖద్వారా అనేక పథకాలకు రూపకల్పన చేయటం జరిగింది. ఈనాడు బాలబాలికలకోసం ప్రవేశపెట్టిన ఈ పథకాలు నిర్వీర్యం అవుతున్న పరిస్థితి ఉన్నది. పేదలకు చెందవలసిన ఈ పథకాలు పెద్దలకే పరిమితమవుతున్నాయి. వీటిని చిత్తశుద్ధితో సక్రమంగా అమలుచేయవలసిన అవసరం ఉన్నది. అదేవిధంగా ఎస్.సి. బస్తీలలో కమ్యూనిటి హాల్స్ నిర్మించాలి. ఈ బడ్జెట్‌లో కమ్యూనిటి హాల్స్ నిర్మిస్తామని చెప్పారు. బడ్జెట్‌లో చెప్పినదానిని ఆచరణలో ఖచ్చితంగా అమలుచేయాలని కోరుతున్నాను.

మ.1.00

అదేరకంగా కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రు. 10 వేలు ఇస్తామని చెప్పడం జరిగింది. రు. పది వేలు కాదు. రు. 50 వేలు ఇవ్వాలి. అదేరకంగా ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నేను ఈ పందర్భంగా తెలియజేస్తున్నాను. అదే రకంగా ఈ బడ్జెట్‌లో అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నామని చెప్పడం జరిగింది. ఆ రకంగా వాటినన్నింటినీ ఖచ్చితంగా అమలు చేయాల్సిన అవసరమున్నది. అదేరకంగా దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల స్కాలర్‌షిప్పుల కోసం బడ్జెట్‌లో రు. 860 కోట్లు కేటాయించినట్లు చెప్పడం జరిగింది. ఆ రు. 860 కోట్లు సరిపోదు. దానికి ఇంకా అదనంగా కేటాయించి ఆ మొత్తాన్ని పెంచాల్సిన అవసరమున్నది. ఈ సంవత్సరం ఎస్‌టి విద్యార్థుల స్కాలర్‌షిప్పుల కోసం రు. 569 కోట్లు కేటాయించారు. అంటే గత సంవత్సరం కంటే రు. 10 కోట్లు తగ్గించారు. అంటే మీరు ఎస్‌టి విద్యార్థులను ఈ విధంగా మోసం చేసిన పరిస్థితి ఉన్నది. అందుకే వారికి అదనంగా కేటాయించి ఎస్‌టి విద్యార్థులకు మరింత ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మీరు ఎంతయితే ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించారో ఆ కేటాయింపులు ఏ రకంగానూ సంతృప్తికరంగా లేవు. కాబట్టి అవి సంతృప్తికరంగా ఉండాలంటే మీరు అదనంగా నిధులు కేటాయించాల్సిన అవసరమున్నదని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ తరపున కోరుతున్నాను. ఈ బడ్జెట్ కేటాయింపులు ఆశాజనకంగా లేవు కాబట్టి కనీసం మీరు కేటాయించిన నిధులను ఖచ్చితంగా ఖర్చు అయ్యేలా ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను.

( శ్రీ ఉప్పునూతల పురుషోత్తమ రెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

(బెల్ మోగింది)

ఈ రోజు మన రాష్ట్రంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన, బిసి, మైనారిటీలు అందరూ కలిసి 80 శాతం వరకు ఉన్నారు. ఆ రకంగా మెజారిటీగా ఉన్న వారి సంఖ్యకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు కూడా 80 శాతంగా ఉండాలి. కాని ఈ బడ్జెట్‌లో కేటాయింపులు ఆ రకంగా లేవు కాబట్టి రేపు వచ్చే బడ్జెట్‌లో అయినా ఆ రకంగా మార్పులు చేసి ఖచ్చితంగా బడ్జెట్ కేటాయింపులు అదనంగా పెంచాలని మా సిపిఎం పార్టీ తరపున కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ జి.దేముడు (చింతపల్లి): అధ్యక్షా, ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే అధిక సంఖ్యలో వున్న ఎస్‌టి, ఎస్‌సి, బిసి, మైనారిటీల సంక్షేమానికి సంబంధించిన పద్దులు ఎప్పుడూ చర్చకు వచ్చేవి కావు. సారి వాటిని ముందుగా చర్చకు పెట్టారు.ఈ సందర్భంగా నాకు

మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు కూడా తమరికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నేను అంకెల గారడీ తదితరమైన వాటి జోలికి పోను. వాస్తవంగా ఎస్టి, ఎస్సి,బిసి, మైనారిటీల సంక్షేమంపైన ప్రభుత్వం ఏమి చెబుతున్నది ...... వారి సమస్యలేమిటన్నది మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు నిండిపోయినప్పటికీ, కోట్లాది రూపాయలు ఎస్టి,ఎస్సి,బిసి,మైనారిటీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు పెడుతున్నప్పటికీ ఆశించిన ఫలితాలు రాలేదు. దానికి కారణాలేమిటన్నదానిపైన పాలక ప్రభుత్వాలు ఒకసారి ఆలోచన చేసుకోవాల్సిన అవసరమున్నది. మనం ఎంత డబ్బు కేటాయిస్తున్నాము, మనం ఎంత డబ్బు పంపిస్తున్నాము, మనం పంపిస్తున్న డబ్బు ఖర్చు అవుతున్నదా లేదా, ఆ డబ్బు వారికి సక్రమంగా అందుతున్నదా లేదా అనేది కూడా చూడవలసిన బాధ్యత కూడా ఆయా పాలక ప్రభుత్వాల మీద ఉంది. ఈ రోజు గిరిజనుల కోసం ఐటిడిఎలు పెట్టారు. వాటి ద్వారా సమగ్రంగా గిరిజనులను అభివృద్ధి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తెచ్చి ఖర్చు పెడుతున్నారు. మరి ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నప్పుడు ఎందుకు ఆశించిన ఫలితాలు అక్కడ రాలేదు? దానికి కారణాలేమిటనే విషయాలను ఏ ప్రభుత్వం రూలింగ్‌లో వుంటే ఆ ప్రభుత్వం చూడవలసిన అవసరముంది. ఈ రోజు ఏజన్సీ ప్రాంతాలలోని ఐటిడిఎలలో పనిచేయడానికి ఉద్యోగస్తులను ఎలాంటి వారిని వేస్తున్నారు? ఎలాంటి వారిని పంపిస్తున్నారు? ప్రాజెక్టు ఆఫీసర్ లేదా సబ్‌కలెక్టర్ లాంటి వారిని కుర్రాళ్లనే వేస్తున్నా ఉద్యోగులను, మిగతా స్టాఫ్‌ను మాత్రం పనిష్మెంట్ క్రింద ట్రాన్స్‌ఫర్ చేస్తున్న వారిని, రేపో మాపో రిటైర్ కాబోతున్న వారిని, నడవలేని వారిని, ఆడవారిని వేస్తున్నారు. అలాంటి వారికి ఆ ఏరియాలో ఏ గ్రామం ఎక్కడుందో తెలియదు, ఆ గ్రామంలో ఏయే సమస్యలున్నాయో తెలియదు అసలు అలాంటి వారు ఆయా గ్రామాలకు కాని, ఆ గ్రామాలలోపలికి కాని వెళ్లే అవకాశం కాని, పరిస్థితి కాని కూడా ఉండడం లేదు. అలాంటి వారిని అక్కడ ఉద్యోగులుగా వేస్తే అసలు నిధులు కూడా ఖర్చు చేయలేని పరిస్థితులున్నప్పుడు అలాంటి గ్రామాలు సమగ్రంగా ఎట్లా అభివృద్ధి చెందుతాయో ఒక్కసారి ఆలోచించాలిసన అవసరముంది. ఉదాహరణకు నా నియోజకవర్గంలోనే తీసుకుంటే అక్కడి ఎమ్‌డిఒ., ఎమ్ఆర్‌ఓలకే ఏయే గ్రామాలు ఎక్కడున్నాయో కూడా తెలియదు. అక్కడ ఏదైనా గవర్నమెంట్ కార్యక్రమం జరుగుతున్నప్పుడు లోపల్నుంచి ఎవరో పిలుస్తారు, అలా పిలిచిన వారు చెప్పిందే వాళ్లు రాస్తారు తప్ప ఆ గ్రామంలో ఎంతమంది ముసలివారున్నారు, ఎంతమంది వితంతువులున్నారు, ఎంతమందికి వృద్ధాప్య పింఛన్లిస్తున్నారు, ఎంతమందికి విడో పింఛిన్లిస్తున్నారు, ఎన్ని చోట్ల మంచినీటి సౌకర్యం వుంది అనే విషయాలు కూడా ఆ అధికారులకు తెలియవు. మన ముఖ్యమంత్రి గారు రాజీవ్ పల్లెబాట అనే కార్యక్రమం పెట్టి గ్రామ గ్రామాన, అన్ని చోట్లా తిరిగారు. అట్లాగే మాకు కూడా అడవిబాట అనే కార్యక్రమం పెట్టి వుంటే అధికారులు కూడా గ్రామాల లోపలికి వచ్చి తిరిగేవారు, ఆవిధంగానైనా అక్కడి సమస్యలు వారికి తెలిసేవి. ఈనాడు శ్రీకాకుళం నుండి ఆదిలాబాద్ దాకా దండకారణ్యం అనే ఏజెన్సీ ప్రాంతం ఉంది. అక్కడ రెండు రకాలైన గిరిజనులున్నారు. రాష్ట్ర ప్రభుత్వ లెక్కల పకారం రాష్ట్రంలో 50 లక్షల, 24 వేల మంది గిరిజనులున్నారు. మొత్తం 33 ప్లస్ 2 కలిపి 35 గిరిజన కులాలున్నాయి. ఇంకా 12 ఉప కులాలు కూడా ఉన్నాయని ప్రభుత్వం చెబుతున్నది. ఇందులో 12 ఉపకులాలు మాత్రమే ఆదిమ గిరిజనులుగా ఉన్నారు. వారిలోకొంతమందికి తెలుగు మాట్లాడడమే రాదు. వాళ్లు లిపిలేని భాష మాట్లాడతారు. వాళ్లు మారుమూల కొండ ప్రాంతాల్లో ఉన్నారు. ఉన్న గిరిజనుల్లో కొంతమంది ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నారు. కొంతమంది మైదాన ప్రాంతాల్లో ఉన్నారు. ఏజన్సీ ప్రాంతాల్లో ఉన్నవారికి ఒకరకమైన సమస్యలున్నాయి. మైదాన ప్రాంతాల్లో ఉన్నవారికి ఒక రకమైన సమస్యలున్నాయి. ఏజన్సీ ప్రాంతాల్లో ఉన్న గిరిజనుల పరిస్థితులు చూసినట్లయితే, అక్కడి వారి వైద్య సౌకర్యాల పరిస్థితిని చూసినట్లయితే గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రి రోశయ్య గారి దృష్టికి ఎన్నోసార్లు తీసుకొచ్చినప్పుడు వారు కూడా చాలా బాధపడ్డారు. అక్కడ హాస్పిటల్స్ మంజూరు చేశారు కాని డబ్బులు

ఇంతదాకా ఇవ్వలేదు. నా నియోజకవర్గంలో కోరుకొండ మరియు యుసిడి పాలెం అనే గ్రామాలున్నాయి. కోరుకొండ ఒరిస్సా బార్డర్‌లో ఉంది. యుసిడిపాలెం ఈ స్ట్‌గోదావరి మరియు నా నియోజకవర్గానికి బార్డర్‌గా ఉంది. పైగా ఇంటీరియర్‌గా ఉంటుంది. ఇప్పటి వరకు వాటికి నిధులు మంజూరు చేయలేదు. బిల్డింగులు కట్టారు. మూడు, నాలుగు హస్పిటల్స్‌కు కలిపి ఒక్కరే డాక్టర్. ఆయా హాస్పిటల్స్ మధ్య 30, 40 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఒక్క డాక్టరే అంత దూరం వెళ్లి ఎట్లా వైద్య సౌకర్యం అందించగలుగుతారు? అక్కడ హెల్త్ వర్కర్స్ కాని, ఎ ఎన్ ఎమ్స్‌ను కాని వేసేటప్పుడు జనాభా ప్రాతిపదికన వేయకూడదు. మారుమూల ప్రాంతాల ఏరియాను బట్టి వేసినప్పుడే అక్కడ వైద్య సహాయం అందించడానికి అవకాశముంటుంది. ఏజెన్సీల్లో రహదార్లు లేకపోవడం వల్ల సమస్యలున్నాయి. మెడికల్ ఫెసిలిటీస్ లేవు.ఎక్స్‌రే యూనిట్లు లేవు. పాముకాటుకు, కుక్కకాటుకు సరియైన మందులు లేవు. ఏదైనా అర్జంట్‌గా ఆసుపత్రికి తీసుకెళ్లినా అక్కడ సౌకర్యాలు లేవు. ఇన్ని కారణాల వల్ల ఇవ్వాళ గిరిజనులు కేవలం అనేక విషజ్వరాల వల్ల చనిపోవడం జరుగుతున్నది. సాగునీరు త్రాగునీరు విషయాని వస్తే ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జలయజ్ఞం చేపట్టింది. కొన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో చూసినట్లయితే త్రాగునీరు కనుచూపుమేరలో కూడా కనపడని పరిస్థితులున్నాయి. రెండుసార్లు తుఫానులొచ్చాయి. మొత్తం అన్నీకొట్టుకుపోయాయి. మాకు పెద్ద పెద్ద డ్యాములు అవసరం లేదు. ఎక్కువ నీటి స్టాక్ అవసరం లేదు. చిన్న చిన్న చెక్‌డ్యామ్స్, మినీ రిజర్వాయర్స్ చాలు. నిత్యం 366 రోజులూ వాటర్ వుంటుంది. ఈ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నది. ఇప్పటి వరకు రెండు పెద్ద తుఫానులొచ్చాయి. కాని నేటి వరకు ఆ చెక్‌డ్యాములకు రిపేర్లు చేయించలేదు.

మ.1.10

ఈ విషయాన్ని సాక్షాత్ రాష్ట్ర ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లాం . ఎస్టిమేషన్స్ వేసి పంపమని సంబంధిత అధికారులకు చెప్పడం జరిగింది. ప్రభుత్వం నుంచి రాగానే వేస్తామని అధికారులు చెప్పారు. కాని నేటికీ ఈ మరమ్మత్తులు చేపట్టలేదు. ఏజన్సీ ప్రాంతంలో కొత్తగా ఒక్క మినీ రిజర్వాయర్ కూడా ఇవ్వలేదు. అలాంటపుడు ఈ జల యజ్ఞం ఎవరి కోసం చేస్తున్నారు? గిరిజనుల మీద ఏమాత్రం అభిమానం ఉన్నా ఏజన్సీ ప్రాంతంలో ఒక్క మినీ రిజర్వాయర్ అయినా ఇచ్చే వారు కదా, కాని ఆవిధంగా ఇవ్వలేదు. ఎస్ఎంఐ డిపార్టుమెంటుకు సంబంధించి ఏజన్సీ ప్రాంతంలో అసలు సర్కిల్సే లేవు. వాళ్లు చేపట్టవలసిన పనులను పంచాయితీరాజ్ డిపార్టుమెంటుకు అప్పజెబుతున్నారు. వాళ్ల పనులు వాళ్లే చేయలేకపోతున్నారు, ఇక ఈ పనులేమి చేస్తారు అధ్యక్షా? వీటికి ఎస్టిమేషన్ వేయడం రాదని వాళ్లు తప్పించుకుంటున్నారు. ఈవిధంగా చిన్ననీటి పారుదల క్రింద ఒక్క మినీ రిజర్వాయర్‌ను కూడా ఏజన్సీ ప్రాంతంలో కట్టలేదు. ఐటిడిఏ నుంచి నిధులు సక్రమంగా పంపకపోవడం వల్ల రిపేర్ పనులు కూడా చేపట్టలేదు .

అధ్యక్షా, ఇకపోతే మంచి నీటి సమస్య . ఏజన్సీ ప్రాంతంలో ఈ సమస్యను పరిష్కరించండని ఎప్పటి నుంచో అడుగుతున్నాను. నిన్న, మొన్న జీరో అవర్‌లో కూడా ఈ విషయాన్ని నేను లేవనెత్తడం జరిగింది. అనువుగా వున్న చోట్ల మంచినీరు ఇస్తున్నారు, అయితే మారుమూల ప్రాంతాలలోని ప్రజలు నేరుగా కాల్వల్లో వచ్చే నీటినే తాగుతున్నారు. వర్షా కాలంలో కాల్వల్లో వచ్చే నీటినే వాళ్లు తాగుతున్నారు. మార్చిలో కూడా ఏజన్సీ ప్రాంతంలో వర్షాలు కురుస్తాయి . ఈ కలుషితమైన నీటిని త్రాగడం వల్ల ఏజన్సీ ప్రాంత ప్రజలు డయేరియా, మలేరియా వంటి నీటి ద్వారా వచ్చే వ్యాధుల బారిన పడుతున్నారు. నీటి బారిన పడి కొంతమంది గిరిజనులు చనిపోవడం కూడా జరిగింది. గిరిజన ప్రాంతాలలో మంచినీటి సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని నేను మొన్న కూడా చెప్పాను. మారు మూల ప్రాంతాలలో పరిస్థితి

ఇలా వుంది కాబట్టి స్పెషల్ ఆఫీసర్స్‌ను నియమించి వారి ద్వారా ఈ పనులను చేయించవలసిన అవసరం వుంది . తొందరగా ఈ పనులను చేయండని సాక్షాత్ ముఖ్యమంత్రిగారే అధికారులకు చెప్పారు. ఈ పనులకు రూ. 16కోట్లు వచ్చాయని మా విశాఖ ఏజన్సీ లో చెప్పారు, కాగితాలకే పరిమితమైపోయాయి. ఆ డబ్బులు ఎక్కడున్నాయో తెలియదు, అసలు వచ్చాయో లేదో తెలియదు. పనులు ఎక్కడ చేస్తున్నారో తెలియదు. చేస్తామని చెప్పిన పనులు కూడా చేపట్టలేదు. ఈవిధంగా పరిస్థితి వుందక్కడ .

ఏజన్సీ ప్రాంతంలో మొన్న వచ్చిన తుఫాను మూలంగా ఆర్ అండ్ బి మరియు పిఆర్ రోడ్లన్నీ కొట్టుకపోయాయి. ఇప్పటి వరకూ అవి రిపేర్లకు నోచుకోలేదు. సెంట్రల్ గవర్నమెంటు నుంచి వచ్చిన నిధులను కూడా వేరే ఏరియాస్‌కు డైవర్ట్ చేశారు, మైదాన ప్రాంతాలకు మళ్లించారు. వర్షా కాలంలో అక్కడ వున్న లింకు బ్రిడ్జీలు తెగిపోవడం వల్ల మూడు, నాలుగు నెలలపాటు లోపలి ప్రాంతాల్లో వున్నవారు లోపల్లోనే ఉంటారు, బయటివారు బయటే ఉంటారు. లింక్ బ్రిడ్జీలను నిర్మిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చింది, ఈ ప్రభుత్వం కూడా హామీ ఇచ్చింది, ఏప్రభుత్వం వాటిని చేపట్టలేదు. అసలు ఆర్ అండ్ బి డిపార్టుమెంటు వుందో లేదో నాకు అనుమానంగా వుంది. ఆర్ అండ్ బి మినిష్టర్ సిక్ అయిపోయారు, కాబట్టి ఆ డిపార్టుమెంటు కూడా సిక్ అయిందేమో, అందుకే మాకేమీ చేయలేదని నేను అనుకుంటున్నాను. ఇప్పటికైనా సరే, ఆర్ అండ్ బి మరియు పిఆర్ రోడ్లు, అదే విధంగా లోపలి బయటి ప్రాంతాలకు లింక్ వున్న బ్రిడ్జీలను నిర్మించాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను.

రెవెన్యూ సైడ్ సర్వేయర్లు లేకపోవడం వల్ల త్వరగా సర్వే చేసి పట్టాలు ఇవ్వలేకపోతున్నారు. మీరు ఇందిరా ప్రభ కార్యక్రమాన్ని పెట్టారు, మంచిదే. మంచి జరుగుతున్న చోట మంచిదే అని చెప్పాలి. తొందరగా సర్వే చేసి పట్టాలు ఇవ్వాలి. ఒకవైపు వాళ్లంతా భూమి ఆక్యుపై చేసుకుని ఉన్నారు, పట్టాలు ఇవ్వలేదు. సర్వే సిబ్బంది లేకపోవడం వల్ల అక్కడ కొంత సమస్య వస్తోంది. కావున సర్వే సిబ్బందిని నియమించి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని అమలు చేస్తూ ముందుకు పోవాలని కోరుతున్నాను.

ఇకపోతే కరెంటు సమస్య . మూడు సంవత్సరాల నుంచి ఆ విషయం గురించి హౌస్‌లో అరుస్తూనే ఉన్నాను . అరవంగా అరవంగా ఇప్పటికి కట్ అయిన వైర్లు మాత్రం పెట్టారే తప్ప కొత్తగా ఒక గ్రామానికి కూడా కరెంటు ఇవ్వలేదు మా ఏజన్సీ ఏరియాలో . ఉచిత కరెంటు అంటున్నారు, మా ఏజన్సీ ఏరియాలో బోర్లు ఎక్కడో ఒకటి వుంటాయి కాబట్టి దాంతో పెద్దగా లాభం లేదు. ఇళ్లలో వెలిగించేందుకు కరెంటు కావాలి. అది కూడా లేదు. ఎక్కడైనా పాత గ్రామాల్లో వుంటే, అక్కడ లో ఓల్టేజీ సమస్య . ఓల్టేజీ తక్కువగా వుండడం వల్ల దీపాలు వెలగవు . అసలు కరెంటు ఉందో లేదో తెలియని పరిస్థితి . ఈ కరెంటు సమస్య మారుమూల ప్రాంతాలను పీడిస్తోంది.

ఎస్‌సి, ఎస్‌టి కులాంతర వివాహాల విషయం చూచినపుడు, ఈ ముసుగులో కొందరు గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తున్నారు. ముందే పెళ్లి అయి వుంటుంది, రెండో భార్య పేరున ఆస్తులు, పెద్ద పెద్ద లోన్లు, రైస్ మిల్లులు, ట్రాక్టర్స్, జీపులు తదితర పెద్ద వాహనాలు సబ్సిడీ రేట్లతో పొందుతున్నారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించడం మంచిదే, మహిళలకు సోషల్ స్టేటస్ పెరుగుతుంది. కాని దీని ముసుగులో గిరిజనుల భూములను ఆక్యుపై చేస్తున్నారు.

అధ్యక్షా, గిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి ప్రత్యేకంగా జి.సి.సి . ను ఏర్పాటు చేశారు. ఇది గిరిజన సహకార సంస్థా? లేక గిరిజన స్వాహాకార సంస్థా? అని ఒకసారి ఆలోచించాలి. దానికి లాభసాటిగా వున్న వస్తువులను మాత్రమే కొనుగోలు చేస్తోంది, వ్యాపారం చేసుకుంటోంది. ఇది కూడా గిరిజనులను మోసం చేస్తున్నది. వారికి కావలసిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేసి వేరే వాటిని కొనుగోలు చేయడం లేదు. గిరిజనుల తక్కువ ధరకు కొని ఎక్కువ ధరలకు అమ్ముకుంటున్నారు. ఇక మార్కెట్ యార్డులైతే అవి కేవలం సెస్‌లు వసూలు చేయడానికి తప్ప ఒక్క గింజ కూడా గిరిజనుల నుంచి కొనడం లేదు. ఒకవైపు గిట్టుబాటు ధర లేకపోతే గొడవలు జరుగుతున్నాయి, గవర్నమెంటు దిగివచ్చి వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. ఇక్కడేమో గిరిజనులు పండించిన పంటలకు దిక్కు లేదు, జిసిసి, మార్కెట్ యార్డుల్లో కొంటున్నా నామమాత్రపు ధరలకే తీసుకొని పోతున్నారు.

అధ్యక్షా, మైదాన ప్రాంతాలలో కూడా గిరిజనులున్నారు. ఐటిడిఏ పరిధిలో వున్న గిరిజనులతో పోల్చి చూస్తే వీరికి కొన్ని సౌకర్యాల లేవు. వీళ్లను ఐటిడిఏ లు చూడడం లేదు కాబట్టి వీరి కోసం ప్రత్యేకంగా మైదాన ప్రాంత గిరిజనాభివృద్ధి సంస్థ లను పెట్టి, వాటి ద్వారా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. ఏజన్సీ ప్రాంతంలో గిరిజనులకు భూమి ఉంటుంది, కాని మైదాన ప్రాంతంలోని గిరిజనులకు భూమి లేదు. కాబట్టి ప్రభుత్వమే వారికి రెండు హెక్టార్ల చొప్పున భూమిని కొనిచ్చి వారికి ఉచిత కరెంటు, ఇతరత్రా మౌలికసదుపాయాలు, సబ్సిడీ మీద ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలి. మైదాన ప్రాంతాలలోని గిరిజనులు ఆడపిల్లలను అమ్ముకుంటున్న పరిస్థితి వుంది. ఇంతకు ముందు జీరో అవర్‌లో కూడా మాట్లాడడం జరిగింది. దేవరకొండ నియోజకవర్గంలో ఆడపిల్లలను అమ్ముకుంటున్నారనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తే, స్పెషల్ ప్యాకేజీ ఇస్తామన్నారు. ఏమైంది ఆ స్పెషల్ ప్యాకేజీ? అని అడుగుతున్నాను. కొంతమంది గుడిసెలు వేసుకున్నారు గాని వాటికి పట్టాలు లేవు. ఏజన్సీ ప్రాంతంలోనే రోడ్లు లేవని అనుకుంటుంటే, మైదాన ప్రాంతంలో కూడా ఒక గూడెం నుంచి మరొక గూడేనికి రోడ్లు లేని పరిస్థితి వుంది. ఈవిధంగా వుంది గిరిజన వెల్ఫేర్ .

ఇక విద్య విషయానికి వస్తే, ఎస్‌టి లకు సంబంధించి అనేక ఆశ్రమ పాఠశాలలున్నాయి. లేవని చెప్పను. అన్ని ఏరియాలకు సరిపడా వున్నాయి. వచ్చిన పిల్లలందరినీ జాయిన్ చేసుకుంటామని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే హామీ ఇచ్చారు ముఖ్యమంత్రిగారు. ఆవిధంగానే జాయిన్ చేసుకున్నారు కూడా . అందులో తప్పు పట్టడం లేదు. కాని ఎక్కువ మంది జాయిన్ కావడం వల్ల గదులు సరిపోవడం లేదు. గదులు ఇరుకుగా వుంటున్నాయి, వంద మంది పడుకునే గదిలో రెండు వ ందల మంది విద్యార్థులు పడుకొంటున్నారు. అదే విధంగా వారికి మంచినీటి సమస్య కూడా వుంది . బాత్‌రూములు, టాయిలెట్స్ లేవు . ఆడపిల్లలు కూడా కాల్వలకు వెళ్లి స్నానం చేసి వస్తున్నారు. కరెంటు పరిస్థితి కూడా సరిగా లేదు. ప్రహరీగోడలు లేవు, ఇవి లేకపోవడం వల్ల కూడా కొన్ని సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి.

ఇంకొక విషయమేమంటే, అక్కడ క్వాలిఫైడ్ టీచర్స్‌తో బడి చెప్పించడం లేదు. సిఆర్‌టిలు, విద్యా వాలంటీర్లతో చెప్పిస్తున్నారు. పరిస్థితి ఈవిధంగా వుంటే ఇక క్వాలిటీ ఎడ్యుకేషన్ ఏవిధంగా అందిస్తారని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఉదాహరణకు పాడేరు డిగ్రీ కాలేజీలో మూడు గదులున్నాయి, ఐదు వేల మంది విద్యార్థులున్నారు, ఏడుగురు టీచర్స్ వున్నారు. ఆ టీచర్స్ అందరూ కూడా సిఆర్‌టీలే. వారికేమి చదువు వస్తుంది? ఏమి చెబుతారు పిల్లలకు? కూర్చోవడానికి కూడా స్థలమే లేదాయే అక్కడ . ఈవిధంగా గిరిజన పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అదే విధంగా బిసి, ఎస్‌సి విద్యార్థులకు కూడా సమస్యలున్నాయి. బిసిలకు సంబంధించి అనేక వృత్తులకు సంబంధించిన వారున్నారు. ఒకప్పుడు వారివారి వృత్తులు చేసుకునే వారు, కాని నేడు వాళ్లందరూ తమ పిల్లలను చదివించుకుంటున్నారు, ఆడపిల్లలను కూడా చదువుకోవడానికి పంపిస్తున్నారు. అయితే వారికి సరిపడ హాస్టల్స్ లేవు. జనాభా రేషియోను బట్టి హాస్టల్స్ ఏర్పాటు చేయాలి. కొన్నింటికి సొంత భవనాలు కూడా లేవు. చదువు లేకపోతే పెళ్లి చేసుకోవడానికి ఎవ్వరూ ముందుకు రావడం లేదనే ఉద్దేశ్యంతో నేడు ఆడపిల్లలను కూడా చదివిస్తున్నారు. అయితే ఆడపిల్లలకు సరిపడా స్కూల్స్ లేవు. రకరకాల వృత్తుల వారున్నారు బిసిలలో . ఇంటర్మీడియేట్, డిగ్రీ చదువుకునే బిసి విద్యార్థులకు ఎక్కడా హాస్టల్స్ లేవు. ఎస్‌సి, ఎస్‌టి లకున్నా వీరికి మాత్రం లేవు. 60 శాతం హాజరు సమస్య అనేది కూడా ఇక్కడే వస్తుంది.

మ.1.20

కం .

కొంతమంది ఒక పూట వచ్చి మరల ఇంటికి వెళ్లడం లెక్చరర్స్ లేకపోవడం జరుగుతుంది. అందువల్ల 60 శాతం హాజరు తక్కువ అవడం జరుగుతుంది. స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి 2006-7లో కేంద్ర ప్రభుత్వం నుండి రు.290కోట్లు పెండింగులో ఉన్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం నుండి సకాలంలో కేంద్రానికి పంపకపోవడం వల్ల అలా జరిగింది. ఎస్‌సిలకు, బిసిలకు హాస్టల్సులో వాటర్ ప్రాబ్లమ్ చాలా ఎక్కువగా ఉంది. స్వంత భవనాలు లేవు. బిసి విద్యార్థులకు సంబంధించి రు.232కోట్లు స్కాలర్‌షిప్స్ పెండింగులో ఉన్నారు. 2006-7 నాటికి నాలుగు లక్షల అప్లికేషన్సు పెండింగులో ఉన్నాయి. బడ్జెట్ పెంచామంటున్నారు. వారి సంఖ్య ఎంత? ఎన్ని అప్లికేషన్సు పెండింగులో ఉన్నాయి? ఎంత కేటాయించారు? జనాభా ప్రాతిపదికన డబ్బు కేటాయించకపోవడం వల్ల ఈ సమస్య వచ్చింది. విశాఖపట్టణం కృష్ణ కాలేజీలో ఎస్‌సి, బిసి విద్యార్థులు చాలా ఎక్కువ మంది ఉన్నారు. అక్కడ లెక్చరర్సు తక్కువ మంది ఉండడం వల్ల సిఆర్‌టితో నడుపుతున్నారు. టౌన్‌లో కూడా విద్య అలా అయిపోతే క్వాలిటీ విద్య ఎలా వస్తుంది? మైనారిటీలకు ఉర్దూ పాఠశాలలు లేవు. విజయవాడ లాంటి చోట లేకపోతే ప్రక్కకు వెళ్లి చదువుకుంటున్నారు. సదుపాయాలన్నీ ఉంటే అన్ని కులాల వారు చదువుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం అది ఆలోచించి జనాభా పెరుగుదలను చూసి రిజర్వేషన్సు కల్పించాలి. బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రయివేటు సంస్థలలో రిజర్వేషన్ కల్పించాలి. ఈ ప్రభుత్వం రాకముందు ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఫిలప్ చేస్తామన్నారు. కాని గిరిజనులకు సంబంధించి మాత్రమే ఫిలప్ చేశారు. చాలా శాఖలలో ఖాళీలు ఉన్నాయి. వారికి ఇచ్చిన మాట ప్రకారం ఫిలప్ చేయాలని కోరుతున్నాను.

చేతి వృత్తులకు సంబంధించి ప్రపంచీకరణ, ప్రయివేటీకరణ, సరళీకృత ఆర్థిక విధానాల వల్ల వారి చేతులు విరిగిన మాట తమకు తెలుసు. చైనాలో మాదిరిగా రిజర్వేషన్ చట్టం అమలు చేస్తే వారికి కొంత రక్షణ కల్పించినట్టు అవుతుంది. జి.ఒ. నెం 278 ప్రకారం 50 సంవత్సరాల వరకు పెన్షన్ ఇచ్చారు. ఇప్పుడు ఇందిరమ్మ గ్రామాలలో ఆ జిఒను ప్రక్కకు పెట్టి 60 సంవత్సరాల వారికి కూడా పెన్షన్ ఇస్తామన్నారు. సొసైటీల వారికి పావలా వడ్డీకి లోను ఇస్తున్నారు. సొసైటీలు లేని వారికి కొంతమందికి క్రెడిట్ కార్డ్స్ ఇస్తున్నారు. కొంతమందికి ఇవ్వడం లేదు. నాబార్డు ద్వారా క్రెడిట్ కార్డు తీసుకున్నారు. అన్ని జిల్లాల్లో సొసైటీలు సక్రమంగా పని చేయాలి. వారికి కూడా పావలా వడ్డీకి లోన్లు ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాను. ఇందిరమ్మ గ్రామాలలో రు.40 వేల నుండి రు.80 వేల వరకు పెంచి గృహాలు కావాలని అడుగుతున్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు భూమి పంపిణీకి సంబంధించి భూమి అనేది ముఖ్యం కాబట్టి భూమి ఇచ్చినప్పుడు సమస్యలు

ఉత్పన్నం అవుతున్నాయని అన్నారు. ఎస్ఇజెడ్‌లలో వేలాది ఎకరాల భూములు, నీరు, కరెంటు తక్కువ రేటుకు ఇస్తున్నారు. ఎస్సి, ఎస్‌టిలకు కూడా కరెంటు, నీరు, మౌలిక సదుపాయాలు కల్పించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పేదవారికి ఇళ్లు ఇస్తున్నారు. మా పార్టీ తరపున అభినందిస్తున్నాము. కాని ఊరిలో అందరికీ ఇళ్లు ఇవ్వడం వల్ల మాన్ పవర్, మనీ పవర్ లేక ఇబ్బంది అవుతుంది. సిమెంటు, స్టీలు, ఇసుక, రాళ్లు, ట్రాన్స్‌పోర్టు రేట్లు బాగా పెరిగాయి. ఎస్సి, ఎస్‌టిల వారు ఇళ్లు కట్టుకోలేకపోతున్నారు. అందువల్లనే ప్రభుత్వం పెంచిందేమోనని అనుకుంటున్నారు. ఎస్సి, ఎస్‌టిలకు, మైనారిటీలకు ప్రభుత్వం డైరెక్టుగా ఇళ్లు కట్టించి ఇస్తే బాగుంటుంది. దానికి సరిపడా సిబ్బంది లేరు. ఇల్లు కట్టించేటప్పుడు కన్సర్న్డ్ ఎమ్ఎల్ఏలను సంప్రదించలేదు. ఏమి చేస్తున్నారో తెలియదు. హౌసింగ్ పరిస్థితి గందరగోళంలో ఉంది.

వుమెన్ వెల్ఫేర్‌కు సంబంధించి చాలా చట్టాలున్నాయి. గృహ హింసకు సంబంధించి ఐసిడిఎస్‌కు పిడిలను అధికారులుగా పెట్టారు. వీరు జిల్లాకు ఒకరే ఉంటారు. చూడడం చాలా కష్టమవుతుంది. నేను కోరేది మండలానికి ఒకరిని పెట్టి నలుగురు అసిస్టెంట్సును ఇచ్చి, వారికి ఆఫీసు, సిబ్బంది, నిధులు ఇచ్చి నిర్వహణ చేస్తే ఆ ప్రోగ్రామ్ సక్సెస్ కావడానికి అవకాశం ఉంటుంది. మామూలు కేసులు చూసే మెజిస్ట్రేటు, మహిళల కేసులను చూడాలంటే కష్టమవుతుంది. వీరికి స్పెషల్‌గా ఒక మెజిస్ట్రేటును ఏర్పాటు చేయాలి. పావలా వడ్డీకి కొంతమందికి రుణాలు అందడం లేరు. అందని వారు ప్రయివేటు వారి దగ్గర తెచ్చుకుంటున్నారు. వడ్డీకి వడ్డీ పెరిగిపోయి అప్పులపాలై ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. వారు ఆస్తులు అమ్ముకునే పరిస్థితి వచ్చింది. కిడ్నాప్ కేసులకు సంబంధించి పిల్లలు ఏమి అవుతున్నారో తెలియడం లేదు. అంగన్‌వాడీలు జనాభా ప్రాతిపదికన కాకుండా ఏజన్సీ ప్రాంతాలలో లేని ఏరియాలలో అంగన్‌వాడీ సెంటర్సును ఎక్కువగా పెట్టి, మంచి ఫుడ్ అందిస్తే బాగుంటుందని నా ఉద్దేశ్యము. ఈ ప్రభుత్వం వస్తే దశల వారీగా మధ్యం తగ్గిసామని అన్నారు. కాని బెల్టు షాపులు పెట్టి అమ్ముతున్నారు. వాటి వల్ల గ్రామాలలో ఎక్కువగా గొడవలు జరుగుతున్నాయని మహిళలు అంటున్నారు.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 1.30 P.M to meet again at 8.30 A.M. tommorrow i.e., on Wednesday, the 7th of March, 2007.)